తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 278, పేజీలు : 10+6 వెల : 6.50





సోమవారం న్యూఢిల్లీలో నర్సింగ్ సిబ్బందికి నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డుల ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# కోటా సబబే

≫ తమున్న 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటుతుందన్నది ప్రధాన అభ్యంతరం. రిజర్వేషన్లపై ఇందిరాసాహ్నీ తీర్పుద్వారా విదించిన 50 శాతం సీలింగ్ పరిమితిని అగ్రవర్ణపేదలకోటా ఉల్లంఘించలేదని ముగ్గురు న్యాయమూర్తులు పేర్కొన్నారు. రాష్ట్రం అన్నింటిని కలుపుకొని సమానత్వసమాజం కోసం మార్చిలో ఎప్పటికప్పుడుప్రత్యేకనిబంధనలు చేయవచ్చని, ఇడబ్ల్యుఎస్‌కోటా పై ఈముగ్గురు కూడా పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన చర్యను సమర్థిందగినదేనన్నారు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ సంస్థలకు అగ్రవర్ణ పేదలకోటాను వర్తింపచేయడం రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణక్రమాన్ని ఉల్లంఘించలేదని వారన్నారు. చీఫ్‌జస్టిస్ యుయులలిత్ తన చివరి పనిదినంరోజున కీలక తీర్పును వెలువరించే బెంచ్‌కు అధ్యక్షత వహించారు. జస్టిస్ ఎస్ రవీంద్రభట్‌యొక్క మైనార్టీ అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు. ఆర్థిక ప్రనమాణాల ఆధారంగా రిజర్వేషన్లను ప్రత్యేకంగా అనుమతించదగినవేనని అన్నారు. అయితే సమానత్వంతో పేదలను మనిహాయించినందున రాజ్యాంగసవరణలను కొట్టివేయాలని, వారన్నారు. అయితే దీనివల్ల వెనుకబడిన తరగతులకు డబుల్ ప్రయోజనాలుంటాయన్న వాదనను కూడా తెచ్చారు. అయితే ప్రభుత్వం విచక్షణతో అధ్యయనంచేసి నిరుపేదలకు ఆర్థికంగా బలహీనవర్గాలకు ఈ రిజర్వేషన్ల ప్రత్యేకకేటాయింపులు చేయవచ్చని అభిప్రనాయపడ్డారు. ఇది ఎంతమాత్రం రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదని పేర్కొన్నారు. ఏడురోజులపాటు రాజ్యాంగధర్మాసనం వివిధ వర్గాల వాదనలనువిన్నతర్వాత సెప్టెంబరు 27వ తేదీన తీర్పుకోసం వాయిదావేసింది. తదనంతరం సుదీర్ఘ విచారణ తర్వాత సోమవారం తన తీర్పును వెల్లడించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ ఎన్నికల్లో అధికార బిజెపి ఓటమి తర్వాత వెంటనే 103వ రాజ్యాంగసవరణద్వారా 2019 జనవరిలో కేంద్రం ఆమోదించింది. ఈ కోటాను పలువురు సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. ఐదుగురు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం సుదీర్ఘవిచారణజరిపింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయులలిత్; జస్టిస్ దినేశ్ మహేశ్వరి, జస్టిస్ ఎస్?రవీంద్రభట్, జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ జెజి పార్థీవాలాలతోకూడిన ఐదుగురుసభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణనుపూర్తిచేసి తీర్పును రిజర్వులో ఉంచింది. ధర్మాసనంలోని నలుగురు న్యాయమూర్తులు 10శాతం కోటాను సమర్థించగా మరొక్క న్యాయమూర్తిమాత్రం భిన్నమైన తీర్పురాసారు. చివరిగా ధర్మాసనం మెజార్టీ న్యాయమూర్తులు సమర్థించడంతో తీర్పు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగానే వచ్చింది.

# వ్యవసాయంలో 'ప్లాంట్ డాక్టర్లు'

≫హేతుబద్ధతతో వాటిని అందుబాటులోకి తీసుకురావాలి దీనిపై మ్యాపింగ్ చేయాలని అధికారులకు సిఎం పెట్టండి. జిల్లాకు ఒక ప్రాసెసింగ్ యూనిట్ కూడా పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.,విత్తనం నుంచి పంట అమ్ముకునే వారికే కాకుండా విత్తనం వేసినా పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు,వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయినా రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్సు పెడుతుందన్నారు.తమది రైతు పక్షపాత ప్రభుత్వమని నిస్పందేహంగా చెబుతున్నామన్నారు.అందుకే రైతులకు తమ ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజ వేయకుండా అండగా నిలిచివుంటుందన్నారు. ఏమాత్రం పంట నష్టం జరిగినప్పటికి ప్రభుత్వమే ఆ నష్టాన్ని భరిస్తోందన్నారు.పంటల బీమా చెల్లించడమనేది రైతులకు గుదిబండ మాదిరిగా మారకూడదనే ఉద్దేశంతో రైతుల బీమా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.ప్రభుత్వం రైతులకు అన్ని సమయాల్లోను అండగా ఉంటుందన్నారు.రాష్ట్రంలోని కోటి ఎకరాలను పంటల బీమా పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాన్ని కల్పిస్తున్నామన్నారు,.రైతులకు పంట సాగు ప్రణాళిక,పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పింపు,మార్కెటింగ్ వ్యవస్థ విషయంలో పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నామన్నారు.రైతులు తాము పండించిన పంటకు స్థానికంగా మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు,ప్రత్యమ్నాయ పంటలపై రైతులకు అవగాహన, సాగు చేసేవారికి తగిన తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బోర్ల కింద వరికి బదులు ప్రత్యమ్నాయ పంటలు సాగు అయ్యేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యమ్నాయ పంటల వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి. వరి పండిస్తే.. వచ్చే ఆదాయం మిల్లెట్స్ పండిస్తే కూడా వచ్చేలా చూడాలి. దీనికోసం రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ అంశంపై సరైన అధ్యయనం చేసి రైతులకు అండగా నిలవాలి. మిల్లెట్స్ పండించినా రైతులకు మంచి ఆదాయం వచ్చే విధానాలు ఉండాలి. మిల్లెట్స్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి. మిల్లెట్స్‌ను అధికంగా సాగుచేస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు సహజ పద్ధతుల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని" సిఎం వైఎస్ జగన్ అన్నారు. సేంద్రియ, ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువులు, పురుగుమందులు స్థానే ప్రత్యమ్నాయంగా సేంద్రీయ పద్ధతుల ద్వారా పంటసాగును ప్రోత్స హించాలి. రసాయనాలు లేని సాగుమీద మంచి విధానాలను తీసుకురండి. ఆర్బీకే యూనిట్‌గా ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఆర్బీకే పరిధిలో ఏర్పాటు చేస్తున్న సిహెచ్‌సిలో కూడా ఆర్గానిక్ వ్యవసాయానికి అవసరమైన పరికరాలను ఉంచాలి. సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన పరికరాలు, మందులు, సేంద్రీయ ఎరువుల తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు.ధాన్యం కొనుగోలులో మిల్లరుల పాత్రను పూర్తిగా తీసివేసామన్నారు.రైకొనుగోళ్ళు కచ్చితంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా జరగాల్సివుందన్నారు.రైతులకు గరిష్ట ప్రయోజనం జరిగే విధంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.ఇందుకు ఇ- క్రాపింగ్‌ను డేటాను వాడుకోవాల్సివుందన్నారు.వచ్చే రెండేళ్ళలో రైతు భరోసా కేంద్రాలన్నింటికి డ్రోన్లు అందుబాటులోకి తీసుకుని రావాలనా న్నరు.వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి, పౌరసంబంధాల శాఖా మంత్రి కారుమూరు నాగేశ్వరరావు, అగ్రిమిషన్ వైఎస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, సీఎస్ పూనం మాలకొండయ్య, మార్కెటింగ్ అండ్ కోఆపరేషన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి చౌదరి, మార్కెటింగ్ శాఖ కమీషనర్ ప్రద్యుమ్న, ఆర్థికశాఖ కార్యదర్శి ఎస్.గుల్జార్, పౌరసంబంధాల శాఖ కమీషనర్ హెచ్ అరుణ్‌కుమార్, వ్యవసాయ శాఖ కమీషనర్ హరికిరణ్, సివిల్ సప్లయి కార్పోరేషన్ విసి అండ్ ఎండి జీ,వీరపాండ్యన్,ఏపీఎస్ఎస్‌డీసీఎల్ వీసీ అండ్ ఎండీ జి.శేఖరబాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# 'సుప్రీం'లో ఊరట

≫ ముందు సుప్రీంకోర్టు జార్ఖండ్ హైకోర్టు జారీచేసిన ప్రసీడింగ్స్‌ను కూడా పెండింగ్‌లో ఉంచింది. సోరెన్‌ప్రజాప్రాతినిథ్యచట్టం నిబంధనలను కూడా ఉల్లంఘించారని కేసులు దాఖలయ్యాయి. విచారణకు అనుమతించడం అన్న అంవాలపై దాఖలయిన రిట్‌పిటిషన్లను కొట్టివేయలేమని జార్ఖండ్ హైకోర్టు వెల్లడించింది. అంతకుముందు మే 24వ తేదీ టాప్‌కోర్టు హైకోర్టును ముందు ప్రాథమిక అభ్యంతరాలను విచారించాలని, ఆ తర్వాతనే పిటిషన్లు విచారణయోగ్యమా కాదా అన్నది నిర్ధారించాలన్నారు. వివిధ సంక్షేమ నిధులను డొల్లకంపెనీల సాయంతో దారిమళ్లించారని ఆయనపై అభియోగాలు దాఖలయ్యాయి. సోరెన్; మరికొందరు ఈ డొల్లకంపెనీలతోనే అవకతవకలు, అవినీతికి పాల్పడ్డారని అభియోగాలు ఎదురయ్యాయి. తనపై దాఖలయిన అవినీతి, దారిమళ్లింపు, మనీలాండరింగ్ ఆరోపణలను ముఖ్యమంత్రి సోరెన్ కొట్టివేసారు.ప్రత్యర్థులకుట్రలేనని ప్రత్యారోపణలుచేసారు.



సోమవారం తెలంగాణలో యాత్ర పూర్తి సందర్భంగా సదర్ ఉత్సవాలలో పాల్గొన్న రాహుల్‌గాంధీ

# చంద్ర గ్రహణం

≫ గంటల 26 నిమిషాలకు ముగుస్తుంది. భారత్‌లో మంగళవారంనాడు చంద్రోదయం సాయంత్రం ఐదుగంటల 59 నిమిషాలకు అవుతుంది. అంతకు ముందే గ్రహణం మొదలై విడిచే సమయం అవుతుండడంతో చంద్రోదయం సమయంలోనే గ్రహణం వుంటుంది. భారత్‌లోని అన్ని నగరాలలో ఒక్కో సమయంలో గ్రహణం కనిపిస్తుండడం గమనార్హం.సూర్యుడు, చంద్రుడి మధ్య భూమి వచ్చినపుడు చంద్ర గ్రహణం ఏర్పడుతుంది సూర్యుడినుంచి వచ్చే కిరణాలు చంద్రుడిపై పడకుండా భూమి ఆపుతుంది. దీన్నే చంద్ర గ్రహణంగా పిలుస్తారు. ఇలాంటి పాక్షిక సుదీర్ఘ చంద్ర గ్రహణం 1440లో సంభవించిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ తరువాత ఇదే తొలిసారి. దీని తరువాత 2489లో మళ్లీ ఇలాంటి చంద్ర గ్రహణం ఏర్పడనుందని వారం టున్నారు. ఈ గ్రహణం ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా, ఈశాన్య ఆసియా దేశాలలో బాగా కనిపించనుంది. సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో ప్రసిద్ధ తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంతో పాటు శ్రీశైలం క్షేత్రం, యాదాద్రి సహా అన్ని దేవాలయాలు ఉదయం తొమ్మిది గంటలకే మూసివేస్తున్నారు. తిరిగి రాత్రి శుద్ధి కార్య క్రమాలు జరిగాక రాత్రి తొమ్మిది గంటలకు తెరుస్తారు. కాగా ఇళ్లలో పూజా గృహాలు కలిగిన వారు కూడా ఉదయం తొమ్మిది గంటలకే పూజాదికాలు పూర్తి చేసి, మూసివేయాలని, ఆతరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవకూడదని ప్రముఖ ఆగమన పండితులు శేషం రామచంద్రా చార్య తెలిపారు. ఈ సారి వచ్చే చంద్ర గ్రహణం మేష రాశి వారిపై ప్రభావం చూపనుందని ఇదేసమయంలో వృశ్చికం, వృషభ రాశి, తులా, కన్యా రాశి వారు కూడా జాగ్రత్తగా వుండాలని ఆయన తెలిపారు. మేష రాశి వారు గ్రహణాన్ని వీక్షించక పోవడం మంచిదని, గ్రహణ సమయంలో దైవారధన చేయడం మంచిదని ఆయన తెలిపారు. భారత్‌లో ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్ర దేశ్, అస్సాం సహా తూర్పు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, ఒడిషాలలో సంపూర్ణ చ ంద్ర గ్రహణం పూర్తి గా కనిపి స్తుందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాలలో పాక్షికంగానే కనిపిస్తుందని వారు తెలిపారు. కోల్‌కతాలో 4.52 గంటలకు మొదలై 7.26 గంటలకు ముగుస్తుంది. ముంబాయి లో 6.01 గంటలకు మొ దలై 7.26 గంటలకు ముగుస్తుంది. హైదరాబాద్‌లో 5.42 గంటలకు మొదలై 7.26 గంటలకు ముగుస్తుంది.

# పదవీ విరమణ

≫చేపట్టను న్నారు. ఆయన ఈనెల 9వ తేదీ బాధ్యతలు స్వీకరిస్తారని సుప్రీం కోర్టు న్యాయవాదులు చెపుతున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నియామకానికి సంబంధించి గతంలోనే కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులుజారీచేసింది. లలిత్ సిఫారసు చేసిన చంద్రచూడ్‌పేరును రాష్ట్రపతి ద్రౌపదిముర్ము కూడా ఆమోదించారు. దీనితో కేంద్ర ప్రభుత్వం ప్రత్యే గజిట్‌నోటిఫికేషన్‌కూడా వెలువరించింది.

## వారం - వర్జ్యం

8-11-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి విశాఖ
పూర్ణిమ మ.3-11; భరణి రా.01-09
వర్జ్యం ఉ.10-21 ల 11-59
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:07/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 826794
2nd Prize Rs.7000/- 41482
3rd Prize Rs.3500/-
03306 16218 19189 22452 41904
67181 73701 75097 77067 88633
4th Prize Rs.200/-
0026 2441 3776 4731 4920 6231 6531
6774 9810 9898
5th Prize Rs.100/-
0460 0595 3050 3071 3195 4165 4565
7460 8443 8931
6th Prize Rs.50/-
0007 1032 3444 4689 6036 7322 9237
0103 1042 3468 4772 6160 7568 9246
0152 1542 3513 4800 6227 7668 9531
0184 1889 3517 5074 6329 7849 9644
0213 1960 3851 5088 6382 8148 9676
0494 2149 4133 5164 6438 8164 9692
0641 2186 4183 5180 6566 8188 9913
0652 2272 4188 5302 6691 8306 9971
0757 2464 4222 5430 6710 8509 9974
0806 2487 4229 5531 6968 8519 9980
0860 2753 4240 5659 7051 8572
0882 3096 4280 5699 7053 8715
0889 3198 4395 5812 7137 8831
0963 3279 4527 5992 7146 9015
0968 3401 4596 6003 7295 9129

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 333458
2nd Prize Rs.7000/- 36153
3rd Prize Rs.3500/-
09838 13438 36003 38030 39772
41538 51208 55612 84973 90847
4th Prize Rs.200/-
0030 1571 2771 3548 3714 4062 4368
5613 6066 7032
5th Prize Rs.100/-
0277 1043 1718 3010 5067 5341 5656
5761 6081 6218
6th Prize Rs.50/-
0014 2235 3418 4913 6229 7748 8742
0032 2425 3424 4941 6306 7820 9125
0033 2532 3442 5073 6393 7862 9244
0259 2697 3511 5105 6444 7930 9268
0454 2752 3728 5177 6541 8128 9361
0777 2813 3740 5216 6601 8196 9457
0896 2864 3845 5309 6641 8338 9628
0995 2907 3869 5914 6653 8385 9892
1050 2949 4174 5951 6726 8408 9896
1143 2996 4180 5957 7128 8431 9950
1316 3008 4319 6060 7140 8560
1359 3013 4487 6087 7440 8584
1673 3179 4712 6098 7473 8691
1759 3231 4785 6121 7475 8700
1874 3265 4853 6135 7650 8707

**ROSA DEER ROYAL MONDAY**
DrawDate on:07/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 172533
2nd Prize Rs.7000/- 89266
3rd Prize Rs.3500/-
04865 06890 07364 07740 10502
30895 42043 46834 80665 90747
4th Prize Rs.200/-
0359 0832 2459 5962 6871 7722 8164
8524 9273 9864
5th Prize Rs.100/-
0482 3038 3151 3643 4102 6380 7100
7716 7928 9001
6th Prize Rs.50/-
0008 1784 2816 3901 6064 7557 8757
0016 1850 2821 3912 6323 7597 8824
0184 1915 2969 4240 6505 7709 8833
0216 1942 3166 4441 6539 7852 8922
0328 2038 3171 4930 6555 7906 9191
0873 2086 3178 4974 6597 7997 9435
0903 2208 3265 5067 6641 8137 9459
0929 2283 3275 5232 6647 8254 9806
0944 2374 3329 5239 6655 8278 9818
1011 2471 3351 5274 6733 8424 9869
1020 2475 3375 5571 6842 8461
1445 2607 3558 5591 6921 8479
1527 2654 3693 5599 7046 8594
1584 2745 3701 5603 7286 8648
1723 2781 3719 5724 7382 8662

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 257925
2nd Prize Rs.7000/- 33361
3rd Prize Rs.3500/-
06079 10417 17620 21732 22277
26911 54207 59250 80517 87622
4th Prize Rs.200/-
0089 1892 3238 4432 4740 5592 5647
7334 8147 9524
5th Prize Rs.100/-
0302 1212 1669 2830 3055 4595 5383
6517 6810 8089
6th Prize Rs.50/-
0000 0749 1911 3174 4619 6646 8953
0008 0793 1913 3202 4730 7137 9161
0010 0816 1932 3223 5043 7181 9263
0107 0957 2044 3402 5190 7385 9288
0177 1071 2069 3464 5219 7589 9306
0236 1089 2099 3539 5220 7662 9548
0278 1234 2127 3571 5245 7731 9710
0301 1328 2349 3721 5272 7779 9752
0345 1491 2469 3753 5388 8193 9816
0460 1508 2488 3928 5520 8260 9875
0489 1523 2625 4290 5626 8337
0568 1592 2826 4420 5960 8566
0664 1638 2942 4468 6026 8737
0696 1705 3002 4486 6084 8812
0717 1712 3099 4572 6418 8831

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:07/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 581251
2nd Prize Rs.7000/- 65236
3rd Prize Rs.3500/-
07186 10859 31340 44417 53684
63264 77045 86260 99831 99959
4th Prize Rs.200/-
0491 1332 3465 3482 4179 4279 4316
6354 9708 9857
5th Prize Rs.100/-
1102 1287 1375 1999 4676 5628 5850
6131 6447 8215
6th Prize Rs.50/-
0043 2486 3670 4869 6238 7548 9111
0061 2600 3712 4979 6286 7577 9211
0401 2732 3773 4996 6638 7620 9258
0467 2801 3913 5021 6652 8014 9386
0657 2802 3923 5064 6740 8041 9401
0760 3087 4083 5065 6763 8050 9421
0982 3131 4112 5325 6911 8199 9787
1506 3194 4160 5383 7002 8358 9798
1656 3267 4442 5494 7038 8433 9877
1711 3383 4444 5505 7040 8604 9891
1819 3516 4559 5508 7056 8624
1854 3519 4562 5794 7179 8672
1878 3560 4744 5807 7238 8911
2194 3567 4758 5961 7302 9081
2254 3632 4831 6176 7497 9107

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 945287
2nd Prize Rs.7000/- 57060
3rd Prize Rs.3500/-
04732 07507 21949 22743 36236
45192 47317 61395 73868 95095
4th Prize Rs.200/-
0994 1280 1872 2966 3592 6328 7578
7821 8338 8374
5th Prize Rs.100/-
0224 2266 2847 3166 4302 5344 7384
7649 8275 9285
6th Prize Rs.50/-
0084 1342 2768 3950 5753 6940 9348
0127 1364 2787 3973 5758 7144 9485
0470 1448 2918 3980 5808 7331 9589
0526 1547 2922 4357 5851 7400 9651
0805 1869 3014 4407 5872 7514 9658
0806 1940 3049 4673 5990 7546 9661
0839 1971 3057 4741 6076 7719 9667
0901 1994 3248 4805 6123 7746 9674
0943 2230 3249 4829 6199 7757 9806
1009 2265 3263 4928 6205 7866 9906
1070 2426 3556 5015 6207 8225
1081 2484 3576 5050 6367 8637
1082 2517 3677 5100 6800 8968
1143 2672 3707 5242 6832 9004
1305 2718 3932 5621 6925 9324

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:07/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 672123
2nd Prize Rs.7000/- 56417
3rd Prize Rs.3500/-
02248 14249 44645 58561 67450
73150 80969 81949 84433 96840
4th Prize Rs.200/-
0046 1847 2132 2506 4436 5558 6859
6940 9575 9765
5th Prize Rs.100/-
1260 2389 5051 6059 6230 6641 8004
8907 9311 9933
6th Prize Rs.50/-
0014 1879 3052 4835 6116 7280 8595
0127 1922 3199 4905 6223 7432 8622
0172 2090 3200 4907 6401 7476 8633
0218 2151 3272 4909 6415 7509 8784
0530 2166 3316 4984 6424 7510 8906
1048 2210 3634 5045 6458 7515 8941
1053 2219 3655 5162 6581 7662 9051
1272 2322 3747 5372 6681 7877 9259
1279 2416 3849 5377 6765 8105 9483
1285 2434 3974 5436 6776 8155 9688
1293 2528 4239 5460 6926 8195
1314 2529 4559 5539 7032 8217
1519 2541 4636 5765 7189 8523
1821 2690 4723 5885 7204 8538
1840 2749 4803 6041 7217 8570

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 197215
2nd Prize Rs.7000/- 58337
3rd Prize Rs.3500/-
12125 20495 22703 38333 38968
46695 52755 87297 95509 97959
4th Prize Rs.200/-
0215 0288 0817 1070 2347 2385 2900
3056 4531 5892
5th Prize Rs.100/-
0406 1125 1316 3359 3432 4087 5910
7311 7994 9689
6th Prize Rs.50/-
0092 1226 3429 4413 6760 7863 9247
0148 1489 3455 4693 6922 7903 9313
0196 1603 3476 5223 6969 8009 9473
0519 1625 3493 5308 6996 8036 9526
0558 1696 3546 5420 7076 8049 9651
0650 1785 3560 5598 7231 8343 9681
0684 2124 3571 5665 7556 8631 9751
0712 2375 3675 5817 7559 8708 9931
0722 2622 3770 5899 7618 8756 9934
0855 2666 4066 5992 7626 8800 9981
0907 2700 4081 6176 7657 8870
0912 2753 4186 6307 7692 8921
0977 2912 4246 6375 7742 8956
1069 3338 4319 6386 7802 8971
1219 3353 4392 6474 7826 9102

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:07/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 934439
2nd Prize Rs.7000/- 26525
3rd Prize Rs.3500/-
05508 07331 18590 23881 27688
49179 58730 82274 87464 94208
4th Prize Rs.200/-
0352 0508 1349 1718 2877 3978 4584
5975 6159 7330
5th Prize Rs.100/-
1093 1579 2817 3402 5784 6268 7141
7423 7876 8683
6th Prize Rs.50/-
0020 0922 2620 4310 5930 7181 8944
0047 1193 2729 4318 6075 7291 9126
0282 1720 2821 4486 6104 7372 9176
0293 1741 2870 4554 6157 7487 9301
0348 1751 3051 4729 6163 7544 9411
0382 1831 3082 5081 6389 7703 9519
0414 1934 3324 5278 6547 7999 9697
0445 1941 3373 5320 6714 8027 9757
0461 2059 3412 5377 6758 8033 9805
0539 2085 3609 5439 6841 8115 9869
0609 2176 3874 5548 7016 8224
0639 2198 3896 5620 7048 8291
0698 2238 3918 5626 7064 8318
0864 2555 4123 5659 7075 8534
0900 2566 4282 5768 7169 8915

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 934115
2nd Prize Rs.7000/- 64632
3rd Prize Rs.3500/-
00083 07426 21605 24647 35212
37953 57448 63845 76079 94395
4th Prize Rs.200/-
2012 2063 3934 4437 4908 5077 5614
8479 9356 9857
5th Prize Rs.100/-
1269 1417 2205 3171 3254 3315 7487
7680 8504 9966
6th Prize Rs.50/-
0127 1765 3469 4884 6333 7552 9051
0681 1771 3549 4913 6337 7741 9177
0683 1796 3564 4925 6465 7809 9201
0839 2235 3643 5087 6475 7945 9338
0841 2318 3665 5236 6564 7961 9378
0872 2634 3716 5260 6710 8030 9590
0882 2704 3911 5337 6746 8168 9622
0901 2713 4039 5346 6821 8188 9659
1270 2735 4252 5451 6872 8290 9690
1315 2755 4385 5481 6996 8528 9998
1389 2886 4463 5499 7061 8565
1476 2967 4534 5572 7082 8748
1539 3050 4558 5745 7179 8754
1561 3069 4618 6180 7379 8855
1622 3163 4883 6221 7495 8873


**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:07/11/22

DAY - SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 436124
2nd Prize Rs.7000/- 58534
3rd Prize Rs.3500/-
14247 25441 36507 47426 58108
69581 71406 82352 93230 93740
4th Prize Rs.200/-
0454 1162 1379 2368 2561 4469 5549
5941 6181 6795
5th Prize Rs.100/-
1422 3128 5027 6684 6845 7073 7868
7919 8263 9227
6th Prize Rs.50/-
0076 2139 3591 4527 6032 7279 9181
0156 2173 3593 4540 6034 7502 9196
0412 2315 3595 4565 6199 7505 9325
0657 2367 3682 4693 6527 7825 9441
0719 2438 3717 4757 6582 7903 9458
0748 2496 3789 4787 6656 7966 9571
0871 2598 3809 5025 6692 8099 9760
1218 2630 3820 5059 6699 8188 9768
1250 2706 3844 5088 6732 8289 9842
1368 2715 3851 5158 6791 8450 9851
1546 3148 3864 5194 6925 8477
1716 3195 3965 5411 6926 8568
1897 3433 4179 5506 7050 8796
2012 3456 4211 5790 7131 9004
2115 3476 4292 6005 7262 9171

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 135993
2nd Prize Rs.7000/- 79549
3rd Prize Rs.3500/-
13914 24845 35584 46606 57892
68154 79410 81103 81718 92538
4th Prize Rs.200/-
1080 1986 3012 3506 4851 5187 5562
5595 7855 8926
5th Prize Rs.100/-
0842 2573 3724 3903 5383 6262 6941
7353 7830 9521
6th Prize Rs.50/-
0169 1607 2957 4065 5666 7336 8678
0347 1650 3050 4068 5743 7516 8711
0487 1874 3131 4169 5750 7547 8894
0524 1884 3147 4198 5809 7570 8937
0539 2169 3209 4239 6009 7612 8943
0603 2275 3348 4355 6102 7626 8957
0651 2325 3395 4488 6443 7649 9299
0688 2350 3453 4499 6457 7726 9393
0739 2421 3531 4644 6476 7800 9475
0820 2440 3585 4784 6615 8040 9968
0965 2504 3587 5071 6636 8383
1179 2620 3805 5124 6969 8526
1497 2673 3883 5143 6972 8633
1521 2775 3902 5371 7054 8643
1556 2857 3977 5441 7263 8651

# గురుకులాల కోర్సుల్లో మార్పులు

## మంత్రి మేరుగ నాగార్జున



**సచివాలయం, నవంబర్7, ప్రభాతవార్త:** ఎస్సీ గురుకులాల్లో ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల నుంచి పెద్దగా డిమాండ్ లేని ఎంఈసీ స్థానంలో సైన్స్ కోర్సులను ప్రవేశపెట్టడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచే కొత్త కోర్సులు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.

బీఆర్ అంబేద్కర్ గురుకులాల కార్యకలాపాలపై సోమవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో నాగార్జున అన్ని అంశాలను సమీక్షించి అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ గురుకులాల్లో మొత్తం 1.17 లక్షల సీట్లు ఉండగా వీటిలో ప్రస్తుతం 1.09 లక్షల సీట్లు భర్తీ కావడం జరిగిందని చెప్పారు. ఖాళీగా మిగిలిపోయిన సీట్లలో ఎక్కువగా ఇంటర్మీడియట్‌కు చెందిన సీట్లే ఉన్నాయని తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపిసి వంటి సైన్స్ సీట్ల కోసం పోటీ పడుతున్న విద్యార్థులు ఎంఈసీలో చేరడానికి ముందుకు రాని కారణంగానే సీట్లు ఖాళీగామిగిలే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు.

ఈ నేపథ్యంలోనే వచ్చే విద్యా సంవత్సరంలోనే ఎంఈసీ కోర్సుల స్థానంలో విద్యార్థులు ఎక్కువగా కోరుకుంటున్న ఎంపీసీ, బైపీసీ సీట్లను ప్రవేశపెట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు జాబ్ గ్యారెంటీ ఇచ్చే మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ వంటి కోర్సులను జిల్లా కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఎస్సీ గురుకులాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ప్రిన్సిపాళ్లు, డీసీఓలుచూడాలని బాధ్యతా రాహిత్యంగా ప్రవిర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో శిధిలావస్తకు చేరినట్టు గుర్తించిన 13 భవనాల నిర్మాణాన్ని వచ్చే ఏడాది చేపట్టాలన్నారు. గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను, కేర్ టేకర్లు, లైబ్రేరియన్ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి, గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి పావనమూర్తి, ఎఎంఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం: విచారణ 14కు వాయిదా

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సోమవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడుగా అరెస్టయి అప్రూవర్‌గా మారిన దినేష్ అరోరాను సిబిఐ అధికారులు కోర్టులో హాజరు పరచడంతో పాటు అతని వాంగ్మూలాన్ని న్యాయమూర్తికి ఇప్పించారు. ఇదే సమయంలో అరోరాను సాక్షిగా పరిగణించాలని సిబిఐ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణను సిబిఐ అధికారులు వేగవంతం చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకు ముగ్గురు అరెస్టు కాగా ఇందులో దినేష్ అరోరాఒకడు. అరోరా అప్రూవర్‌గా మారేందుకు అంగీకరించడంతో సిబిఐ అధికారులు ఇదే విషయమై ఢిల్లీ సిబిఐ కోర్టులో సోమవారం నాడు ఒక పిటిషన్ దాఖలు చే శారు. అరోరా నిర్వహిస్తున్న రాధా ఇండస్ట్రీస్ బ్యాంకు ఖాతాకు కోటి రూపాయలు బదిలీ అయినట్లు సిబిఐ తేల్చింది. అరోరా, ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాకు అత్యంత సన్నిహితుడుగా సిబిఐ చెబుతోంది. ఈ క్రమంలోనే వీరిపై ఐపిసి 120 (బి)తో పాటు ఐపిసి 477, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులో అరోరాతో పాటు అభిషేక్ రావు, సమీర్ మహేంద్రును సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే. అయితే అరోరా అనూహ్యంగా తాను అప్రూవర్‌గా మారుతానని సిబిఐకి చెప్పడం సంచలనం రేపింది. దీంతో సిబిఐ అరోరా నుంచి వాంగ్మూలం తీసుకోవడంతో పాటు ఢిల్లీ సిబిఐ కోర్టు న్యాయమూర్తి ఎంకె నాగ్‌పాల్ ఎ దుట హాజరు పరిచారు. అనంతరం అరోరా తాను అప్రూవర్‌గా మారుతున్నట్లు న్యాయమూర్తి ఎదుట చెప్పాడు. ఈ కేసులో తాను అప్రూవర్‌గా మారుతున్నానని, ఈ విషయంలో ఎవరి ఒత్తిడి తనపై లేదని అతను న్యాయమూర్తికి తెలిపాడు. ఈ కేసులో సిబిఐ విచారణకు తాను పూర్తిగా సహకరిస్తానని, ఎలాంటి ఇబ్బందులకు గురిచే యనని అరోరా తెలిపాడు. దీని తరువాత ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను ఈ నెల 14 తేదీకి వాయిదా వేశారు. మరోవైపు ఈ కేసులో సిబిఐ అరెస్టు చేసిన హైదరాబాద్ వాస్తవ్యుడు అభిషేక్ రావు బెయిలు పిటిషన్‌ను ఢిల్లీ సిబిఐ కోర్టు కొట్టివేసిన వారం రోజుల వ్యవధిలోనే కీలక నిందితుడు అరోరా అప్రూ వర్‌గా మారడంతో పాటు దీనిపై న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం ఇవ్వడంతో ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి మరిన్ని అరెస్టులు జరిగే వీలుందని తెలుస్తోంది.

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** ఆకస్మిక ధన లాభం. ఖర్చులు కూడా అదే స్థాయిలో ఉంటాయి.

**మిథునం:** వృధా కాలక్షేపం చేస్తారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** డ్రైవింగ్‌లో మెళకువలు నేర్చుకుంటారు. వ్యాపారులకు పోటీ అధికం.

**సింహం:** సొంతింటి స్వప్నం సాకారమవుతుంది. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**తుల:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు.

**వృశ్చికం:** సాహస యాత్రలు చేస్తారు. ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి.

**ధనుస్సు:** ప్రారంభించిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మకరం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలు ఉంటాయి.

**కుంభం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం. అనుకోని ప్రయాణం చేస్తారు.

**మీనం:** వృద్ధాశ్రమాలకు చేయూతనిస్తారు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
63.78కోట్లు
మరణాలు-66.05 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 930
మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 41
మృతులు -0



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 278, పేజీలు : 10+6 వెల : 6.50



యుపిలో మహిళలపై విరిగిన పోలీసు లాఠీ

మోర్బీ ఘటనపై గుజరాత్ హైకోర్టు విచారణ

15లో


# 10% కోటా సబబే

- అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత ఉన్నదన్న సుప్రీం కోర్టు
- కేంద్రానికి భారీ విజయం
- చివరి పనిదినం రోజున కీలక తీర్పు ప్రకటించిన చీఫ్ జస్టిస్ లలిత్
- 103వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019లో ఆమోదించిన కేంద్రం



**న్యూఢిల్లీ, నవంబరు 7:** అగ్రవర్ణాల్లో వెనుకబడిన వర్గాల ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సోమవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. సిజెఐతో పాటు నలుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత ఉంటుందని తీర్పు ఇచ్చింది. న్యాయమూర్తుల్లో ముగ్గురు ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత ఉంటుందని ప్రకటించగా, ఒక్కరు మాత్రం తీర్పునతో విబేధించారు. దీంతో ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి భారీ విజయం దక్కినట్లయింది. తీర్పు వెలువరించే సమయంలో సిజెఐ యూయూ లలిత్ ఉన్నత విద్యలో ఆర్థికంగా వెనుకబడిన విభాగం (ఇడబ్ల్యూఎస్) రిజర్వేషన్ల రాజ్యాంగ చెల్లుబాటు, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగ సమస్యలకు సంబంధించిన అంశంపై నాలుగు తీర్పులు వెలువడాల్సి ఉందని తెలిపారు.

మొదట జస్టిస్ దినేశ్ మహేశ్వరి మాట్లాడుతూ, ఇడబ్ల్యూఎస్ సవరణ సమానత్వ కోడ్‌ను ఉల్లంఘించదు. రాజ్యాంగంలోని ముఖ్యమైన లక్షణాలను ఉల్లంఘించలేదు. 50శాతం ఉల్లంఘన ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘించదని తీర్పు ఇచ్చారు. ఆ వెంటనే జస్టిస్ బేలా ఎం త్రివేది మాట్లాడుతూ, తన తీర్పు జస్టిస్ మహేశ్వరితో ఏకీభవించిందని, జనరల్ కేటగిరీలోని ఇడబ్ల్యూఎస్ కోటా చెల్లుబాటు అయ్యేదని, రాజ్యాంగబద్ధమని చెప్పారు. జస్టిస్ జెబి పార్డివాలా రాజ్యాంగం యొక్క 103వ సవరణ చట్టం 2019 యొక్క చెల్లుబాటును కూడా సమర్థించారు, ఇది సాధారణ వర్గంలో 10 శాతం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను అందిస్తుందన్నారు.

అయితే జస్టిస్ రవీంద్రభట్ మాత్రం భిన్నాభిప్రాయంతో తీర్పు వెల్లడించారు. 103వ రాజ్యాంగ సవరణ యొక్క చెల్లుబాటును సమర్థిస్తూ మెజారిటీ తీర్పుతో విభేదించారు. దీంతో మెజార్టీ తీర్పు కేంద్ర నిర్ణయానికి అనుకూలంగా వచ్చినట్లయింది. అగ్రవర్ణాల్లో వెనుకబడిన వర్గాలకు 10శాతం కల్పిస్తూ, 103వ రాజ్యాంగ సవరణ చేపట్టింది కేంద్రం. అయితే చెల్లుబాటును సవాల్ చేస్తూ పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టింది. గత నెలలో తీర్పును రిజర్వ్‌లో ఉంచింది సుప్రీం ధర్మాసనం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రవేశాలు, ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి గత రాజ్యాంగ పరమైన చెల్లుబాటు గురించి 40 దాకా పిటిషన్లు దాఖలు అయ్యాయి. చీఫ్ జస్టిస్ యు.యు.లలిత్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టి అన్ని వాదనలు వింది. ఇడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రిజర్వేషన్లలో కేటా కల్పిస్తూ 2019లో కేంద్ర ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ చేసింది.

ఈ రిజర్వేషన్ల చెల్లుబాటును సవాలు చేస్తూ అదే యేడాది పలు పిటిషన్లు దాఖలు కగా, అందులో 'జన్‌హిత్ అభియాన్' ప్రముఖంగా ఉంది. ఇడబ్ల్యూఎస్ కోటా అమలుచేస్తే, ఎస్సీ, ఎస్టీలతో పాటు ఇతర వెనుకబడిన వర్గాలకు ప్రస్తు

≫2



సిజెఐ లలిత్

## ఒకరోజు ముందే పదవీ విరమణ

### 9న చంద్రచూడ్ బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్‌సోమవారం పదవీవిరమణచేసారు. తన పదవీవిరమణ గడువు మంగళవారం వరకూ ఉన్నప్పటికీ గురునానక్ జయంతిని పురస్కరించుకుని సెలవు దినం కావడంతో ఆయన సోమవారమే పదవీవిరమణచేసారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన 74 రోజులపాటు విధుల్లో కొనసాగారు.

జస్టిస్ ఎన్వీరమణ పదవీవిరమణ తర్వాత సిజెఐగా పదవీ బాధ్య తలు చేపట్టిన జస్టిస్ లలిత్‌సుప్రీంకోర్టులో సుదీర్ఘకాలంగా న్యాయమూర్తిగా సేవలందించారు. జస్టిస్ లలిత్ తన వారసుడిగా జస్టిస్ వైవిచంద్రచూడ్‌ను సిఫారసు చేసారు. ఈ క్రమంలో సోమవారం జస్టిస్ లలిత్ పదవీ వరమణచేయడంతో కొత్త జస్టిస్ చంద్రచూడ్ తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు

≫2



## జార్ఖండ్ సిఎంకు 'సుప్రీం'లో ఊరట

**రాంచి, నవంబరు 7:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌పై దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. డొల్ల కంపెనీల సాయంతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని దాఖలయిన ప్రజాప్రయోజనవ్యాజ్యాలు విచారణకు అనుమతించలేమని స్పష్టంచేసింది. అంతేకాకుండా సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరిన పిటిషన్లను కూడా సుప్రీం అనుమతించలేదు. ఈపిటీషన్లపై సోరెన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. రాష్ట్ర హైకోర్టు మాత్రం ఆయనపై దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలను విచారణకు స్వీకరించింది. డొల్ల కంపెనీల సాయంతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, అలాగే మైనింగ్ లీజును పొందడం కూడా ఆమోదయోగ్యమేనని స్పష్టంచేసింది. చీఫ్‌జస్టిస్ యుయు లలిత్ అధ్యక్షతన ఉన్న బెంచ్ ఇచ్చిన తీర్పుతో సోరెన్‌కు ఊరట లభించింది. ఈ వ్యాజ్యాలు నిర్వహించదగినవి కావని కావని వెల్లడించారు. బెంచ్‌పై జస్టిస్ సుధాంశు ధూలియాకూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసారు. అంతకు

≫2

# వ్యవసాయంలో 'ప్లాంట్ డాక్టర్లు'



### వచ్చే మార్చి నుంచి అమలుకు ప్రణాళిక

### రైతు భరోసా కేంద్రాలకు అందుబాటులో డ్రోన్‌లు

### కల్తీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు

### వ్యవసాయం, ధాన్యసేకరణపై సిఎం జగన్ సమీక్ష

**విజయవాడ,నవంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగంలో ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌ను వచ్చే ఏడాది మార్చి నుంచి అమలు కచ్చితంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి రైతు భరోసా కేంద్రానికి వ్యవసాయాధికారి(ప్లాంట్) తరచు వెళ్ళాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. భూసార పరీక్షలు చేసే పరికరాలను ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ పరికరాలను అన్ని ఆర్బీకెల్లో అందుబాటులో ఉంటుంది లేని కచ్చితంగా వ్యవసాయాధికారులు గమనించి చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం ధరల విషయంలో రైతుకు తక్కువ ధరకు అమ్ముకునే అవకాశం వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదన్నారు. దీనిపై అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు. రబీ తరుణం వసున్నందున రైతులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు వ్యవసాయాధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ఎరువులు విత్తనాలు అన్ని రకాలుగా రైతులకు కావాల్సి వన్ని సిద్దం చేసుకోవాలన్నారు.ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక డ్రోన్ ఉంచేలా కార్యచరణ సిద్ధం చేయాలన్నారు. సోమవారం ఆయన తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు.వచ్చే ఏడాది మార్చి నుంచి ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమలు చేసేందుకు పూర్వరంగంలో ఏర్పాట్లు వేగవంతంగా జరగాలన్నారు.

భూసార పరీక్షలు కారణంగా ఏఎరువులు వాడాలి?, ఎంతమేర వాడాలన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు. దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు. దిగుబడులు కుడా పెరుగుతాయన్నారు.భూసారాన్ని పరిరక్షించేందుకుఉ అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్ కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సిఎం.జగన్ అన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్మోహనరెడ్డిఅన్నారు. రెండేళ్ల జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు, దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశమన్నారు. అ విధంగా చేసిన ఆలోచనలుక్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి. వీటిని నీరు గార్చేలా ఎవరైనా వ్యవహారిస్తే కఠిన చర్యలు ఉంటాయి.ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే.వారిని తొలగించడమే కాదు.. చట్టంముందు నిలబెడతాం. అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయి.రైతులకు ఎక్కడా విత్తనాలు అందలేదనే మాట రాకూడదు.- డిమాండ్ మేరకు రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉంచాల్సిన పరికరాలపై హేతుబద్ధత ఉండాలి. రైతులకు అందించాల్సిన పరికరాలు కూడా రైతుల సంఖ్య, సాగుచేస్తున్న భూమి, వేస్తున్న పంటల ఆధారంగా

≫2



# 'టిడ్కో' గృహాల్లో మౌలిక వసతులు

### డిసెంబర్ నాటికి పూర్తి బ్యాంకు రుణాల మంజూరు

### రిజిస్ట్రేషన్లలో సమస్యలకు పరిష్కారం: మంత్రి సురేష్

**ఒంగోలు-ప్రభాతవార్త ప్రతినిధి:** టిడ్కో గృహాల్లో వసతుల లోపం లేకుండా చూడాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన 40 వేల గృహాల్లో మౌలిక వసతులు పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇటీవల మోకాలు శస్త్రచికిత్స జరగటంతో హైదరాబాద్‌లోని నివాసంలో ఉన్నమంత్రి సురేష్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈసమీక్షలో టిడ్కో ఎండి శ్రీధర్, సిడిఎంఎ ప్రవీణ్‌కుమార్, మెప్మా ఎండి విజయలక్ష్మి, టిడ్కో ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపల్ కమిషన్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ, డిసెంబర్ నెలాఖరునాటికి మౌలిక వసతులు కల్పించటంతోపాటు బా ్యంకు రుణాలు అందజేయటంతో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 75శాతం బ్యాంకు రుణం అందగానే రిజిస్ట్రేషన్ పూర్తిచేస్తామని, 100శాతం రుణం అందిన తర్వాత లబ్దిదారులకు గృహం అందజేయటం జరుగుతుందని అధికారులు మంత్రికి తెలిపారు. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియలోజాప్యం లేకుండా చూడాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత విద్యుత్‌కనెక్షన్ ఏర్పాటు చేసుకునేందుకు పలుచోట్ల అధిక ధరలు వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని మంత్రి సురేష్ పేర్కొన్నారు..దీనిపై కొందరు కమిషన్లు మాట్లాడుతూ, కేవలం రూ.259 చెల్లిస్తే 24 గంటల్లో విద్యుత్ కనెక్షన్లు ఇవ్వటం జరుగుతోందని మంత్రికి తెలిపారు. దీనిపై లబ్దిదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు మంత్రిసూచించారు. కొన్ని చోట్ల వీధి లైట్లు ఏర్పాటుపై సందిగ్ధం ఉందని కొందరు సూచించటంతో జగనన్న నగర్‌లో వీధి లైట్లు అర్బన్ లోకల్ బాడీలు చూసుకోవాలని, శానిటేషన్ సిడిఎంఏ చూడాలని మంత్రి అన్నారు. అలసత్వం లేకుండా నిర్దేశించిన గడువుకు మౌలిక వసతులు పూర్తిచేయటంతోపాటు ఇప్పటికే ప్రారంభించిన గృహాల్లో నూరుశాతం లబ్దిదారులు చేరేలా అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సురేష్ సూచించారు.



## దక్షిణ మధ్యరైల్వే జిఎంగా అరుణ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 7,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అరుణ్‌కుమార్ జైన్ బాధ్యతలు స్వీరించారు. ఈయన గతంతో దక్షిణమధ్య రైల్వేలో ఇంచార్జ్ జనరల్ మేనేజర్‌గా, అదరపు జనరల్ మేనేజర్‌గా, ప్రిన్సిపల్ ఛీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్ ఇంజనీర్‌గా, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ మేనేజర్‌గా విధులునిర్వహించారు. దీంతో భారత ప్రభుత్వం క్యాబినేట్ నియామకాల ఉత్తర్వుల మేరకు తాజాగా దక్షిణమధ్య రైల్వే జిఎంగా పదోన్నతి పొందారు. ఈయన గతంలో డిఆర్‌ఎంగా భాధ్యతలు నిర్వహించిన సమయంలో డివిజన్‌లోని వివిధ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషించారు.



## మాజీమంత్రి నారాయణకు 'సుప్రీం'లో ఊరట

### ప్రతీకార రాజకీయాల్లోకి న్యాయస్థానాలను లాగొద్దని వ్యాఖ్య

**విజయవాడ, నవంబరు 7, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పి,నారాయణకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. నారాయణ ముందస్తు బెయిల్ రద్దుకు సుప్రీం కోర్టు ఏపీ ప్రభుత ్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది, అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు వ్యవహారంలో అక్రమాలకు పాల్పడ్డారంటూ నారాయణపై సిఐడి కేసు నమోదు చేసింది.ఈ వ్మవహారంలోఏపీ హైకోర్టు నారాయణకు ముందస్తు బెయిల్ ఇచ్చింది. హైకోర్టు ఉత్తర్వులపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆ శ్రయించింది. రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ నాగరత ్నం ధర్మాసనం విచారణ చేపట్టింది.నిందితుడిగా పేర్కొన్న వ్యక్తి మాజీ మంత్రి అని, రింగ్ రోడ్డు అలైన్‌మెంట్, భూసేకరణలో అనేక మార్పులు చేసారని రాష్ట్రప్రభుత్వంతరపు సీనియర్ న్యాయ వాది ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్లారు. విచారణసంస్థలకు నారాయణ సహకరించడం లేదని, ఆవిషయాన్ని ముందస్తు బెయిల్ మంజూరు చేసే సమయంలోవివరించినా ముందస్తు బెయిల్ మంజూరు చేసే సమయంలో చెప్పినా హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు,ప్రతీకారరాజకీయాల్లోకి న్యాయస్థానాలనులాగొద్దనిధర్మాసనం వ్యాఖ్యానించింది.

# సిఆర్‌డిఏ చట్ట సవరణలు వద్దు

## అమరావతి రైతుల నిరసన

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** సీఆర్డీఏ చట్ట సవరణపై అమరావతి రైతులు అభ్యంతరం వ్యక్తం చేసారు.విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయం సోమవాకం ఎదుట కొద్ది సేపు నిరసన వ్యక్తం చేసారు.ఇతర ప్రాంతాల పేదలకు ప్లాటు కేటాయింపును తప్పుపట్టారు.తమ డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ సీఆర్డీఏ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.గతంలో రైతులకు, ప్రభుత్వానికి జరిగిన ఒప్పందాలు,ఇళ్ళ ప్లాట్లు కేటాయింపుపై జరిపిన అగ్రిమెంట్‌లు,చట్టాలు చేసిన విషయాన్ని వివరిస్తూ వినతి పత్రంలో 22 అంశాలను రైతులు ప్రస్తావించారు.వైకాంగ్రెస్ ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం చట్టాలను మారుస్తోందని నిరసన సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసారు.రాజధాని ప్రాంతంలో పేదలకు ప్లాట్లు ఇవ్వాలని చట్టం ఉందని తెలిపారు. సీఆర్ ్డఏ చట్టం మార్పును వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం దిగిరాకుంటే న్యాయపోరాటానికైనా సిద్ధమన అమరావతి రైతులు స్పష్టం చేసారు.విజయవాడ,గుంటూరు ప్రాంతాలకు చెందిన భిన్న వర్గాలకు చెందిన పేదలకు ఇళ్ళ స్థలాలు అమరావతి ప్రాంతంలో కేటాయించాలనే నిర్ణయం మేరకు ఏపీ ప్రభుత్వం సీఆర్డీఏ చట్టంలో సవరణలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది.ఇందుకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వ సవరణలపై నోటిఫికేషన్ ఇచ్చింది.ఈ పరిణామాల నడుమ అమరావతి రైతులు సీఆర్డీఏ చట్ట సవరణలపై తీవ్ర అభ్యంతరాన్ని వ ్యక్తం చేస్తున్నారు.సీఆర్డీఏ కార్యాలయంలో చట్ట సవరణ వ్యతిరేకిస్తూ వినతి పత్రం సమర్పించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం

## విచారణ 14కు వాయిదా

### అప్రూవర్‌గా మారిన కీలక నిందితుడు అరోరా

2లో



## నేడు సంపూర్ణ చంద్ర గ్రహణం

### కొన్ని ప్రాంతాల్లో పాక్షికం

### బ్లడ్‌మూన్‌గా పేర్కొంటున్న శాస్త్రవేత్తలు

**హైదరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త:** శ్రీ మహావిష్ణువుతో పాటు పరమశివుడికి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తిక పౌర్ణమి రోజున సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతోంది. కార్తికమాసంలో మంగళవారం నాడు పౌర్ణమి రావడం అరుదుగా వుండగా ఆ రోజున సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడడం మరింత అరుదైన ఘటనగా ఆగమన పండి తులు చెబుతున్నారు. గత నెలలో ఆశ్వయుజ అమావాస్య రోజున అంటే దీపావళి నాడు సూర్యగ్రహణం సంభవించడం తెలిసిందే. దీని తరువాత పక్షం రోజులకే పౌర్ణమి నాడు సంపూర్ణ చంద్ర గ్రహణం సంభించనుండడం మరో అరుదైనదిగా ఆగమన పండితులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఈ గ్రహణాన్ని బ్లడ్ మూన్‌గా శాస్త్రవేత్తలు అభివర్ణిస్తున్నారు. ఈ ఏడాదిలో ఇది రెండవ చంద్ర గ్రహణం కాగా ఇదే చివరి గ్రహణం కావడం విశేషం. దీని తరువాత 2025 మార్చి 14వ తేదీన సంపూర్ణ చంద్ర గ్రహణం సంభవించనుంది. ఈ గ్రహణం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు మొదలై రాత్రి ఆరున్నర గంటల వరకు వుంటుంది. భారత్‌లో మాత్రం సాయంత్రం ఐదు గంటల 20 నిమిషాలకు మొదలై ఏడు

≫2

8-11Pg4 :Layout 1 11/8/22 12:16 AM Page 1



వార్త

మానవుని మనస్సు ఒక ఊటబావి.
నిత్యనూతనంగా ఉండగల అంతర్‌శక్తి
దానికొక్కదానికే ఉంది.
-జిడ్డు కృష్ణమూర్తి

# భద్రతకు సవాల్!


రాజకీయ అస్థిరతతో కొట్టుమిట్టాడే దేశాల్లో తరచూ ప్రభుత్వ మార్పిడిని కోరుతూ దాడులు చేయడం, అశాంతిని రేకెత్తించడం ప్రపంచదేశాల్లో తరచూ మనం చూస్తూనే ఉన్నాం. కొన్ని దేశాల్లో ఉగ్రవాద కూటములు బలోపేతం కావడం, సర్కారుపై వారిదే పైచేయి కావడం వంటివికూడా కొన్ని దేశాల్లో కనిపిస్తున్నాయి. ఇక అధికారం కోసం ఎవరికివారే చేసుకునే ప్రయత్నాల్లో కొన్ని సార్లు విపక్ష నేతలపై హత్యాయత్నాలు, ఆత్మాహుతి దాడులు కూడా జరిగిన సందర్భాలు కోకొల్లలుగా ప్రపంచ దేశాల్లో ఉన్నాయి. అంతెందుకు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మళ్లీ రాజకీయ అస్థిరత పెరిగింది. ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం కావాలనికోరుతూ పాకిస్థాన్ పిటిఐ పార్టీ అధినేత మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ చేపట్టిన సుదీర్ఘ ర్యాలీలో ఆయన పైనే హత్యాయత్నం జరిగింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని వజీరాబాద్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించేందుకు ఇమ్రాన్ కంటైనర్‌పైకి ఎక్కిన సందర్భంలోనే నిందితుడు సమీపం నుంచి కాల్పులుజరిపాడు. దీనితో ఇమ్రాన్‌ఖాన్ కుడికాలికి గాయం కాగా మరికొందరు ఆయన సన్నిహితులు, సమకాలీకులకు గాయాలై అక్కడి ఆసుపత్రుల్లోనే చికిత్సలు పొందుతున్నారు. ప్రజల్ని తప్పుదారిపట్టిస్తున్నారని,లాంగ్ మార్చ్ సాకుతో పాక్‌ప్రజలను మరింత రెచ్చగొట్టి పక్కదారి పట్టిస్తున్నారని అందుకే ఆయన్ను చంపాలనుకున్నానని నిందితుడు వెల్లడించాడు. ఒక్క ఇమ్రాన్‌ను మాత్రమే హత్యచేసే లక్ష్యంతో వచ్చానని, వేరెవ్వరిని చంపే ఉద్దేశ్యంలేదని కూడా తెగేసి చెప్పాడు. తన కూటమిలోని భాగస్వాములు విపక్షాలతో కలిసి అవిశ్వాసం ప్రవేశపెట్టడంతో ఖాన్ ఓటమిపాలై పదవీచ్యుతి పొందారు. అయినా కూడా ప్రజల్లో ఇమ్రాన్‌కున్న ఇమేజ్‌కు తగ్గట్లుగానే దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించేందుకు నిర్ణయించి ప్రారంభించారు. ఇక మాజీ ప్రధానిపై హత్యాయత్నం సంఘటనను పరిగణనలోనికి తీసుకుంటే పాక్‌లో ఈ తరహా దాడులు కొత్తేమీకాదు. పాక్ మొట్టమొదటిప్రధాని లియాఖత్ ఆలీఖాన్‌పై జరిగిన దాడినుంచి ఇప్పటివరకూ అడపాదడపా అవే దాడులు జరుగుతున్నాయి. 1951లో లియాఖత్‌ను రావల్పిండిలో జరిగిన ర్యాలీలో కాల్చిచంపేసారు. ఏడుదశాబ్దాలుగా పాక్‌లో ఈ తరహా దాడులు నిత్యకృత్యంగా కొనసాగుతున్నాయి. మాజీ ప్రధాని బేనజీర్‌భుట్టో, ఆమెసోదరుడు మీర్ ముర్తజా భుట్టో, చౌదరి జహూర్ ఇలాహి, మాజీ హోం మంత్రి షుజా ఖాంజదా మైనార్టీ మాజీమంత్రి సాబాజ్‌తో సహా పలువురు రాజకీయ నాయకులు ఈ దాడులకే ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్‌ఫక్తున్‌క్వాఅసెంబ్లీ సభ్యుడు అవామి నేషనల్‌పార్టీనేత బషీర్ అహ్మద్ బిలోర్, అతని కుమారుడు హారూన్ బిలోర్‌తోసహా అనేకమంది హతులయ్యారు. రాజకీయ కక్షలు కొంత కారణంఅయితే, అధికార కాంక్ష పతాకస్థాయికి చేరిన స్థితిలో జరిగిన హత్యలు మరికొన్ని. వీటన్నింటికంటే బేనజీర్‌భుట్టోపై జరిగిన దాడిని చరిత్రలో అత్యంత క్రూరమైన, కిరాతకమైన హత్యగా పాకిస్థాన్ ప్రజలు చెప్పుకుంటారు. కేవలం రాజకీయ నాయకులేకాకుండా దైవదూషణ చట్టంపై మాట్లాడినందుకు కూడా కొందరిని మట్టుబెట్టారు. రావల్పిండి ఎన్నికల ర్యాలీలోనే ఆత్మాహుతి దాడితో అప్పటి ప్రధాని బేనజీర్‌భుట్టో ప్రాణాలు వదిలారు. అలాగే పోలీస్ ఎన్‌కౌంటర్‌లో ఆమెసోదరుడు మరో నలుగురు సహచరులుకూడా మృతిచెందారు. హింస, తీవ్రవాదం ఉన్న చోట ప్రజాస్వామ్యం బలహీనమైపోతుందని దేశంలో ప్రజాహక్కులనేతలు, పౌరహక్కుల సంఘాలు ఘోషిస్తున్నా అధికార కాంక్ష వెంటాడుతుండటంతో నేతల హత్యల పరంపర కొనసాగుతోంది. ఒకరినొకరు దేశద్రోహులుగా అభివర్ణించుకోవడం పొరుగుదేశంలో పరిపాటి అయిపోయింది. ఉగ్రవాదసంస్థలకు నిలయంగా కొన్ని ప్రాంతాలు మారిపోవడం, అల్‌ఖైదా, ఐఎస్‌ఐ వంటి ఉగ్రవాదుల ఛాయలు కూడా అక్కడి నేతలపై కనిపించడం వంటి వాటితో అంతర్జాతీయంగా అప్రతిష్ట మూటగట్టుకున్న పాకిస్థాన్‌లో మారిన ప్రభుత్వం ఈ అపప్రధను తొలగించుకునేందుకు ఇపుడు ఆపసోపాలు పడుతోంది. ఈ అపప్రధ నుంచి గట్టెక్కడం మాట అటుంచితే దేశంలో రాజకీయ అస్థిరత అంతకంతకూ పెరుగుతున్నదనడానికి ఇమ్రాన్ సుదీర్ఘ రాజకీయ ర్యాలీలేనని చెప్పవచ్చు. ఎన్నికలు నిర్వహించాలని, దొడ్డిదారిన ఏర్పడిన ప్రభుత్వం మనుగడ సాగించలేదని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పైనే ఇమ్రాన్‌చేస్తున్న ప్రయత్నాలకు ఆయనపై హత్యాయత్నాలు ముందుముందుకూడా జరగవన్న నమ్మకం లేదు. ఏడుదశాబ్దాలుగా రాజకీయ నేతలు, ప్రత్యర్థుల హత్యలు జరిగిన చరిత్ర ఉన్న పాకిస్థాన్‌లో ఈ అమానుష వైఖరి ఇంకెంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. అతివాదం, తీవ్రవాద భావజాలం మెండుగా ఉన్న పొరుగుదేశంలో ఏ ఒక్క అధ్యక్షుడు కూడా పూర్తిస్థాయి పాలన కొనసాగించిన దాఖలాలులేవు. సైనిక ప్రభుత్వాలే ఎక్కువ కాలం కొనసాగాయి. తిరుగుబాట్లతోనే ఎక్కువ కాలం మిలిటరీ పాలన కొనసాగింది. 1954 నుంచి నేటివరకూ కూడా సైనిక తిరుగుబాటు కొనసాగింది. 1977లో జియావుల్ హక్, 1999లో పర్వేజ్‌ముషారఫ్ వంటి వారు సైనికపాలనను కొనసాగించారు. మరికొన్నిసార్లు తిరుగుబాట్లు కూడా విఫలం అయిన దాఖలాలున్నాయి. అయితే ఎన్నికల్లో గెలిచి సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇమ్రాన్ ఇపుడు విపక్షనేతగా తిరిగి తన పోరాటం కొనసాగిస్తున్నారు. ఎదురయ్యే ప్రాణహానిపట్ల అప్రమత్తంగా లేకుంటే పాకిస్థాన్‌లో ఈతరహా దాడులు మరికొన్ని చోటుచేసుకోవడం తద్వారా రాజకీయ అస్థిరత మరింత పెరగడం ఖాయమని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.

మత బోధలన్నీ ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా ఉండాలే గాని విధ్వంసాత్మకాలు కాకూడదు.




స్వామి వివేకానంద

భోగభాగ్యాలు మంచితనాన్ని తీసుకురావు. కాని మంచితనం మాత్రం అభిమానాన్ని, ఆశీర్వచనాలను తీసుకువస్తుంది.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### శంకుస్థాపనలతో ఒరిగేది శూన్యం?

**విశాఖ** పర్యటనకు రానున్న ప్రధాని అనేక ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు పత్రికల్లో వార్తలువస్తున్నాయి. అయితే గతంలో ఏడుసంవత్సరాల క్రితం ప్రధానమంత్రి శంకుస్థాపనచేసిన అమరావతి రాజధాని నిర్మాణం ప్రస్తుతంపాలకుల నిర్వాకంతో అర్ధాంతరంగా ఆగిపోయింది. కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నా పాలకులు నిర్లక్ష్యంగా, ఉద్దేశపూర్వకంగా అడుగుముందుకు పడకుండా సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అమరావతి శంకుస్థాపన చేసిన ప్రధాని గంగాజలం,పార్లమెంట్ భవనం నుంచి తెచ్చిన మట్టిని భూమి పూజలో సమర్పించిన వైనాన్ని రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదు. రాజధాని లేకుండా రాష్ట్రాన్ని విభజించిన కేంద్రానికి, రాష్ట్రానికి రాజధాని నిర్మించి ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ఉంది. రాజధాని విషయంలో కేంద్రవైఖరిపై అనేక అనుమానాలు ఉన్నాయి.

-గరిమెళ్ల రామకృష్ణ,ఏలూరు, ఏలూరుజిల్లా

### విద్యలో ఫలిస్తున్న ఆంధ్రప్రదేశ్ కృషి

రాష్ట్రాల్లో పాఠశాల విద్యాప్రమాణాల్ని యేటేటా కేంద్రం పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ ద్వారా మదింపు వేస్తుంది. ఫలితాలు నిర్వహణ తదితర అంశాల్లో 70 సూచీలను ఆధారం చేసుకుని ఇచ్చే ర్యాంకుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలోఉండడం అభినందనీయం. సూచీల్లో వచ్చే పాయింట్స్ ఆధారంగా లెవెల్ 2 పొందిన ఏడురాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా నిలవడం గర్వకారణం. 2019కి ముందు లెవల్ 6లో ఉన్న రాష్ట్రం గుజరాత్, కేరళ, మహారాష్ట్రలతో సమానంగా ముందువరుసలోకి రావడం ప్రభుత్వం చేస్తున్న కృషికి తగ్గఫలితం. పాఠశాలలో విద్యాప్రమాణాలు పెంచడానికి, సౌకర్యాలు కల్పించడానికి బోధనలో నాణ్యతను మెరుగుపర్చడానికి ముఖ్యమంత్రి శ్రద్ధచూపెడుతున్నారు. ఫలితంగా ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలి

**రాష్ట్రంలో** సహకార వ్యవసాయ పరపతి సంఘాల పాలక వర్గాల గడువు ముగిసి ఆరు సంవత్సరాలు గడిచినా ఆయా సంఘాలకు ఎన్నికలు జరపకపోవడం పాలకుల వైఫల్యమే! పార్టీకార్యకర్తలతో నామినేటెడ్ డైరెక్టర్లను నియమించి ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటం సరికాదు. సెంటు భూమి లేకపోయినా నాయకుల అండదండలతో డైరెక్టర్లుగా నియమితులైనవారు పెత్తనం చెలాయిస్తున్నారు. రాష్ట్రంలోని రైతు సంఘాలు, రాజకీయ పక్షాలు ఎన్నికల కోసం న్యాయ, రాజకీయ పోరాటం చేయాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్లు

**ఆర్టీసీ** ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలనే సదుద్దేశంతో గ్రామీణ, మండల కేంద్రాల్లో బస్టాండ్లను నిర్మించింది. ప్రయాణికులకు ఎండ,వాన నుంచి రక్షణనిచ్చే ప్రయాణ ప్రాంగణాలునిర్వహణలేక నిరుపయోగంగా మారుతున్నాయి. చాలా చోట్ల బస్టాండ్లలోకి బస్సులు రాకపోవడం, కొన్నేళ్లుగా వీటిని వినియోగించకపోవడంతో శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. బస్టాండ్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. రాత్రి సమయాలలో మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. ఆర్టీసీ అధికారులు బస్టాండ్లలోకి బస్సులు వెళ్లేలాచర్యలు తీసుకోవాలి. మండల కేంద్రాల్లోని బస్టాండ్లలో కంట్రోలర్లను నియమించి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి. బస్టాండ్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి. ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్లను బాగు చేయాలి

**ఇటీవల** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని రహదారులు గుంతలమయం అయ్యాయి. దీంతో ద్విచక్రవాహనదారులుతరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో మధ్యతరగతి ప్రజలు వాహనాలురిపేర్లకు, ఆరోగ్య సమస్యల బాగుకు అధికశాతం డబ్బువెచ్చించాల్సి వస్తోంది. ప్రస్తుతం అధికశాతం రోడ్లపై వాహనాలు నడపలేని స్థితిలో ప్రమాదాలసంఖ్య ఎక్కువ అవుతున్నాయి. అంతేగాకుండా రోడ్ల మీద నీరు నిల్వకారణంగా దోమలు, ఈగలు ఇతర క్రిమికీటకాలు పెరగడంతో అనేకవ్యాధులు విజృంభించడానికి కారణమవుతోంది. కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై కాలువలలో ఉన్న దోమల వల్ల ప్రజలు అల్లాడిపోతున్నారు. దీనివల్ల విషజ్వరాలు ఎక్కువై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం దోమల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం స్పందించి బ్లీచింగ్ తోపాటు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

### నకిలీ బాబాలు

**నేడు** ఎందరో నకిలీ బాబాలు పుట్టుకొస్తున్నారు. డబ్బు సులువుగా సంపాదించడానికి బాబా అవతారలెత్తుతున్నారు. అమాయక ప్రజల భక్తిని సొమ్ము చేసుకుంటున్నారు. వీళ్లు చెప్పే తీయని మాటలకి, వారి రూపాలకి, హంగులకి ఆకర్షితులైన కొందరు వాళ్ల వలలోపడిపోతూ, ధనాన్ని సమర్పించుకుంటూ వారి పాదసేవకులుగా మారిపోతున్నారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై ఈ మాయగాళ్లబారిన పడకుండా ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

# చెమటోడ్చి గెలిచిన టీఆర్ఎస్

*2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డి ఐదు పార్టీల మహాకూటమితో తొంభైఏడు వేల ఓట్లు సాధిస్తే ఇప్పుడు ఒంటరిగా 86వేల ఓట్లు సాధించడం రాజగోపాల్‌రెడ్డి నైతిక విజయం. మునుగోడు ఉపఎన్నికల ప్రజా విజయంకాదు.అది పార్టీలు ప్రలోభాల విజయమే కానీ మునుగోడు ఉపఎన్నిక 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలను ప్రభావితం చేస్తుందనడంలో సందేహంలేదు. రాబోయే ఎన్నికలలో పోటీ ఎవరి మధ్య జరుగుతుంది అనే సంకేతం ఈ ఎన్నిక ఇచ్చినట్లుగానే భావించాలి.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు రక్తి కట్టిస్తాయనడంలో సందేహంలేదు. మునుగోడు ఉప ఎన్నికలలో ఏపార్టీ గెలిచినా ప్రజలను ప్రలోభాలకుగురిచేసి అత్యంత ఖరీదైనఎన్నికగా మార్చి వేసి ప్రజాస్వామ్యాన్ని నియోజకవర్గంలో ఖూనీచేశారనే చెప్పాలి.*

**డాక్టర్ తిరునావారి శేషు**

ఎట్టకేలకు మునుగోడు శాసనసభ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ గెలిచేసింది. ఈ గెలుపు టిఆర్ఎస్ పార్టీకి సునాయాసంగా లభించిన విజయం కాదు. హోరాహోరీగా జరిగిన ఉప పోరులో టిఆర్ఎస్ పార్టీ అంతిమవిజేతగా నిలిచింది. మునుగోడు ఉపఎన్నికలలో టిఆర్ఎస్ గెలిచి ఓడితే బిజెపి ఓడి గెలిచిందనే చెప్పాలి. సాధారణంగా ఉప ఎన్నికలలో అధికార పార్టీకి సానుకూలమైన ఫలితాలు వస్తాయి.అదే వరవడిలో మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ స్వల్పఆధిక్యతతో బిజెపిపై విజయం సాధించింది. త్రిముఖపోటీ జరిగిన ఈ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోవడమే కాదు డిపాజిట్ కూడా కోల్పోయి దారుణమైన ఓటమి చెందిందనే చెప్పాలి. ఈ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించినా ఈ విజయం రాజకీయంగా టిఆర్ఎస్ పార్టీకి పెద్దగా ఉపయోగపడకపోవచ్చు. భారతీయ జనతా పార్టీ ఓడిపోయినా గణనీయమైన ఓట్లుసాధించి 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల నాటికి టిఆర్ఎస్‌కి రాష్ట్రంలో బలమైన ప్రత్యర్థిగా నిలబడబోతుందనే చెప్పాలి. మునుగోడు శాసనసభ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ గెలుపులో వామపక్షాల ఓట్లు కీలకంగా కనిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఐదు పర్యాయాలు గెలుపు సాధించింది అంటే మునుగోడు శాసనసభ స్థానంలో వామపక్షాలు దరిదాపు పది నుండి 15 వేల ఓటుబ్యాంకు కలిగి ఉన్నారనే అభిప్రాయం ఉంది. వామపక్షాల ఓట్ల వల్లనే టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ఓటింగ్ సరళి స్పష్టం చేస్తుంది. వామపక్షాలు టిఆర్ఎస్‌కి మద్దతు ఇవ్వడమే కాదు వామపక్ష నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయడంతో వామపక్షాల మద్దతు టిఆర్ఎస్ గెలవడానికి ఉపపోరులో సానుకూలమైన రాజకీయ వాతావరణం కల్పించిందనే చెప్పాలి. 18వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు పొంది పార్టీ మారి ఉప ఎన్నికకు రాజగోపాల్ రెడ్డి కారణమయ్యారనే ఆరోపణతోపాటు ఉప ఎన్నికకు ముందు మొయినాబాద్ ఫామ్ హౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు ఉదంతం రాజగోపాల్‌రెడ్డి ఓటమికి దారితీసాయనే చెప్పాలి. కాంట్రాక్టుకు సంబంధించిన వ్యవహారాన్ని ప్రచారంలో టిఆర్ఎస్ విస్తృతంగా ఉపయోగించుకొని ఆరోపణలు చేస్తుంటే ఆ ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో ప్రజలను ఒప్పించడంలో భారతీయ జనతాపార్టీ చేష్టలుడికి నిలబడిపోయింది అని చెప్పాలి. కాంట్రాక్టు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాలను టిఆర్ఎస్ ప్రచారం చేసినంతగా లిక్కర్ స్కాంని ప్రజల్లోకి తీసుకుపోవడంలో బిజెపి నాయకులు పూర్తిగా విఫలమవ్వటం వలన ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ లబ్ధిపొందింది అని చెప్పాలి. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఓట్లతో గ్రామీణ ప్రాంతాలలో టిఆర్ఎస్ ఎక్కువఓట్లను సాధించగలుగుతుంది కాబట్టి చౌటుప్పల్ చండూర్ రెండు మున్సిపాలిటీల్లో ఎక్కువ ఓట్లు సాధించడం ద్వారా గెలుపు సాధించాలని భారతీయ జనతాపార్టీ భావించింది. కానీ చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీలలో భారతీయ జనతాపార్టీకి మెజార్టీ రాకపోగా టిర్ఎస్ కంటే తక్కువ ఓట్లు రావడంతో బిజెపి కూటమి అంచుల్లోకి చేరిపోయింది. మొత్తం 15 రౌండ్ల ఓట్ల లెక్కింపులో చౌటుప్పల్‌కు చెందిన రెండు మూడు రౌండ్ల ఓట్ల లెక్కింపులో మాత్రమే బిజెపికి స్వల్ప ఆధిక్యత లభించింది. రెండు మున్సిపాలిటీలలో బిజెపి అంచనాలకు తగినట్లుగా ఓట్లు రాకపోవడానికి




ప్రధాన కారణం ఆ రెండు మున్సిపాలిటీలలో ఓటింగ్ శాతం తగ్గిపోవడమే. గ్రామీణ ప్రాంతాలలో 90శాతానికిపైగా ఓట్లు పోల్ అయితే చండూర్ చౌటుప్పల్ మున్సిపాలిటీలలో కేవలం 70శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. కాబట్టి ఈ రెండు మున్సిపాలిటీలలో బిజెపికి ఆశాజనక ఫలితాలు రాకపోవడం ఓటమికి దారితీసింది. ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపితో పోలిస్తే టిఆర్ఎస్ దూసుకుపోయింది అనే చెప్పాలి. అధికారంలో ఉన్న అనుకూలతతో ప్రచారంలోనూ ఓటర్లను ప్రలోభపెట్టడంలో టిఆర్ఎస్ దూకుడుని ప్రదర్శించడంలో స్వల్పతేడాతో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది అనేచెప్పాలి. ప్రచారానికి 86 మంది ఎమ్మెల్యేలను 15 మందిమంత్రులను మోహరించడం స్వయంగా ముఖ్యమంత్రి రెండుసార్లు నియోజకవర్గంలో బహిరంగ సభలోపాల్గొనటం అంటే ఎన్నికను టిఆర్ఎస్ పార్టీ ఎంత ప్రతిష్టాత్మకంగా భావించిందో అర్థమవుతుంది. ఓటర్లకు డబ్బులు పంచడంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులను బెదిరించడంలో అధికార పార్టీ ముందంజలో ఉండటం టిఆర్ఎస్ పార్టీని విజయతీరాలకు చేరవేసిందనే చెప్పాలి. మునుగోడుకు చెందిన బయటి ప్రాంతాలలో హైదరాబాద్‌లో ఉన్న ఓటర్ల ఓట్లు వేయించుకోవడంలో బిజెపి పార్టీ కంటే టిఆర్ఎస్ ముందు ఉండటంతో కొద్దిపాటి ఓట్ల తేడాతో టిఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికలో విజయం సాధించింది. మునుగోడు శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోగా డిపాజిట్‌ని కూడా కోల్పోవడంతో కాంగ్రెస్‌కి రాజకీయంగా తీవ్ర నిరాశకు గురిచేసే అంశమే. ఈ నియోజకవర్గానికి 13 సార్లు ఎన్నికలు జరిగితే ఆరు పర్యాయాలు కాంగ్రెస్ గెలిచింది. కాంగ్రెస్‌కి బలమైన ఓటుబ్యాంకు ఉంది కానీ కాంగ్రెస్ మునుగోడు ఉప ఎన్నికలో మూడోస్థానానికి పరిమితం అవటం ఆ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ తనకేడర్ని కాపాడుకోడంలో విఫలమవటమేకాదు రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసిన తరువాత కాంగ్రెస్ వ్యవహరించిన తీరు మధుహష్కికి రామిరెడ్డి దామోదర్ రెడ్డి లాంటి వాళ్లపై ప్రచారబాధ్యతలు పెట్టడం వారిద్దరూ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వ్యతిరేకులు అనే ముద్ర ఉండటంతో కాంగ్రెస్ వ్యూహాత్మక తప్పిదాలు కాంగ్రెస్ పుట్టముంచాయి. ఫలితంగా కాంగ్రెస్ దారుణమైన ఓటమిపాలైంది. 2014లోపాల్వాయి స్రవంతి స్వతంత్ర అభ్యర్థిగా 27వేలఓట్లు సాధిస్తే ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కేవలం 24వేలఓట్లను మాత్రమే సాధించి దారుణమైన ఓటమిపాలైంది. ఎన్నిక ప్రారంభమైన దగ్గర నుండి టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యనే పోటీ బిజెపి మూడో స్థానానికే పరిమితం అనే ప్రకటనలు ప్రత్యర్థి పార్టీలు చేసినా భారతీయ జనతాపార్టీ 12వేల ఓట్ల నుండి 86వేల పైచిలుకు ఓట్లు సాధించి ఓడినా గౌరవప్రదమైన స్థానంలో నిలబడింది. రాజగోపాల్‌రెడ్డి కేంద్రంగా టిఆర్ఎస్ కాంగ్రెస్ చేస్తున్న దాడికి ఎదురొడ్డి రాజగోపాల్ రెడ్డి నిలబడటం నైతిక విజయం అని అభిప్రాయంవ్యక్తం అవుతుంది. ఈ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ గతంలోకంటే 23వేల ఓట్లు అదనంగా సాధించడానికి వామపక్షాల ఓట్లేకారణం అంటే ఈ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అదనంగా సాధించిన ఓట్లు ఎక్కడ అనే ప్రశ్న తలెత్తుతుంది. 2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డి ఐదు పార్టీల మహాకూటమితో తొంభైఏడు వేల ఓట్లు సాధిస్తే ఇప్పుడు ఒంటరిగా 86వేల ఓట్లు సాధించడం రాజగోపాల్‌రెడ్డి నైతిక విజయం. మునుగోడు ఉపఎన్నికల ప్రజా విజయంకాదు. అది పార్టీలు ప్రలోభాల విజయమే కానీ మునుగోడు ఉపఎన్నిక 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలను ప్రభావితం చేస్తుందనడంలోసందేహంలేదు. రాబోయే ఎన్నికలలో పోటీ ఎవరి మధ్య జరుగుతుంది అనే సంకేతం ఈ ఎన్నిక ఇచ్చినట్లుగానే భావించాలి. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు రక్తి కట్టిస్తాయనడంలో సందేహంలేదు. మునుగోడు ఉప ఎన్నికలలో ఏపార్టీ గెలిచినా ప్రజలను ప్రలోభాలకుగురిచేసి అత్యంత ఖరీదైనఎన్నికగా మార్చి వేసి ప్రజాస్వామ్యాన్ని నియోజకవర్గంలో ఖూనీచేశారనే చెప్పాలి. ●

# అనాథ పిల్లల చదువులకు వెలుగులెక్కడ!

**అంకం నరేష్**

మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని వెనుకబడిన వర్గాల నిరుపేద, అనాథ బాలికలకు గుణాత్మక విద్యను అందించాలని ఉద్దేశ్యంతో ప్రారంభమైన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. తమ పిల్లలు బాగా చదువుకునే అవకాశం వచ్చిందని కొండంత ఆశతో ఎంతోమంది నిరుపేదలు ఈ విద్యాలయాల్లో చేర్పిస్తే వారి ఆకాంక్షలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నీళ్లు చల్లుతున్నాయి. అటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాక ఇటు విద్యార్థుల మౌలిక వసతులు నెరవేరక ప్రభుత్వాలు ఏటా చెప్పే మాటలు నీటి మూటలుగా మిగులుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 474 కస్తూర్బా పాఠశాలలు పనిచేస్తున్నాయి. ఇందులో 12వేల మంది మహిళా ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ యేడాది తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో 20కేజిబివీలను మంజూరు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 208కేజిబివిలలో ఇంటర్‌వరకు విద్యను అందిస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం మరో 37 కస్తూర్బా పాఠశాలల్లో ఇంటర్ స్థాయి వరకు విస్తరించారు. అన్నివర్గాలకు చెందిన నిరుపేదల బాలికలకు విద్యను అందిస్తున్న కస్తూర్బా ఉపాధ్యాయులు 2004 నుండి గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. ప్రతి యేడాది ఏప్రిల్ రాగానే తీసివేయడం మరల వారం రోజుల లోగా రెన్యువల్ చేయడం ఆనవాయితీగా వస్తుంది. చాలీచాలని జీతంతో ఇంటర్ వరకు పాఠాలు చెప్తారు. రోజుకొక మహిళ ఉపాధ్యాయురాలు రాత్రిపూట వార్డెన్ డ్యూటీ చేయాల్సిందే. శుభకార్యం వచ్చినా, పండుగ వచ్చినా విధుల్లో ఉండాల్సిందే. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయులకు పే స్కేల్ ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేకుండా పోయింది. సమాన పనికి సమానవేతనం చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పినప్పటికీ ఈ ఉపాధ్యాయుల విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. సాధారణ ప్రత్యేక సెలవుల విషయంలో కూడా ఈ మహిళా ఉపాధ్యాయుల పట్ల వివక్ష ఎదురవుతున్నది. ప్రభుత్వ స్థానిక సంస్థల ఉపాధ్యాయులతో సమానంగా సెలవులు ఇవ్వడం లేదు. ప్రత్యేక ఆకస్మిక సెలవులు కేవలం 15మాత్రమే ఇస్తున్నారు. ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు, మెడికల్ రియింబర్స్‌మెంట్ వంటి సదుపాయం లేకపోవడంవల్ల పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు ఆస్పత్రుల పాలై అప్పుల పాలవుతున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలల్లో వెనుకబడిన వర్గాల బాలికల నమోదు శాతం తక్కువగా ఉందన్న ఉద్దేశంతో బాలికల విద్యను ప్రోత్సహించడానికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఏర్పాటు చేశారు. లక్ష్యం బాగానే ఉన్నా నిర్వహణ మాత్రం అస్తవ్యస్తంగా తయారైంది. విద్యాలయాలు కష్టాలకు నిలయాలుగా మారాయి. అరకొర వసతుల మధ్య విద్యార్థులు ఇబ్బందులు పడుతూ చదువుతున్నారు. ముఖ్యంగా గదుల కొరత తీవ్రంగా ఉంది. సరైన సంఖ్యలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాలల భవనాలకు కిటికీలు, అద్దాలు అమర్చకపోవడంతో భయం గుప్పిట్లో విద్యను అభ్యసిస్తున్నారు. అంతేకాకుండా రాత్రివేళల్లో పాములు సైర్వ విహారం చేస్తున్నాయి. దుప్పట్లు ఏకరూప దుస్తులు సకాలంలో అందడం లేదు. పురుగుల అన్నం తింటూ, మురికినీళ్లు తాగుతూ ఇటీవల అస్వస్థతకు గురైన సంఘటనలు రాష్ట్రంలో జరిగాయి. రాష్ట్రంలో అన్ని కస్తూర్బా పాఠశాలలో 2015 సంవత్సరంలో చలికాలంలో వేడి నీటిని అందించేందుకు సౌర వేడి నీటిప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత చాలా ఏళ్లుగా అవి పనిచేయడం లేదు. వాటి మరమ్మతుల విషయంలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ●

# బాలకార్మిక వ్యవస్థకు తెరపడేదెప్పుడు?

**ఐ.పి.రావు**

భారతదేశంలో బంధిత శ్రమ చట్టరీత్యానేరం. అనేక చట్టాలు బాండెడ్ లేబర్‌ను నిషేధిస్తున్నాయి. అయినప్పటికీ దేశవ్యాప్తంగా అనేక పరిశ్రమల్లో బాండెడ్ లేబర్, బాలకార్మిక వ్యవస్థ కొనసాగుతోంది. ముఖ్యంగా ఇటుకల తయారీ పరిశ్రమ, గాజుల తయారీ పరిశ్రమ, వ్యవసాయరంగంలో ఎక్కువగా ఉంటుంది. 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం, దేశ రాజధాని ఢిల్లీ ఉన్న ప్రాంతం అనగా ఉత్తరప్రదేశ్‌లో ఉన్న వివిధ ఇటుకలు తయారీ, గాజుల పరిశ్రమల్లో బాండెడ్ లేబర్, బాలకార్మికులు అధికంగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 18 లక్షల మంది వీరిలో 1.4 శాతం మంది భారతదేశ ప్రజలు ముఖ్యంగా ఇటుకల తయారీ, తివాచీలు తయారీ, గాజుల పరిశ్రమల్లో బానిసలుగా పనిచేస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక రోడ్డుపక్కన పలు పరిశ్రమల్లో, దుకాణాల్లో కొన్ని లక్షలమంది బాండెడ్ లేబర్ బాలకార్మికులుగా పనిచేస్తూ, అతి దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నట్లు పౌరహక్కుల నేతలు చెబుతున్నారు. ఈ విషయాలు అన్ని పైకి నామమాత్రంగా కనపడేవి. కానీ వాస్తవంగా లోతుగా అధ్యయనం చేస్తే దేశవ్యాప్తంగా కోట్లసంఖ్యలో ప్రజలు కనపడతారు అని తెలిపారు. మానవ హక్కుల కమిషన్ నివేదిక ప్రకారం 14 లక్షల మంది పిల్లలు బానిసలుగా జీవిస్తున్నట్లు తెలిపింది. కానీ వాస్తవంగా 30లక్షల పైమాటే అని 'నేషనల్ కన్వీనర్ ఆఫ్ పీపుల్స్ విజిలెన్స్ కమిటీ ఆన్ హ్యూమన్ రైట్స్ (పి.వి.సి.హెచ్.ఆర్) తెలిపింది. 'సేవ్ ది చిల్డ్రన్' ప్రతినిధి మాట్లాడుతూ సుమారు 2.1 చిన్నారులు ఉత్తరప్రదేశ్‌లో బడిమానేసి, బాలకార్మికులుగా పనిచేస్తున్నారు అని తెలిపారు. బాండెడ్ లేబర్ నిషేధిత చట్టం 1976, ఐ.పి.సి.లోని పలు సెక్షన్లు కింద రేప్, అక్రమ రవాణా, అఘాయిత్యాలు, కిడ్నాప్, బానిసత్వం, ప్రజలను బానిసలుగా అమ్మటం, కొనటం వంటివి చట్టవిరుద్ధం. అయినా ఈ వ్యవహారాలు అనేకపరిశ్రమల్లో అనేకచోట్ల ప్రతినిత్యం దేశంలో జరుగుతున్న సామాజిక దౌర్భాగ్యం. దీనికి ప్రధాన కారణం పేదరికం, నిరక్షరాస్యత, అణగారిన కులాలు, జాతులు, మతాల వారే ఈ రొంపిలోకి దిగబడి, తమతమ జీవితాలను దుర్భరం చేసుకొనుట తరచూ జరుగుతున్న పరిణామాలు. తరచూ మధ్యవర్తుల మాయమాటల్లో పడి తమ భవిష్యత్తును చీకటిమయం చేసుకుంటున్నారు. ముందుగా ఏజెంట్లు అడ్వాన్స్‌గా డబ్బులు ఇవ్వడం, ఉచిత నివాసం, ఉద్యోగం వంటి ఆశలుచూపి ఈ పేదవారిని ఆకర్షించి, ఇటుకలు పరిశ్రమలు యజమానులకు, కార్పెట్ తయారీ, గాజుల పరిశ్రమల యజమానులకు బాండెడ్ లేబర్‌గా అప్పచెప్పుతున్నారు. దీంతో వీరి జీవితాల్లో చీకటి కమ్ముకుని కనీస అవసరాలు లేకుండా,చివరికి మహిళలు శీలం సైతం కోల్పోతున్న సంఘటనలు కోకొల్లలు. బడిముఖం చూడని చిన్నారులు బాలకార్మికులుగా, లక్షల సంఖ్యలో ఉండుట అత్యంత దయనీయ పరిస్థితి. జువైనల్ జస్టిస్ యాక్ట్ 1986 ప్రకారం, చిన్నపిల్లలు చేత పనిచేయిస్తే మూడు సంవత్సరాల జైలుశిక్ష, జరిమానా విధిస్తారు అని తెలిపినా, బేఖాతరు చేస్తూ బాలకార్మికుల చేత పనిచేయిస్తూ ఇటుక, కార్పెట్, గాజుల తయారీ పరిశ్రమ యజమానులు కోట్లు గడిస్తున్నారు.



మనదేశం 'సంక్షేమ రాజ్యం'అని చెప్పుకుంటున్నా, పలు విషయాల్లో సంక్షోభం ఎదుర్కొంటున్నసంగతి మరువరాదు. ఒక్కమాటలో చెప్పాలంటే సంక్షేమ రాజ్య విఫలానికి ఈ బాండెడ్ లేబర్ ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పవచ్చు. వీరికి కనీస అవసరాలు తిండి/బట్ట/గూడు లేకుండా ఉండుట గమనార్హం. దీనికి ప్రధాన కారణం వీరు పనిచేసే ప్రదేశాలు ఇటుక బట్టీలు, గాజుల పరిశ్రమలు ఊరుకి దూరంగా, జనసంచారం తక్కువగా ఉన్న చోట ఉండుట. క్లోజ్డ్ గృహాల్లో, నలుగురికి కనపడకుండా ఉండే ప్రాంతాల్లో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేస్తారు. అందుచేతనే యజమానులు చేతుల్లో తరచూమోసాలకు గురవుతున్నట్లు సమాచారం. వీరికి చదువురాకపోవడం, కనీసం డబ్బులు లెక్క చూసుకోవడంరాని పరిస్థితుల్లో వీరు ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారతదేశంలో సుమారు 14 లక్షల మంది బానిసలుగా బతుకుతున్నట్లు యు.యస్, సెనేట్ కమిటీ ఆన్ ఫారిన్ రిలేషన్స్ నివేదికలో 2016లోనే పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 27 లక్షల మంది బానిసలుగా బతుకుతున్నట్లుగా కూడా ఈ నివేదిక పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లో వివిధ ఇటుకలు తయారీ, గాజుల, కార్పెట్ తయారీ పరిశ్రమల్లో పనిచేయడానికి ఎక్కువగా బుందేల్‌ఖండ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల నుంచి అత్యంత పేద తరగతి ప్రజలు, వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చి పనిలో చేరుతారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో పని చేయడానికి వస్తారు. వీరు అందరూ యజమాని ఇచ్చిన స్థలం లేదా పొలంలో మట్టితీసి, నీరుతో తడిపి, ముద్ద చేసి, ఇటుకలు తయారు చేస్తారు. తదుపరి కాల్చి యజమాన్యానికి అప్పచెప్పుతారు. వెయ్యి ఇటుకలకు కేవలం 200 రూపాయలు ఇస్తూ వీరి శ్రమను అత్యంత ఘోరంగా దోచుకుంటున్నారు. బయట మార్కెట్లో యజమానులు వెయ్యి ఇటుకలను ఏడువేల రూపాయలకు అమ్మి కోట్ల రూపాయలు గడిస్తున్నారు. కొంతమంది మహిళలు, ఏజెంట్లు మాయమాటల్లో పడి తమ శీలాన్ని పోగొట్టుకుంటున్నారు అని తెలిపారు. ఇక చిన్న పిల్లలు బడికి వెళ్లకుండా తల్లిదండ్రులు చేసే ఇటుకలు తయారీలో సహాయపడుతున్నారు. పెద్దాయ్యాక వీరు ఇలాగే జీవితాలు కొనసాగిస్తున్నారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలే ఎక్కువగా ఈ పనుల్లో ఉంటున్నారు అని సెంటర్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ యాక్షన్ సెక్రటరీతెలిపారు. ఇక గాజులతయారీ విధానాన్ని చూస్తే 350గాజులు తయారు చేస్తే కేవలం ఆరు రూపాయలు కూలీగా ఇస్తున్న విషయం విస్మయం కలిగిస్తోంది. రోజుకు 12 నుంచి 14గంటలు పనిచేస్తే, కేవలం 180 రూపాయలు దక్కటం లేదు అని బందీ శ్రామికులు వాపోతున్నారు. ఇదే విషయాన్ని 'నేషనల్ కన్వీనర్ క్యాంపైన్ ఫర్ ఉమెన్ అండ్ చైల్డ్ రైట్స్' వారు ధృవీకరిస్తున్నారు. ఇటువంటి విషయాలు బయట ప్రపంచానికి, అధికారుల దృష్టికి తెలియకపోవడానికి ప్రధాన కారణం వీరు పనిచేసే ప్రదేశాలు ఊరికి దూరంగా, జనసంచారం తక్కువగా ఉన్నచోట ఉండటం. వీరిలో ఎక్కువ మంది నిరక్షరాస్యులుగా ఉంటారు. మన ప్రాంతంలో కూడా ఇటుక బట్టీలు గాజుల పరిశ్రమలు ఊరికి దూరంగా ఉండటం గమనార్హం. కావున ఇకనైనా కార్మికశాఖ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రభుత్వ శాఖలు ఇటువంటి పరిశ్రమలపై ప్రత్యేకశ్రద్ధ వహించాలి. తరచూ తనిఖీ చేయాలి. అక్కడ పనిచేస్తున్న కార్మికుల మంచి చెడ్డలు, సౌకర్యాలు పరిశీలించాలి. వివిధ అంశాలపై అవగాహన కల్పించాలి. అక్షరాలు నేర్పించాలి. దేశ రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమానత్వవం, గౌరవంగా బతికే పరిస్థితి కల్పించాలి. బడిఈడు పిల్లలు బడిలో ఉండేటట్లు విద్య, స్త్రీ సంక్షేమ శాఖ పర్యవేక్షించాలి. బానిస బతుకులకు భరోసా కల్పించాలి. బంధిత శ్రమ నుంచి విముక్తి కలిగించాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# బీచ్‌రోడ్డులో ఘనంగా రాధాకృష్ణల మహోత్సవం

## విశేష పూజలు నిర్వహించిన ప్రముఖులు

అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

ఆర్కే బీచ్ గోకుల్ పార్కులో సోమవారం రాధాకృష్ణల మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని శ్రీ కృష్ణ భగవానుడు స్వామిని దర్శించుకుని పూజించారు. ఈ సందర్భంగా వీరంతా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున, అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, గొంప చంద్రమౌళి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విపక్షాలపై అణిచివేత ధోరణి వద్దు

## అధికార పార్టీపై విరుచుకుపడిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు




విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విపక్షాలపై అణిచివేత చర్యలకు పాల్పడుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు ఆగ్రహం వ్యక్తంచేవారు. సోమవారం ఉదయం నగరంలో వున్న బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6.25 గంటలకు విశాఖ విమానాశ్రయంలో దిగుతారని, పార్టీ తరుపున ఘన స్వాగతం పలికి, అనంతరం రోడ్ షో నిర్వహించనున్నట్టు వెల్లడించారు. రోడ్ షోకు సంబంధించి మార్గం కేంద్ర పార్టీ నిర్ణయిస్తోందని వివరించారు. తాము రెండు రూట్లు పంపామని, ఒకటి ఎన్ఏడి వద్ద పాత ఐటీఐ నుంచి, రెండోది బీచ్‌రోడ్ అని వివరించారు. మరుసటి రోజైన 12వ తేదీ ఉదయం ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్‌లో పలు కేంద్ర ప్రభుత్వ పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ బహిరంగ సభలో ప్రసంగిస్తారని పేర్కొన్నారు. తిరిగి అదే రోజు మధ్యాహ్నం 12.15 గంటలకు బయల్దేరి వెళ్తారని చెప్పారు. కేంద్రం ఇంతకాలం ఎన్నో పథకాలకు నిధులు ఇవ్వగా అవన్నీ పూర్తయ్యాయని, వాటిని దేశానికి ప్రధాని అంకితం చేస్తారన్నారు. రాష్ట్రపరంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏ అభివృద్ధీ చేయలేదన్నది స్పష్టమని ఆయన వివరించారు. తమ పార్టీ ఏపీలో అయిదువేల ఎస్సీ బస్తీల్లో సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కడప జిల్లాలో ఎస్సీలు ఈ అభియాన్‌కు తరలి వస్తే అధికార పార్టీ అడ్డుకుంటోందని, దీనిపై పోరాడతామన్నారు. రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ, విశాఖలో ఏ అభివృద్ధి చేసినా అది కేంద్ర నిధులతో జరిగిందన్నది వాస్తవమన్నారు. మోదీ సభకు రావటానికి అన్ని రాజకీయ పక్షాలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ అంశాలు గడిచిపోయిన అంశాలని ఆయన వివరించారు. ఈ విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ మాధవ్, బీజేపీ నేతలు మేడపాటి రవీంద్రరెడ్డి, వర్మ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని సభ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలి

## రూ.11 వేల కోట్ల మేర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు -సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

## వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన ప్రాధాన్యతను అధికారులు ప్రజలకు వివరించాలని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ కార్యాలయంలో జోనల్ కమిషనర్లతో ప్రధాని బహిరంగ సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, ప్రధాని పర్యటన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమమని వివరించారు. సుమారు రూ.11 వేల కోట్లతో విశాఖ నగరంతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రధాని చేతులమీదుగా నిర్వహిస్తుండడం గొప్ప విషయమని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించి కార్యక్రమం కావడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, తిరిగి వారి స్వస్థలాలకు చేరుకునేంత వరకు పూర్తి బాధ్యత వహించాలన్నారు. మొబైల్ టాయిలెట్లు, వైద్య బృందాలు, త్రాగునీరు, స్నాక్స్ ఇతర సదుపాయాలు సమకూర్చాలని సూచనలు చేశారు. సుమారు రూ.11 వేల కోట్లతో ప్రధాని చేతులమీదుగా జరుగు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ... వారిని బహిరంగ సభకు తరలి వచ్చేటట్టు చేయాలన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమమని క్షేత్ర స్థాయి సిబ్బందితో ప్రజలకు వివరించేటట్టు చేయాలని కోరారు. ఇది ఒక యజ్ఞంలా చేపట్టాలన్నారు. మూడు లక్షల మంది సభకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. సభలో ముందుగా ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని, అనంతరం ప్రధాని మాట్లాడుతారని, ప్రధాని ప్రసంగం తెలుగు అనువాదం వుంటోందని తెలిపారు. అనంతరం వివిధ జోనల్ కమిషనర్లు ఏర్పాట్లు, ఇతర అంశాలకు సంబంధించి తాము రూపొందించుకున్న ప్రణాళిక, పై అధికారులు ఆదేశాల గూర్చి వివరించారు. జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ, బహిరంగ సభ విజయవంతం చేయడం అధికారులందరి బాధ్యత అని పేర్కొన్నారు. శక్తివంచన లేకుండా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచంచారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, డిప్యూటీ మేయర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా సర్క్యూట్‌హౌస్‌లో విశాఖ తూర్పు, దక్షిణ నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యనేతలతో ప్రధాని, ముఖ్యమంత్రి బహిరంగసభకు సంబంధించిన సన్నాహాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే గణేష్‌కుమార్, పరిశీలకులు తైనాల విజయకుమార్, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థాన ఛైర్మన్ కొల్లి సింహాచలం, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఫేక్ డాక్యుమెంట్స్ గ్యాంగ్ అరెస్ట్

- స్థల యజమానులు మృతి చెందినట్టు నకిలీ మరణ ధృవపత్రాలతో మోసం
- ఓనర్స్ కుమార్తెగా నకిలీ మహిళను చూపించి రూ. 36 లక్షలు కాజేత
- పోలీసులకు ఫిర్యాదు.. మోసగాళ్ల బండారం గుట్టురట్టు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)





విశాఖ నగరంలోని భూమి రేట్లు ఆకాశాన్నంట డంతో ఖాళీగా ఉన్న భూములపై కబ్జారాయుళ్ల దృష్టి సారించి మోసాలకు పాల్పడుతున్నారు. అసలైన యజమానుల స్థానంలో నకిలీలను చూపించి ఫేక్ డాక్యుమెంట్లతో బురిడీ కొట్టించి లక్షలు కాజేస్తున్నారు. ఇదే తరహాలో పిఎంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు ప్లాట్స్‌కు నకిలీ పత్రాలు సృష్టించి లక్షలు కాజేసిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి కంచరపాలెం, కొప్పరాడకు చెందిన నెక్కెళ్లయ్య రామకృష్ణ శివప్రసాద్ ఇన్కమ్ ట్యాక్స్ ప్రాక్టీషనర్ గాను, బ్యాంక్ రుణాలు ఏర్పాటు చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో బ్యాంక్ రుణం కోసం తనను సంప్రదించిన రియల్ ఎస్టేట్ ఏజెంట్ పొట్నూరు సతీష్‌తో పరిచయం పెంచుకున్నాడు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో రియల్ ఎస్టేట్ ఏజెంట్ పొట్నూరు సతీష్, శివప్రసాద్‌కి మిధులాపురి ఉడా రోడ్డులోని ఖుషీ షాపింగ్ మాల్ సమీపంలోని ఉడా లేఅవుట్లోని ప్లాట్ నెం.871, 870లు చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్నాయని చెప్పాడు. ఆ స్థలాల యజమానుల ఆచూకీ కూడా తెలియదని, నకిలీ పత్రాలను సృష్టించి సదరు స్థలం అమ్ముకుంటే చాలా డబ్బులు వస్తాయని చెప్పాడు. దీంతో శివప్రసాద్ కూడా ఆ ప్రతిపాదనకు అంగీకరించాడు. అనంతరం ఆనైన్లో సదరు లేఅవుట్ మ్యాప్ చూసి ప్లాట్ల వివరాలను పొందాడు. తర్వాత శివప్రసాద్ డైమండ్ పార్క్ వద్ద గల మీసేవా కేంద్రం ద్వారా సదరు ప్లాట్లకు సంబంధించిన పత్రాలు సంపాదించాడు. తన వ్యక్తిగత కంప్యూటర్లో స్కాన్ చేసుకొని, ఫొటోషాప్ అప్లికేషన్ నైపుణ్యంతో ప్లాట్ పత్రాలను ఎడిట్ చేసి నకిలీ సేల్ డీడ్స్ తయారు చేశాడు. ప్లాట్ ఓనర్, ఆమె భర్త చనిపోయినట్టుగా నకిలీ మరణ ధృవపత్రాలు సృష్టించేశాడు. అంతేకాకుండా వెస్ట్ గోదావరి, తాడేపల్లిగూడెంకు చెందిన తోట స్వాతి అనే మహిళకు యజమాని కుమార్తె వలె నకిలీ ధృవపత్రాలు తయారు చేశాడు. ఏలూరుకు చెందిన కరంగి విష్ణు ద్వారా స్వాతిని ప్లాట్ యజమాని కుమార్తె వలె చూపించారు. నకిలీ ధృవపత్రాలు, నకిలీ మహిళ ద్వారా ఇద్దరు వ్యక్తులకు సేల్ అగ్రిమెంట్, డెవలప్మెంట్ అగ్రిమెంట్ చేసి వారి వద్ద నుంచి రూ. 36 లక్షలు వసూలు చేసుకుని వాటాలు పంచుకున్నారు. విషయం తెలుసుకున్న అసలు యజమాని పిఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. రంగంలోకి దిగిన పిఎంపాలెం సిఐ రామకృష్ణ దర్యాప్తు చేసి ఫేక్ డాక్యుమెంట్స్ గ్యాంగ్ అరెస్ట్ సీజీసీ రిమాండ్‌కు తరలించారు.

# శివహో...!



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

కార్తికమాసం రెండో సోమవారం నేపథ్యంలో శివాలయాలన్నీ భక్తుల తో కిటకిటలాడాయి. వేకువ జామునుంచే భక్తులు శివుడ్ని దర్శించు కొనేందుకు క్యూకట్టారు. శివాహో అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రతి శివాలయం కిక్కిరిసిన దర్శినమిచ్చింది. పూరాతన శివాల యలైన వన్‌టౌన్‌లోని భీమలింగేశ్వరస్వామి ఆలయం, బీచ్‌రోడ్‌లోని శివాలయం, దసపల్లా శివాలయం భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజా కార్యక్రమంలో శివాలయాలన్నీ.. శివాహో అంటూ నినదించాయి.

# ప్రధాని మోదీ విశాఖ పర్యటన

## ఏపీకి లాభమే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణుకుమార్‌రాజు

ప్రభాతవార్త, విశాఖపట్నం



భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖపట్నం పర్యటన ఏపీ అన్ని విధాలా లాభమేనని భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2019 తరువాత ప్రధాని మోదీ తొలిసారిగా ఈనెల 11, 12 తేదీల్లో విశాఖలో పర్యటించనున్నారని ఆయన వివరించారు. కోట్లాది రూపాయల కేంద్రప్రభుత్వ నిధులతో చేపట్టిన, చేపట్టబోయే వివిధ పనులను ఆయన ప్రారంభించడం, శంకుస్థాపన చేయనున్నారని వివరించారు. విశాఖ రైల్వే స్టేషన్ ఆధునీకీకరణకు సంబంధించిన పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. విశాఖలో 11వ తేదీ రాత్రి ప్రధాని రోడ్ షోకు సంబంధించి రాష్ట్ర పార్టీ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్ర సమస్యలపై ప్రధాని సానుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు టెక్నికల్‌గా సాధ్యం కాదని, అయితే రాజకీయంగా మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. త్వరలో దీనికి సంబంధించి శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. విశాఖ నుంచి కొత్త రైలు సర్వీసు ప్రవేశపెట్టాలంటూ ప్రధానినికి విజ్ఞప్తి చేస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు అంశంపై ఇప ్పటికే రాష్ట్ర కమిటీ తరపున తాము కేంద్ర పెద్దలకు, స్టీల్ అథారిటీ ఉన్నతాధికారులకు ఒక నివేదిక అందించామన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను 'సెయిల్' విలీనం చేయమని తాము మిగతా7లో

### బంగాళాఖాతంలో..

# 9న అల్పపీడనం

## ఆంధ్రాపై స్వల్ప ప్రభావం

ప్రభాతవార్త, విశాఖపట్నం

నైరుతీ బంగాళాఖాతం, శ్రీలంక తీరప్రాంతాల్లో ఈనెల 9న అల్పపీడనం ఏర్పడబోతుందని, ఇది తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు కదులుతూ స్వల్పంగా బలపడే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. ఇది పుదుచ్చేరి, చైన్నెల మధ్య 11, 12 తేదీల్లో తీరం దాటే సూచనలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. దీని ప్రభావం ఆంధ్రాపై స్వల్పంగాను, తమిళనాడు, చెన్నై పట్టణంపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఏపి, యానంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, తూర్పు గాలులు వీస్తున్నాయని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మూడు రోజుల్లో చెదురు మదురు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

# ప్రతిష్టాత్మకంగా ప్రధాని సభ

## -రూ.10వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు-భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేసే అవకాశం : రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి





అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి సాదర స్వాగతం పలకడానికి సన్నాహాలు చేస్తున్నామని ప్రధాని సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. ప్రధాని మోదీ సభ విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లను మంత్రి అమర్నాథ్ సోమవారం పర్యవేక్షించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని ముఖ్య నాయకులతో ఆయన మిగతా7లో

### బైకులు దొంగతనం..

# గంజాయి ముఠాలకు విక్రయాలు

## - ద్విచక్ర వాహన చోరులు అరెస్ట్ - 20 వాహనాలు స్వాధీనం

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహ నాలను దొంగిలించి వాటిని ఏజెన్సీలోని గంజాయి రవాణా చేసేవారికి విక్రయించే దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. బైకు నేరాలకు సంబంధిం చిన వివరాలను సోమవారం ఎంవిపి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డీసీపీ నాగన్న తెలియజేశారు. పిల్లల సునీత ఈనెల 3వ తేదీన సాయంత్రం 5.15 సమయంలో ద్వారకానగర్ రెండవ లైన్‌లో ఉన్న ట్రెండ్స్ షాపింగ్ మాల్‌కు తన స్నేహితురాలుతో కలిసి షాపింగ్‌కు వెళ్ళి తన బైక్‌ను షాపు రోడ్డుపై పార్కింగ్ చేసింది. అనంతరం షాపింగ్ పూర్తి చేసుకొని వచ్చి చూసేసరికి బైక్ కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికింది. దీంతో ద్వారకా క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బైక్ దొంగతనంపై కేసు నమోదు మిగతా7లో







సీతంపేటలోని పార్వతి ఈశ్వరాలయంలోని శివునికి పూజలు చేస్తున్న విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు (ప్రభాతవార్త, విశాఖపట్నం)



## స్వచ్ఛసర్వేక్షన్‌పై ప్రజలకు అవగాహన



గాజువాక, నవంబర్7, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు హరిజనజగ్గయ్యపాలెం, వెంకటేశ్వరాకాలనీలో సోమవారం గాజువాక జోనల్ కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు తడి-పొడి చెత్తలను వేరువేరుగా ఇవ్వాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, వార్డు వైసీపీ అధ్యక్షులు బోగాది సన్యాసిరావు, ఏఎంహెచ్ఓ కిరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అమర్‌నాధ్, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్ధాపన

గాజువాక, నవంబర్7, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్దాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్దానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ బొండా జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవీఎంసీ నిధుల నుండి సుమారు కోటి ఇరవై ఆరు లక్షలు కేటాయించినట్లు చెప్పారు. వార్డు పరిధిలో గాంధీ బొమ్మ కూడలి, సిద్దార్దనగర్ రోడ్డు, శివాజీనగర్, తిరుమలనగర్, లక్ష్మీపురంలో బీటీ రోడ్లుకి, నాయిబ్రాహ్మణ వీధి, గణేష్‌నగర్‌లో కాలువలు, డ్రైనేజీలు అభివృద్ధికి మంజూరు చేపినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజన్‌రాజు, విజయరామరాజు, దానయ్య, అశోక్‌వర్మ, కణితి ఈశ్వరరావు, జోసఫ్, భాగ్యలక్ష్మీ, జాన్‌రమేష్, గెద్దాడ అప్పారావు, చొప్ప నూకరాజు, వైసీపీ వార్డు ఇంచార్జి కోమటి శ్రీనివాస్, నాయకులు దుగ్గపు దానప్పలు, బొడ్డ గోవింద్, వడ్లపూడి ఈశ్వరరావు, ఎన్నెటి రమణ, సిరపు పాప్పారావు, ప్రగడ శ్రీనివాస్, కోనేటి పారుపల్లి, ఆడారి శ్రీను, డి.అప్పుడు, తిలక్‌రాజు, ద్వారపూడి బ్రహ్మం, గాలి నూకరాజు, జెర్రిపోతుల ఈశ్వరరావు, గణపతి, ఈఈ ప్రసాద్‌బాబు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకి అన్నదానం మిన్న : ఆళ్ల భూలిరాజు



గాజువాక, నవంబర్ 7, ప్రభాతవార్త

అన్ని దానాల్లో అన్నదానం చాలా గొప్పదైనదని గవరజగ్గయ్యపాలెం గౌరీ సంఘం అధ్యక్షులు, శ్రీశ్రేయ కనస్ట్రక్షన్స్ అధినేత ఆళ్ల భూలిరాజు అన్నారు. కార్తీక రెండవ సోమవారం పురస్కరించుకొని ఆయన సతీమణి సూర్యకుమారితో కలిసి షీలానగర్ అయ్యప్ప దేవాలయంలో తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20ఏళ్లగా శ్రీస్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో గురుస్వామి ఆదపాక వెంకటరమణ సారధ్యంలో ఎంతో మంది అయ్యప్పలకు, భవానీలకు, భక్తులకు అన్నదానం చేస్తున్నారని నాకు లభించిన ఈ అవకాశం నా అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. కార్యక్రమంలో తనకాల భూలిరాజు, కాండ్రేగుల రాజు, పి.సత్యారావు(చిరు), ఎం.రామునాయుడు, మీసాల నాయుడు, సీహెచ్ మురళీశ్వరరావు, ఎం.వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నేత్ర పరీక్షలు

గాజువాక, నవంబర్ 7, ప్రభాతవార్త




ఎల్ అండ్ టీ సహకారంతో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నడుపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో అన్నివర్గాల వారికి నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడంలో ప్రసద్ది గాంచిన శంకర్ ఫౌండేషన్, ఎల్ అండ్ టీ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత పధకం ద్వారా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుమారు 1700 స్కూల్ విద్యార్థులకు నాలుగు రోజుల పాటు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళద్దాలు ఉచితంగా అందించబడునని నిర్వాహకులు తెలిపారు. శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అండ్ గ్రూప్ సీఈఓ శ్రీమతి కె.బి.ఎన్ మణిమాల కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఎల్ అండ్ టీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఎప్పుడూ కంప్యూటర్స్ ద్వారా విద్యను అభ్యసించే ఈ రోజుల్లో తప్పనిసరిగా కంటి పరీక్షలు చేసుకొని కంటి దృష్టిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్ అండ్ టీ ఏజీఎం శ్రీనివాసరావు, స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, డాక్టర్ బిందు, రమేష్‌కుమార్, ఏజీఎం కె.బంగార్రాజు, డీజీఎం అప్పలరాజు సీనియర్ మేనేజర్, శంకర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వాంబేకాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన ఎంపీ జీవీఎల్



గాజువాక, నవంబర్7, ప్రభాతవార్త

జీవీఎంసీ 65వ వార్డు వాంబేకాలనీలో స్వయంభూ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని బీజెపి ఎంపీ దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీఎల్ నరసింహారావు సందర్శించారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ 5ఏళ్ల క్రితం నుంచి భక్తులు సహాయంతో ఆలయ నిర్మాణం చేపట్టారని గోశాల ఏర్పాటు చేశారని ప్రతి శనివారం పేదలకు అన్నదానం కూడా చేస్తున్నారని అలాంటి వారిపై అన్యాయంగా అధికారులు దాడులు చేయడం దుర్మార్గమన్నారు. హిందూ ఆలయాలపై దాడులు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఇక్కడ అందరూ ఐక్యతగా ఉండి ఈ ఆలయ అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, దొడ్డి రమణ, నాగేశ్వరరావు, రమణ, పుష్పలత, మంత్రి మంజుల, భువనేశ్వరి, రోహిణి, రామలక్ష్మి, స్వాతి, లక్ష్మి, పద్మ, సత్యారావు, గీతాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 75వ వార్డులో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన నాయకులు

గాజువాక, నవంబర్ 7, ప్రభాతవార్త



గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గడప గడపకు పాదయాత్రలో భాగంగా 75వ వార్డు ప్రజా సమస్యలు తెలుసుకొని అయ్యన్నపాలెం, సీకువానిపాలెం, పెదగంట్యాడ జంక్షన్ వద్ద నుంచి సచివాలయం నిధుల ద్వారా అభివృద్ధికి 20 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించారు. సీకువానిపాలెం గ్రామంలో ప్రహారీ, అలాగే అయ్యన్నపాలెం గ్రామంలో కాలువలు, పెదగంట్యాడ జంక్షన్ వద్ద సీసీ రోడుడ నిర్మాణం పనులు సక్రమంగా జరుగుతున్నావో లేవోనని 75వ వార్డు వైసీపీ నాయకులు సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, గొందేశి శ్రీనివాసరెడ్డి, కొయ్య భారతి, గొందేశి వెంకటరమణరెడ్డి, ములకలపల్లి వెంకటేష్, కోరుబిల్లి గోవింద్, వానపల్లి ప్రసాద్, మూర్తి, ముసలినాయుడు, సారిపిల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

పరవాడ, నవంబర్7, ప్రభాతవార్త

గుర్తు తెలియని బోర్ ఇంజన్ లారీ ఢీకొనడంతో ఒక వృద్ధురాలు మృతి చెందిన సంఘటన పరవాడలో చోటు చేసుకుంది. ఈ సంఘటనపై స్ధానిక సిఐ అందించిన వివరాల మేరకు అచ్యుతాపురంకు చెందిన గానిమ్మల సుబ్బాయమ్మ (64) గత కొంత కాలంగా పరవాడలో ఉంటున్న తన అక్క వద్ద ఉంటున్నదని సోమవారం రాత్రి బొంకుల దిబ్బ సమీపంలో రోడ్డు దాటుతున్న సుబ్బాయమ్మను బోర్ (రిగ్గు) వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిందని స్ధానికులు తెలిపారని వాహనం వివరాలు లేకపోవడంతో వాహనం ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. వృద్ధురాలిని ఢీకొన్న వాహనం అక్కడి నుండి వెళ్లిపోవడంతో మృతురాలి కుమారుడు సత్తిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ ఈశ్వరరావు తెలిపారు.

## చెస్ బాక్సింగ్ పోటీలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు



పరవాడ, నవంబర్ 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ చెస్ బాక్సింగ్ పోటీలకు మండలంలో గల సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక అయ్యారని పాఠశాల యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలకు చెందిన ఎం హిమశ్రీ,బి వినీలా ఈ మనోజ్ఞలు టర్కీ దేశంలో గల అంటల్యలో జరుగు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల ఛైర్‌మేన్ సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, వెంకటేశ్వరరావు, స్పోర్ట్సు డైరెక్టర్ మధుబాబు, కోచ్‌లు రమ్య, మనీస్ తదితరులు ఎంపిక అయిన విద్యార్థులను అభినందించారు.

## 61వ వార్డులో ఎమ్మెల్సీ ఓటరు నమోదు



గాజువాక, నవంబర్ 7, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 61వ వార్డులో 6వ రోజు నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాల మేరకు, కార్పొరేటర్ కొణతాల సుధ సూచనలతో మల్కాపురం బస్టాప్ వద్ద ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమంలో నాయకులు దాడి సత్యనారాయణ, కొల్లు నూకరెడ్డి, చట్టి నూకరాజు, బాలు, స్వప్న, ఎన్‌వీ రమణ, నర్సింగరావు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కోకో పోటీలు సెలక్షన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, నవంబర్7, ప్రభాతవార్త



జిల్లా స్దాయి కోకో పోటీల సెలక్షన్స్ అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష్ హాజరయి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 7మండలాల నుండి విద్యార్ధినీ, విద్యార్థులు పాల్గొనడానికి వచ్చారని అందులో బాగా ఆడేవారిని తీసి ఒక గ్రూప్‌గా తయారు చేసి రాష్ట్ర స్దాయి పోటీలకు పంపుతారని అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, అక్కిరెడ్డిపాలెం స్కూల్ పీఈటీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాబూరావుకు ఆడారి ఆనంద్ చేతుల మీదుగా ఘనసత్కారం



గాజువాక, నవంబర్7, ప్రభాతవార్త

వైసీపీ ఆవిర్భవం నుంచి పార్టీ కోసం నిరంతరం తనదైన శైలిలో పార్టీ కోసం పనిచేస్తున్న గుడాల బాబూరావును పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆడారి ఆనంద్‌కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ నాయకుడుగా కాకుండా ఓ సేవకుడిగా పార్టీ కోసం, అలాగే జీవీఎంసీ ఎన్నికలలో అభ్యర్ధుల గెలుపు కోసం కష్టపడిన వ్యక్తి బాబూరావు అని కొనియాడారు. పదవులతో పని లేకుండా ప్రజా సేవే లక్ష్యంగా పార్టీ అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నారని అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతీ ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఆయన సేవలను గుర్తించి సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా నియమించామన్నారు. బాబూరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి భాధ్యతలు అప్పగించిన ఆడారి ఆనంద్‌కు అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాబూరావుకు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఎన్టీపిసి ఆవిర్బావ వేడుకలు

పరవాడ,నవంబర్7, ప్రభాతవార్త



దేశ వ్యాప్తంగా వెలుగులు అందించే ఎన్టీపిసి సంస్ధ 48వ ఆర్బివ వేడుకలు సింహాద్రి ఎన్టీపిసిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఎన్టీపిసి సిజియం చౌక్సె ఎన్టీపిసి జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఎన్టీపిసి పుట్టునరోజు వేడుకలు సందర్బంగా భారీ కేక్ కట్ చేసి గాల్లోకి బెలున్‌లు వదిలిపెట్టరు. ఎన్టీపిసి ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా ఎన్టీపిసి సింహాద్రిలో పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసి సంబరాలను వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా సిజియం చౌక్సె మాట్లాడుతు ఎన్టీపిసి గత 4 దశాబ్దాలుగా 62910 మెగా వాట్సు వరకు ఇప్పటికి చేరుకుందని అన్నారు. దేశ విద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామిగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి అధికారులు, ఉద్యోగులు, సిఐఎస్ఎఫ్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణే ప్రభుత్వ ధ్యేయం

### సూరేంద్రపాలెం వాటర్ ట్యాంకు ప్రారంభోత్సవంలో నేతలు

కొయ్యూరు, నవంబర్ 7, ప్రభాతవార్త



గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడిని పూర్తిగా నివారించి, ప్రజలకు పుష్కలంగా మంచినీటివసతి కల్పించడమే సిఎం జగన్ ప్రభుత్వ ప్రధానలక్ష్యమని ఎంపిపి బడుగురమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం పంచాయితీ, సూరేంద్రపాలెంలో మంచినీటి ట్యాంకును జెడ్పీటిసి వారా నూకరాజు, స్ధానిక సర్పంచ్ పీటాసింహాచలం, తదితరనేతలు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతిగ్రామానికి రోడ్డుసదుపాయం కల్పించడం, అలాగే తాగునీటివసతి కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపి గొడ్డేటిమాధవి సహకారంతో తాము ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు జల్లిబాబులు, ములిసినాయుడు, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, సచివాలయకార్యదర్శి రాంబాబు, వెల్ఫేర్ అసిస్టెంటు రాజుబాబు, వాలంటీర్లు, గ్రామపెద్దలు ఖాన్,స్వామినాయుడు, పాటిసత్తిబాబు, చిట్టింపాడు సర్పంచ్ నూకాలమ్మ, కాంట్రాక్టర్ అనిశెట్టిరమణయ్య తదితరులు పాల్గొన్నారు. అటుపై వీరంతా రేవళ్లపంచాయితీ, శాంతినగరంలో జగనన్న పక్కాఇళ్ల నిర్మాణానికి స్ధానికసర్పంచ్ జలుమూరి వెంకటలక్ష్మితో కలిసి భూమిపూజ నిర్వహించారు.

## వైభవంగా శ్రీశ్రీ రాధాకృష్ణ మహోత్సవాలు

### గోకుల్‌పార్కును పునఃప్రారంభించిన మేయర్, కమిషనర్

### శ్రీ కృష్ణుని దర్శనాలకు బారులుతీరిన భక్తులు

జ్ఞానాపురం, నవంబరు 7, ప్రభాతవార్త



శ్రీశ్రీరాధాకృష్ణ మహోత్సవాలు రంగరంగ వైభవంగా జరిగాయి. వేలాదిగా కృష్ణ భక్తులు సాగరతీరానికి చేరారు. తప్పిటగుళ్లు, బళ్లవేషాలు... ఇలా సాంప్రదాయ నృత్యాలతో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి భారీగా యాదవులు తరలివచ్చారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు దేవదేవునికి నీరాజనాలు పలికారు. విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం, యాదవ ఉద్యోగుల సంఘాలు భక్తులకు ఉచిత ప్రసాద వితరణ, వసతి సౌఖర్యాలు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రాజకీయ యోదులంతా శ్రీ కృష్ణ భగవానుని ఆశీస్సుల కోసం తరలివచ్చారు. జీవియంసి నిధులతో తీర్చిదిద్దిన గోకుల్‌పార్కులో ఏర్పాటుచేసిన రాదాకృష్ణుని విగ్రహంతో పాటు పిల్లనగ్రోవి ప్రవేశ ద్వారంలను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జీవియంసి కమిషనర్ రాజాబాబు, ఎంఎల్‌సి వంశీకృష్ణ, మాజీ ఎంఎల్ఎ పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎంఎల్ఎ పిన్నింటి వరలక్ష్మి, యాదవ సంక్షేమ సంఘం మాజీ అద్యక్షులు భరిణికాన రామారావు, విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు, ఎస్ గౌరవాధ్యక్షులు చిన్నారావు, కార్యదర్శి శ్రీనివాసరావు ప్రారంభించారు. సాయంత్రం సముద్రతీరాన వార్డుల్లో నిర్వహించిన పాలు, పెరుగు ఉత్సవ ముగింపును సముద్రంలో కలిపారు. అనేకమంది యదుకులు, మహిళా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సముద్రాన్ని పాలసంద్రం చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఎస్ సభ్యులు భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండిబాబ్జీ కూడా పాల్గొని కృష్ణ భగవానుని ఆశీస్సులు పొందారు. రాజకీయ అతిరథ మహారదులంతా సోమవారం కృష్ణ పరమాత్ముని సేవించారు. దానికోసం యాదవ ఎంప్లాయిస్ అసోషియేషన్ అధ్యక్షులు ఉరుకూటి రాజారావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావులు ఏర్పాట్లు చేశారు. సుమారు 50 మంది ఉద్యోగులు సాంప్రదాయ దుస్తులతో అతిధులకు దేవాలయం వద్ద ఆతీద్యం అందించారు. ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా యాదవ ఎంప్లాయిస్ సొసైటీఈ (ఎస్) నిర్వహించనున్నట్టు రాజారావు, శ్రీనివాసరావులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా యాదవులు ఆయా గ్రామాలు, వార్డుల్లో నిర్వహించిన పాలు, పెరుగు కార్యక్రమాలను ముగించి సముద్ర తీరానికి తీసుకొచ్చి సముద్రంలో కలిపారు. దీంతో సముద్రం పాలసముద్రంలా మారింది. విశేషంగా భక్తులు తరలిరావడంతో బీచ్ ప్రాంతం కిటకిటలాడింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## నాటుసారాపై దాడులు

పాయకరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త



పాయకరావుపేట, ఎస్‌రాయవరం మండల్లాల్లో నాటుసారా తయారీపై జరిపిన దాడుల్లో 3కేసులకు సంభందించి 1000 లీటర్లు వాష్, 10 లీటర్లు సారాతో పాటుగా ఒకవ్యక్తిని అదుపులోనికి తీసుకున్నట్టు ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి ఎన్‌ఫోర్సు మెంట్ సిఐ తేజోవెంకటకుమార్ తెలియచేసారు. మండలంలో గజపతినగరంలో 10లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకుని ఒకవ్యక్తిని అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. ఎస్‌రాయవరం మండలం పెద ఉప్పలం గ్రామంలో 400 లీటర్లు వాష్‌ను ధ్వంసంచేసినట్లు తెలిపారు. పాయకరావుపేట దారకొండప్రాంతం వద్ద 600 లీటర్లు వాష్‌ను ధ్వంసం చేయడం జరిగిందని సిఐ తేజోవెంకటకుమార్ తెలియజేశారు.

## పెద్దిరాజుపాలెం శివాలయంలో ప్రత్యేకపూజలు



పాయకరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం గోపాలపట్నం పంచాయితీ పెద్దిరాజుపాలెం గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీశ్రీశ్రీకాశీ అన్నపూర్ణసమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో భక్తులు కార్తీకమాసం సోమవారం కేదారీశ్వరవ్రతమహోత్సవం పురస్కరించుకుని స్వామిని దర్శించి ప్రత్యేకపూజలు ఆచరించారు. శ్రీశ్రీశ్రీ కాశీఅన్నపూర్ణసమేత విశ్వేశ్వరస్వామి ఆలయ చరిత్రను నేటికీ గ్రామస్తులు నెమరువేసుకుంటుంటారు. ఇక్కడ స్వయం భూగా వెలసిన స్వామివారు ఆలయం శిధిలమవ్వడంతో శివలింగరూపకంగా గొర్రెలకాపరికి కనిపించినట్లు దీంతో అతడు కొంతమంది గ్రామస్థులు పూజాంచేవారని ఆనాటి చరిత్ర తెలియచేస్తున్నారు. కొంతకాలానికి పేటపట్టణానికి చెందిన జగతాశ్రీనివాస్ దంపతులు దర్శనార్థం వెళ్ళిఆలయ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకుని స్వామివారి ఆలయం నిర్మించతలపెట్టిన సంకల్పంతో ఉండగా గ్రామానికి చెందిన సిద్దాబత్తుల రమణ ఆలయవిస్తీర్ణంనకు స్థలం ఇచ్చారు. పేటకు చె ందిన చిక్కాలశ్రీనివాస్ దంపతులు చేతుల మీదుగా ఆలయ శంఖుస్థాపన జరిగింది. పరిసర గ్రామపెద్దలు భక్తులసహాయసహకారాలు తీసుకుని ఆలయనిర్మాణం చేపట్టారు. దీంతో గ్రామసర్పంచ్ పన్నీరుబాబ్జి, ఉపసర్పంచ్ అల్లానాగు సిమెంటురోడ్డు వేయించారు. కార్తీక మాసంలో జరుగుతున్న విశేషపూజల్లో అలాగే అభిషేకాల్లో భక్తులు పాల్గొంటున్నారు. జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవవరపు సత్యనారాయణ,అల్లూరిసురేష్‌రాజు, గొర్లవెంకటరమణ, కట్టాశ్రీను, కుండలఅప్పారావు, కోర్నినాని, ఆలయప్రధానఅర్చకులు తదితరులు భక్తులు స్వామివారిసేవలో పాల్గొని తమ సహాయ సహకారాలు అందచేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థులు ఎంపిక

పాయకరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త



జూనియర్ కళాశాల గేమ్సు ఆసోషియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4, 5వ తేదీలలో సెయింట్‌యాన్సు జూనియర్ కళాశాల విశాఖపట్నం మల్కాపురంలో జరిగిన జిల్లాస్థాయి స్పోర్ట్సు అలాగే గేమ్సు మీట్ నందు అండర్-19 విభాగంలో కబడ్డీపోటీల నందు శ్రీప్రకాష్‌జూనియర్ కళాశాల జట్టు ప్రథమస్థానం సాధించడంతో పాటుగా ఈ జట్టులో అత్యుత్తమ ప్రతిభకనపరచిన విరమ్మశ్రీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అలాగే త్రోబాల్ పోటీలనందు షేక్ జుబేదా, టికుసుమ వీరుకూడా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమూర్తి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సంస్థయాజమాన్యం కెనరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు బాలరాజు, దుర్గబాబు, విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

## ప్రతీ ఒక్కరూ రక్తపరీక్షలు చేయించుకోవాలి





మాకవరపాలెం నవంబరు 7 ప్రభాతవార్త

గ్రామంలో ప్రతీ ఒక్కరూ రక్తపరీక్షలు చేయించుకోవడం వలన శరీరంలో ఉండే అన్ని అవయవాల పనితీరు తెలుసుకునేందుకు అవకాసం ఉంటుందని బూరుగుపాలెం సర్పంచ్ వబ్బలరెడ్డి వెంకటరమణ అన్నారు. సోమవారం మండలంలోని బూరుగుపాలెం గ్రామంలో ఎపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్‌వర్కర్ స్కీమ్ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేన బూరుగుపాలెం సర్పంచ్ వెంకటరమణ హెచ్‌ఐవి వంటి వ్యాధులు పట్ల ముందస్తుగా ఇటువంటి అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి ప్రజలను అప్రమత్తం చేయడం మంచి కార్యక్రమం అన్నారు. ప్రతీ ఒక్కరికి రక్తపరీక్షలు చేయడానికి వచ్చిన సిబ్బందికి ప్రతీ ఒక్కరూ సహకరించి వారి సేవలు ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో లింక్ వర్కర్స్ స్కీమ్ జిల్లా రిసోర్స్ పర్సన్ ఎస్.గోవి ందరావు మాట్లాడుతూ గ్రామాల్లో జరిపిన పరీక్షలు వలన గుర్తించిన వారిపట్ల ప్రతీ ఒక్కరూ వివక్షత చూపకుండా వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాల్లో ప్రతీ ఒక్కరికి అవకాశం కల్పించాలని తెలిపారు. గ్రామంలో పనిచేసే లింక్ వర్కర్స్ మీదగ్గరకు వచ్చినప్పుడు వారికి ప్రతీ ఒక్కరికి సహకరించి వారి సేవలు ఉపయోగించుకొవాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వి.గంగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా హెచ్‌ఐవి వ్యాధి గ్రస్తులకు అందవలసిన ప్రతీ సంక్షేమ పథకాలు అందజేయడానికి కృషిచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమలో ఆరోగ్య కార్యకర్తల వి.నాగమణి లింక్‌వర్కర్స్ సూపర్‌వైజర్ డి.రమణ సిఎల్‌డబ్ల్యు పి.రమణమ్మ పంచాయితీ వార్డు సభ్యులు ఆశా కార్యకర్తలు పాల్గోన్నారు.

## 'జల్, జంగిల్, జమీన్'.. ఇది సాధ్యం చేసిన సిఎం జగన్

### తెలుగు తమ్ముళ్లు.. తెరవండి కళ్లు

### పట్టాల పంపిణీలో ఎంపిపి బడుగు రమేష్



కొయ్యూరు, నవంబర్ 7, ప్రభాతవార్త

గతంలో గిరిజనరైతులు జల్, జంగిల్, జమీన్ పేరిట నీటికోసం, అడవికోసం, భూమికోసం,భుక్తికోసం ఉద్యమాలుచేసినాసరే అప్పటి ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు కనబడలేదని, కానినేడు గిరిజనరైతులు ఎటువంటి ఉద్యమాలు చేయకుండానే వారి అవసరాలను, సామాజిక స్థితిగతులను గుర్తించి వారికి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీచేయడం జగన్ పరిపాలనాదక్షతకు, గిరిజనులపైగల ప్రేమాభిమానాలకు నిదర్శనమని ఎంపిపి బడుగురమేష్‌బాబు అభిప్రాయపడ్డారు. సోమవారం మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీలోని 24 గ్రామాలరైతులకు సర్పంచ్ దడాలరమేష్ ఆధ్వర్యంలో పలకజీడిగ్రామంలో ఆర్ఓఎఫ్ఆర్‌పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



గతంలో ఇదేపంచాయితీ రైతులకు 700 పట్టాలు పంపిణీచేసిన నేతలు, సోమవారం మరొక 151 పట్టాలు పంపిణీ చేయడంతో రైతులు, మహిళలు సిఎంచిత్రపటానికి పాలాభిషేకం చేసారు. సిఎంజగన్, ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, ఎంపిమాధవిల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేసారు. దీనికి ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఎంపిపి బడుగు రమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, మండల వైసిపిఅధ్యక్షులు జల్లిబాబులు మాట్లాడుతూ బాక్సైట్ జిఒను రద్దుచేసిన సిఎంజగన్ గిరిజన పక్షపాతిగా మరోసారి నిరూపించుకున్నారన్నారు. ఏళ్లతరబడి రాష్ట్రాన్ని పాలించిన టిడిపి, కాంగ్రెస్‌ప్రభుత్వాలు ప్రజలకు ఏమీ చేయలేకపోయాయని, అటువంటిది ప్రభుత్వం ఏర్పడి కేవలం మూడేళ్లు కావస్తున్నా, అందులో రెండేళ్లు కరోనాతో ఇబ్బందులు పడినప్పటికీ కేవలం ఏడాదిలో రాష్ట్రాన్ని అభివృద్ధిబాట పట్టించినఘనత, నవరత్నాలపేరిట సంక్షేమాన్ని పరుగులు పెట్టించినఘనత సిఎం జగన్‌దేనన్నారు. పేదవాడికి ఇళ్లు, మారుమూల గ్రామాలకు రోడ్లు, ప్రతిగ్రామంలో ఇంటింటికీకుళాయి, అమ్మఒడి, రైతు భరోసా ఇలా చెప్పు కుంటూపోతే జగన్‌చేసిన, చేస్తున్న అభివృద్ధి,సంక్షేమం మరే ప్రభుత్వం చేయలేదన్నారు. మైదానప్రాంతంలో నివాసముండే కొంతమంది తెలుగుతమ్ముళ్ల కళ్లకు ఇది కనబడక అవాకులు, చవాకులు పేలుతున్నారని, ఇప్పటికైనా తెలుగు తమ్ముళ్లు కళ్లు తెరవాలని ఎంపిపి ఎద్దేవాచేసారు. గ్రామసచివాలయ వ్యవస్థతో ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వపాలన వచ్చిందన్నారు. 'మిషన్ కనెక్ట్ పాడేరు' పేరుతో ఏజన్సీలోని మారుమూలగ్రామాలకు సైతం రోడ్లు వేస్తున్నఘనత వైసిపిప్రభుత్వానిదేనన్నారు. సిఎంజగన్ రుణాన్ని రానున్న ఎన్నికల్లో అతనినే గెలిపించి తీర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి అంబటినూకాలమ్మ, ఎంపిటిసి మాధవరావు, సర్పంచ్‌ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, విఆర్వో పండయ్య, అటవీశాఖఅధికారులు, గ్రామసచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానికనేతలు, చిట్టింపాడు సర్పంచ్ నేమానినూకాలమ్మ పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధం

### - గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు

### - మా సమస్యలు వినండి - జనసేన వినతి

నక్కపల్లి, నవంబర్7,(ప్రభాతవార్త



మత్స్యకారుల సంక్షేమం కోసం ఎంతటి త్యాగానికైనా మీ ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఇప్పుడు, ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నానని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గడప గడపకు వైకాపా ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పెదతీనార్ల శివారు దొండవాక గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు సర్పంచ్ మైలపల్లి శ్రీను, వైకాపా నాయకులు మేరుగ కొర్లయ్య, మైలపల్లి నర్సయ్యతో పాటు పలువురు నాయకులు స్వాగతం పలికారు. ముందుగా ఈఓపిఆర్డీ వెంకట నారాయణ ఆధ్వర్యంలో ఎండీఓ దెందుకూరి సీతారామరాజు సారధ్యంలో పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ, విఆర్వో కొప్పిశెట్టి సత్తిబాబుల సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గ్రామానికి వచ్చిన పథకాలపై వివరించారు. అనంతరం గడప గడపకు వెళ్లిన ఎమ్మెల్యే బాబూరావుకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, కానీ త్రాగడానికి మంచినీరు దొరకడం లేదని, సక్రమైన రోడ్లు లేవని, ఇళ్లు మంజూరు కాలేదని, కాలువలు లేవని, జగనన్న కాలనీలకు ఇళ్లు అవ్వటం లేదని, ఎమ్మెల్యే దృష్టికి కోడ మంగ, జె.సుభద్ర, చెల్లూరి ధనలక్ష్మితో పాటు పలువురు మహిళలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. హుటాహుటిన ప్రజల సమక్షంలో హౌసింగ్ అధికారులతోనూ, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బందితో మాట్లాడారు. 24 గంటల లోగా మంచినీరు రాకపోతే క్షమించేది లేదని, తక్షణమే ఇళ్లకట్టుకున్నవారికి పేమెంట్లు అకౌంట్‌లలో వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మత్స్యకార గ్రామాలంటేనే నాకు ఇష్టమని, వారికోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉంటానని, ఏ ఒక్కరూ ఆందోళన చెందవద్దని అన్నారు. ఇదిలా ఉండగా గడప గడపకు వెలుతున్న ఎమ్మెల్యే బాబూరావుకు జనసేన కార్యకర్తలు అడ్డుతగిలారు. మూడు సంవత్సరాలు అవుతుంది, మా గ్రామానికి ఏం చేశారంటూ ఎమ్మెల్యేని జనసేన నాయకులు పిక్కి గోవిందు, మైలపల్లి మంగరాజు, గిరీష్, పిక్కి బుజ్జి, జోగేష్, కోడ శివాజీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మంచినీటి సౌకర్యం లేదని, డ్రైనేజీలు లేవని, సముద్రానికి వెళ్లేందుకు సక్రమైన మార్గం లేదని, అర్హులైన వారికి ఇళ్లమంజూరు కాలేదని, ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సమస్యలు చెబుతుండగా, ఎమ్మెల్యేను నిలదీయడంతో వైకాపా కార్యకర్తలకు, జనసేనకార్యకర్తలకు మాటల యుద్ధం మొదలైంది. దీంతో ఎమ్మెల్యే వెళ్లిపోవడంతో ఎమ్మెల్యే గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. సి.ఐ నారాయణరావు, ఎస్.ఐలు శిరీషా, జోగిరాజులు జనసేన కార్యకర్తలను నివారించి, సమస్యను సమస్యలాగే చెప్పాలి తప్ప, ఇలా మాట్లాడుకోవడం సరైనది కాదని సి.ఐ వారికి చెప్పారు. అనంతరం సి.ఐ నారాయణరావు ఎమ్మెల్యే బాబూరావుకు సమస్యలు వివరించేందుకు జనసేన కార్యకర్తలకు అవకాశం కల్పించారు. నాకు రాజకీయాలతో సంబంధం లేదని, ఎవరితోనైనా మాట్లాడుతాను అని ఎమ్మెల్యే చెప్పడంతో శాంతించిన జనసేన కార్యకర్తలు వారి సమస్యలను విన్నవించుకున్నారు. ప్రధానంగా హెటిరో పరిశ్రమ వల్ల ఉపాధి కోల్పోతున్నామని, 342 రోజులుగా ఉద్యమం చేపడుతున్నప్పటికీ, అధికారులు స్పందించలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే హెటిరో యాజమాన్య తీరుపై మండిపడ్డారు. మత్స్యకార గ్రామాలంతా సమాయత్తం అవ్వడి, మీ ఉద్యమానికి నేను ముందుంటానని, ఇప్పటికే యాజమాన్యం తీరుపైన, కాలుష్యంపైన చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులుపైన భారత ప్రభుత్వానికి లేఖ రాశానని వారికి చెప్పారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏపీఓ ఈశ్వరరావు, ట్రాన్స్‌కో ఏ.ఈ కృష్ణ, ఆర్.ఐ ప్రసాద్‌తో పాటు మండల వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు, ఎరిపల్లి నగేష్, కురందాసు సత్తిబాబుతో పాటు పలువరు కార్యకర్తలు ఉన్నారు.







## చీడిపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

కొయ్యూరు, నవంబర్7, ప్రభాతవార్త



సోమవారం మండలంలోని చీడిపాలెంలో రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా.సంపత్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది ఫ్యామిలీఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం అమలులోనికి తెచ్చిన విషయం తెలిసిందే. కాగా సోమవారం చీడిపాలెంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సర్పంచ్ నత్తూరుసోమన్నదొర విచ్చేసారు. పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. కార్యక్రమంలో హెచ్‌వి లక్ష్మి , ఎంఎల్‌హెచ్‌పి సిహెచ్.విజయ, 104మేడం అనూషామాధురి, ఎఎన్ఎం అప్పలరాజు, ఆశావర్కర్లు ఎల్.నాగమణి, జి.కుమారి, బి.రత్నకుమారి, కె.లక్ష్మీదేవి, కాంతం, అంగనవాడికార్యకర్తలు రత్నకుమారి, ఎల్.రమణమ్మ, జి.పెద్దమ్మి, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆనాటి పోరాటయోధుల ఫలితమే 'ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు'

### అధికార వైసిపి ప్రజాప్రతినిధుల నోట, సిపిఐ నేతలపై పొగడ్తల'మాట'

కొయ్యూరు, నవంబర్ 5, ప్రభాతవార్త

ఏజన్సీలోని కొంతమంది కమ్యూనిస్టునేతలు గతంలోచేసిన పోరాటాలఫలితమే నేడు ఆర్ఒఎఫ్ఆర్‌పట్టాల మంజూరు' అంటూ స్వయానా అధికారవైసిపికి చెందిన ప్రజాప్రతినిధులే సిపిఐనేతలను ఉద్దేశించి కొనియాడిన అసక్తికరసంఘటన సోమవారం మండలంలోని పలకజీడిలో యాధృచ్ఛికంగా చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ పలకజీడిగ్రామంలో గిరిజనరైతులకు వైసిపిప్రభుత్వం మంజూరుచేసిన ఆర్ఒఎఫ్ఆర్‌పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ దడాలరమేష్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనికి అతిధులుగా విచ్చేసిన సీనియర్‌నేత కిలోగురుమూర్తితోపాటు జెడ్పీటిసి వారానూకరాజు, అటుపై ఎంపిపి బడుగురమేష్ మాట్లాడుతూ యాధృచ్ఛికంగా సిపిఐనేతలు దివంగత మాజీఎంపిపి బడుగురామరాజ్యం, మాజీఎమ్మెల్యే గొడ్డేటిదేముడు, దివంతగసిపిఐనేత మేకాసూరిబాబులను కొనియాడారు.

## విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్, ఎంఇవో

నక్కపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని పెదబోదిగల్లం ఉన్న ఎలిమెంటరీ పాఠశాలను ఎంఇవో డివిడి ప్రసాదు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎండిఎం నిర్వహణ సక్రమంగా ఉండడంతో నిర్వాహకులను అభినందించి పిల్లలతో కలిసి సర్పంచ్ మున్నీషాబేగం, ఎంఇవో కలిసి భోజనం చేశారు. ఆ సమయంలో అదే పాఠశాలలో చదువుతున్న ఒక అమ్మాయి కౌసరు భాను ఆ పాఠశాల ఉపాధ్యాయులు కుమార్తె అని తెలియడంతో ఆ ఉపాధ్యాయుదుని అభినందించారు. అనంతరం సర్పంచ్ మున్నీషా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు చక్కని బోధన అందిస్తున్న ఉపాధ్యాయులకు ఎండిఎం నిర్వాహకులు, ఆయాలు బి.లక్ష్మి తదితరులకు బహుమతులు అందజేశారు.

## ఘనంగా రంగ సాయి నాటకోత్సవం

అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త



నాటక రంగ నిర్దేశకులు రావూజీ 84వ జయంతి సందర్భంగా రంగసాయి నాటక సంఘం నిర్వహించిన నాటకోత్సవం విజయవంతమైంది కళాభారతి ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం జరిగిన ఈ నాటకోత్సవంలో రెండు నాటికలు ఒక నాటకాన్ని ప్రదర్శించారు విజయ్‌నిర్మాణ్ కంపెనీ అధినేత డాక్టర సూరపనేని విజయ్ కుమార్, రైటర్స్ అకాడవమి ఛైర్మన్ వి వి రమనమూర్తి ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. సంకల్పం, కన్యాశుల్కం వాయిదాల పెళ్లి నాటికలను ప్రదర్శించారు. ప్రారంభోతసవ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, రంగస్థల నటులు దర్శకులు బొట్టా వేణు, దండు నాగేశ్వరరావు, చలసాని కృష్ణప్రసాద్, జగత్‌రావు, ఈపు విజయ్‌కుమార్, యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా శాఖ ఛైర్మన్ కె వి రాజు తదితరలు పాల్గొన్నారు. రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపకులు బాదంగీర్‌సాయి సారధ్యంలో జరిగిన ఉత్సవంలో సీనియర్ జర్నలిస్ట్ ఎన్ఎస్ఆర్ సంధానకర్తగా వ్యవహరించారు. జాస్మిన్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ ఈవెంట్స్ విశాఖపట్నం వారిచే అందరూ మహిళలు, నటించిన సంకల్పం వాయిదాల పెళ్లి నాటికలు, విజయసూర్య ఆర్ట్స్ అసోసియేషన్, విజయనగరం కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శించారు. ఈపు విజయకుమార్ దర్శకత్వంలో కన్యాశుల్కం నాటకం ప్రదర్శించారు కార్యక్రమానికి ముందు అతిధులు రావూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## ప్రధాని మోదీ విశాఖ పర్యటన

5వపేజీ తరువాయి

ఆ నివేదికలో కోరామని దీనిపై త్వరలో సానుకూల నిర్ణయం ఉండే అవకాశాలు న్నాయన్నారు. విశాఖ అభివృద్ధి విషయమై ఇప్పటికే పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ప్రణాళిక ప్రకారం ఊహాత్మకంగా అడుగులు వేస్తున్నారన్నారు. పర్యాటకానికి పట్టుకొమ్మలా ఉండేవిధంగా విశాఖను మరింత అభివృద్ధి పరిచేందుకు కేంద్రం నుంచి అన్ని విధాలా సాయం అందేవిధంగా జీవీఎల్ కృషి చేస్తున్నారని విష్ణుకుమార్‌రాజు తెలిపారు.

## ప్రతిష్టాత్మకంగా ప్రధాని సభ

5వపేజీ తరువాయి

సమావేశమై ఆయా బాధ్యతలను నాయకులు అప్పగించారు. పెందుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ నేతృత్వంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే పట్ల ఉమాశంకర్‌గణేష్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో మంత్రి అమర్నాథ్ పాల్గొని ప్రధాని సభ విజయవంతానికి దిశానిర్ధేశాం చేశారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ 12వ తేదీ ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభలోనే విశాఖ జిల్లాలోని సుమారు పదివేల కోట్ల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా సుమారు 5వేల కోట్ల రూపాయలతో నిర్మించనున్న భోగాపురం ఎయిర్‌పోర్ట్ కు శంకుస్థాపన చేయడానికి అవకాశాలను పరిశీలించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని చెప్పారు. 12వ తేదీ జరిగే ప్రధానమంత్రికి ఇస్తున్న గౌరవంగా చూడాలని అమర్నాథ్ వివిధ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని కార్యక్రమాలు అన్ని నిర్ణీత సమయాలకే జరగుతాయని అందువల్ల ఈ సభకు హాజరయ్యే జనం సభా కార్యక్రమానికి రెండు గంటల ముందే వేదిక వద్దకుచేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాల ప్రజల ఆకాంక్షలు ప్రధానికి తెలియజేయటానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందని అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. పెందుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆదీప్‌రాజ్ నేతృత్వంలో నర్సీపట్నం నియోజవర్గంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బాబురావు, అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో మంత్రి అమర్నాథ్ పాల్గొని ప్రధాని సభ విజయవంతానికి దిశా నిర్ధేశం చేశారు. ఈ సమావేశాల్లో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైకులు దొంగతనం.. గంజాయి ముఠాలకు విక్రయాలు

5వపేజీ తరువాయి

చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్రైమ్ డిసిపి నాగన్న క్రైమ్ ఏడిసిపి గంగాధరం, సీసీఎస్ ఏడిసిపి శ్రావణ్‌కుమార్‌ల ఆదేశాల మేరకు ద్వారకా క్రైమ్ సిఐ రమణమూర్తి తను సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడి సేకరించిన విశ్వసనీయ సమాచారం మేరకు బైకు దొంగతనానికి పాల్పడిన నేరస్తుడు సుజాతనగర్, పెందుర్తికి చెందిన మడపల విజయ్‌కుమార్‌ను ఆదివారం సాయంత్రం ఆర్టీసీ కాంప్లెక్స్ ద్వారకానగర్ వద్ద ఓ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద అదుపులోకి తీసుకొని బైక్‌ను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. నేరస్తుడి వాంగ్మూలం ఆధారంగా ముద్దాయి ఇంటి వద్ద మరో ఆరు బైక్‌లను స్వాధీనం చేసుకొన్నారు. అంతేకాకుండా బైక్ రిసీవర్లు అనకాపల్లి, నర్సీపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన రెడ్డి నరసింహమూర్తి, మాదాల వాసు, వంటాకుల కళ్యాణం, మర్రి రాజు నాయుడు, యెర్ర రమణ అలియాస్ పండు, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గంపు రమణలను అదుపులోకి తీసుకొని వారినుంచి 13 బైకులను స్వాధీనం చేసుకొన్నారు. నేరస్తులు దొంగలించిన బైకులను ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి రవాణా చేసేవారికి విక్రయిస్తున్నట్టు పోలీసుల విచారణలో గుర్తించారు.

## లక్షబిల్వార్చన సామూహిక హారతులు

### పాల్గొన్న 1000 మంది దీక్షాపరులు

### పులకించిన చినదొడ్డిగల్లు గ్రామం

నక్కపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామంలో గతరోజు రాత్రి జరిగిన అయ్యప్పస్వామి పడి (అంబలం) పూజ అద్యంతం భక్తులను ఆకట్టుకుంది. తేటగుంటకు చెందిన పండితుడు ప్రదీప్‌శర్మ పాయకరావుపేటకు చెందిన చంటిగురుస్వామి చినదొడ్డిగల్లుకు చెందిన గురుస్వామి దాడిశెట్టిఈశ్వరరావు ఆధ్వర్యంలో అరటి డొప్పలతో ప్రత్యేకంగా నిర్మించిన మందిరంలో దేవతావిగ్రహాలను అయ్యప్పస్వామిని ప్రతిష్టించి అష్టోత్తర సహస్ర నామార్చన పూజలు చేపట్టారు. ఈ సంధర్భంగా లక్షబిల్వార్చన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పదునెట్టాంబడిమెట్లపూజ చేసేటప్పుడు ఒక్కోమెట్టుకు ఒక్కోదేవతను ఆహ్వానిస్తూ ప్రదీప్‌శర్మ చెప్పిన వివరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సమయంలో అయ్యప్ప దీక్షాతత్వం గురించికూడా ఆయన తెలియచేసారు. సుమారు 1000 మంది అయ్యప్ప స్వాములతో ఏకకాలంలో నిర్వహించిన సామూహిక హారతిని చూసిన వారంతా తన్మయత్వానికి గురయ్యారు. అయ్యప్ప పడిపూజ సమయంలో దీక్షాపరులు ముఖ్యంగా చంటిగురుస్వామి చేసిన శరణుఘోష పడినృత్యం పులకింపచేసింది. చినదొడ్డిగల్లు గ్రామం అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. నీరాజన మంత్రపుష్పం హరిహరాసనం శాస్త్రస్తుతి వంటి కార్యక్రమాలు అయ్యప్ప దీక్షాపరులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ లక్షబిల్వార్చనకు ఆగ్రామఅయ్యప్ప దీక్షాపరులు గ్రామపెద్దలు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేసారు. పాయకరావుపేట నక్కపల్లి ఎస్‌రాయవరం మండలాలనుంచి వందలాదిసంఖ్యలో దీక్షాపరులు ఈపూజను తిలకించేందుకు తరలివచ్చారు. ఈ సంధర్భంగా చంటిగురుస్వామి సహాపలువురు గురుస్వాములను ఉపమాక గ్రామానికి చెందిన గురుభవానీ దవరసింగిరాంబాబును గ్రామపెద్దలు అయ్యప్ప పూజానిర్వాహకులు దుశ్వాలువాతో సత్కరించారు.



## ప్రధాని సభను జయప్రదం చేద్దాం


నక్కపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



ఈనెల 12వ తేదీన విశాఖ ఎయూ గ్రౌండులో జరిగే ప్రధానమంత్రి బహిరంగసభను జయప్రదం చేయాలని రాష్ట్రఐటి పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాద్ పిలుపుఇచ్చారు. సోమవారం సాయంత్రం ఆయన అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం కొర్రుప్రోలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గొల్లబాబూరావుతో బేటీ అయ్యారు. ప్రధానమంత్రి పర్యటనకు నియోజకవర్గస్థాయిలో తీసుకోవలసిన అంశాలపై ఎమ్మెల్యే అలాగే క్యాడర్‌తో చర్చించిన మంత్రి అమర్‌నాద్ పలుసూచనలు చేసారు. ప్రధానమంత్రి పర్యటన అంటే కట్టుదిట్టమైన భద్రతావలయం ఉంటుందని సభప్రారంభానికి గంట ముందుగానే సభాస్థలికి చేరుకునేలా ప్రణాళికలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మికంగా సభఏర్పాట్లు చేస్తున్నందున నియోజకవర్గంలోని ప్రతిగ్రామంనుండి అత్యదికంగా క్యాడర్ తరలిరావాలని సూచించారు. వారికి అవసరమైన సదుపాయాలను ఆయాభాద్యులు చూసుకోవాలని సూచించారు. నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి అమర్‌నాద్‌ను పూలమాలలతో దుశ్వాలువాలతో ఎమ్మెల్యే బాబూరావు పార్టీనాయకులు ముంచెత్తారు. ఈయన వెంట మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, రాష్ట్రగవరకార్పోరేషన్ ఛైర్మన్ బొడ్డేడప్రసాదరావు, చిక్కాల రామారావు, ధనిశెట్టిబాబూరావు, సీరం నరసింహమూర్తి, విసరపు తాతారావు, గొర్లనరసింహమూర్తి, పోలిశెట్టిపెద్ద ఈశ్వరరావు, నూకునాయుడు, ఎరుపల్లిగణేష్ తదితరులు పాల్గొన్నారు.



గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెదతీనార్ల శివారు దొండనాకలో పర్యటించిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఆ సందర్భంలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న దృశ్యం... వైకాపా నాయకులు, సర్పంచ్ మైలపల్లి శ్రీను, శీరంనర్సింహమూర్తి, మేరుగు కొర్లయ్య, ఎరిపల్లి నగేష్, యలమంచిలి తాతబాబులు ఉన్న దృశ్యం (నక్కపల్లి -ప్రభాతవార్త)





## ప్రధాని మోదీకి స్వాగతం పలుకుదాం

### జగనన్న సంక్షేమ పాలన దేశమంతా ప్రచారం చెద్దాం...

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బేరు కుమారస్వామి

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త



నగరానికి విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా హాజరవుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రంలోని ప్రజలంతా స్వాగతం తెలియజేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బేరు కుమారస్వామి పిలుపునిచ్చారు. సోమవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్, బీసీ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్న విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ రానున్న కాలంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ప్రచారం చేసే అవకాశముందని, ఈ అంశాన్ని వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం కుటుంబ సభ్యులందరూ వినియోగించుకోవాలన్నారు. జగనన్న కొనసాగిస్తున్న సంక్షేమ పాలనను దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ప్రచారం జరిగే కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు విజయ వినీత కోనాల, రాష్ట్ర కార్యదర్శి వారణాసి అన్నాజీరావు, జిల్లా కార్యదర్శి డాక్టర్ వైవీ నాయుడు, కృష్ణ ప్రసన్న, నవీంద్రారెడ్డి కోనాల తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త



మానవ హక్కుల పరిరక్షణలో రాజీపడే ప్రసక్తేలేదని మానవ హక్కుల కౌన్సిల్ కన్వీనర్ మంత్రి శ్యాంప్రసాద్ స్పష్టంచేశారు. కార్తీకమాసం రెండో సోమవారంను పురస్కరించుకొని రామ్‌నగర్‌లోని కౌన్సిల్ కార్యాలయంలో ప్రజల క్షేమాన్ని కాంక్షిస్తూ రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. ప్రజలందరిపైన ఆ పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహం వుండాలని కాంక్షిస్తూ పూజలు జరిపించారు. ఈ సందర్భంగా మంత్రి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్టు వివరించారు. అదేవిధంగా ప్రజల హక్కుల కాపాడేందుకు తమ బృందానికి మరింత శక్తినివ్వాలని వేడుకున్నామన్నారు. ప్రజల్లో వారికున్న హక్కులపై అవగాహన సదస్సులను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం పెంపొందిస్తున్నామన్నారు. ప్రజలకు ఎవరికైనా వారి హక్కులకు భంగం కలిగితే వారిపక్షాన నిలబడి తమ పోరాటం సాగిస్తామని మంత్రి శ్యాంప్రసాద్ తెలిపారు. హక్కులకు భంగం కలిగిన బాధితులకు న్యాయం చేయడమే సంస్థ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఎలాంటి ఒత్తిళ్ళు, ప్రలోభాలకు గురికాకుండా సేవలందిస్తున్నామని తెలియజేశారు. బాధితుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేకుండా చిత్తశుద్ధితో తమ సంస్థ పనిచేసోత దన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ వారి వెంటే ఉంటూ తుదివరకు పోరాటం సాగించి, ఎన్నో విజయాలు సాధించామని శ్యాంప్రసాద్ గుర్తుచేశారు. తనతో పాటు కార్యవర్గ సభ్యులు కూడా ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నారని చెప్పారు. వేద పండితులు కనకేశ్వరరావు శర్మ పర్యవేక్షణలో జరిగిన రుద్రాభిషేకంలో మానవ హక్కుల కౌన్సిల్ ప్రతినిధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆలయానికి వితరణ

నక్కపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



నక్కపల్లిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సిద్ధి వినాయకుని ఆలయానికి నక్కపల్లికి చెందిన ఎస్.రాయవరం మండలం లింగరాజుపాలెంకి చెందిన అడ్డూరి పోతురాజు కుమారులు అప్పారావు50 వేలు ఆలయ నిర్మాణానికి విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చిన దాతలను కమిటీ సభ్యులు అభినందించారు. కమిటీ సభ్యులు మామిడి వరహాల బాబు, బద్రి, మహేష్, వెంకటరమణ, రాజబాబు, కృష్ణ, త్రిమూర్తులు ఉన్నారు.

## అయ్యన్నకు సంఘీభావంగా పేట టీడీపీ నాయకులు

నక్కపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడుకు సంఘీభావంగా పాయకరావుపేట నియోజకవర్గానికి చెందినటీడీపీ నాయకులు సోమవారం నర్సీపట్నంలోని తన నివాసంలో కలిశారు. ఇటీవల అయ్యన్న అక్రమ అరెస్టు విషయం తెలిసిందే. ఈ మేరకు మాజీ జెడ్పీటీసీ కురందాసు నూకరాజు, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, బీసీ జిల్లా నాయకులు గింజాల లక్ష్మణరావు, మత్స్యకార సంఘం నాయకులు గోసల చినతాతారావు, గోసల శ్రీకాంత్, ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో వెళ్లి ఆయనను కలిసి సంఘీభావం తెలిపారు. మా నాయకుడుకి ఏమిజరిగినా రాష్ట్ర ప్రభుత్వం తగినమూల్యం చెల్లిస్తుందని, జనబలం ఉన్న నాయకుడిని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు అన్నారు. అయ్యన్నను కలిసిన సందర్భంలో రాష్ట్ర మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఉన్నారు. పేట నాయకులు గింజాల శ్రీను, అల్లు నర్సింహమూర్తి, కురందాసు కృష్ణ, బొండు దేముడు, దేవవరపు లోవరాజు, పిక్కి కొర్లయ్య, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడులు ఉన్నారు.



## ప్రధాని రాకపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి సమీక్షా సమావేశం

పియంపాలెం నవంబర్ 7 ప్రభాతవార్త



ప్రధానమంత్రి విచ్చేయుచున్న సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి వారి సమావేశ మందిరంనందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ కె.విజయలక్ష్మి ప్రోగ్రాం అధికారులందరికీ సమీక్ష నిర్వహించి సూచనలు సలహాలు తెలియజేసారు. ఈ సందర్భంగా 10 మెడికల్ క్యాంపులు స్పెషలిస్ట్‌లతో సహా, 108 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమీక్షలో ప్రోగ్రాం అధికారులందరినీ మెడికల్ క్యాంపులకు సమన్వయం చేసుకొని అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ అందరినీ యూపీహెచ్‌సీ లకు అనుసంధానం చేస్తూ రెగ్యులర్‌గా సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిటీసీఓ డా। పి.వీరేంద్ర, డెమో బి.నాగేశ్వరరావు, విమెన్ హెల్త్ అధికారి డా। బి.ఉమావతి, ఆర్‌బిఎస్‌కె జిల్లా సమన్వయకర్త డా। ఎన్. సమత, యంపీఎఐడీ నాగభూషణం, ప్రోగ్రాం అధికారులు, స్పెషలిస్ట్ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య

నక్కపల్లి, నవంబర్7, ప్రభాతవార్త





భర్త వేధింపులు కారణంగా ఒక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ఉపమాక శివారు సారివల్లివానిపాలెంలో చోటుచేసుకుంది. ఎస్.ఐ శిరీషా వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వేంపాడుకు చెందిన మొల్లి సత్తిబాబుకు ఉపమాక శివారు సారిపల్లివానిపాలెం గ్రామానికి చెందిన వైబోయిన కనక మహాలక్ష్మి(22)తో ఆరు సంవత్సరాల క్రితం వివాహమైంది. ఈమెకు ఒక బాబు, పాప ఉంది. కొన్ని సంవత్సరాలు విజయవాడలో ఉండి, ఇటీవల అత్తవారి ఊరు అయిన సారిపల్లివానిపాలెంకు బతుకు తెరువుకోసం సత్తిబాబు ఉంటున్నాడు. ఆదివారం రాత్రి తాగివచ్చాడని భార్య కనకమహాలక్ష్మి నిలదీసింది. దీనిపై ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇలా తరుచు గొడవలు పడితే మరొక పెళ్లిచేసుకుంటానని చెప్పినట్లు తల్లి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్.ఐ తెలిపారు. మరి ఏం జరిగిందో తెలియదు కానీ ఇంట్లో ఉన్న దూలానికి ఉయ్యాల తాడుతో ఆత్మహత్యచేసుకుని మంచంమీద పడిఉన్నట్లు సమాచారం అందిందని తల్లి పేర్కొన్నట్లు ఎస్.ఐ చెప్పారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఎస్.ఐ శిరీషా ఆధ్వర్యంలో తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి, సి.ఐ నారాయణరావు చేరుకొని పంచనామా నిర్వహించారు. తల్లి ఫిర్యాదుమేరకు భర్తపై వేధింపుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కొత్తపల్లి జలపాతం వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు



**జి.మాడుగుల, నవంబర్ 7 (ప్రభాతవార్త**

జి.మాడుగుల ఎస్ఐ శీను కొత్తపల్లి జలపాతంవద్ద హెచ్చరిక బోర్డులు సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక కమిటీ సభ్యులతో పర్యాటకులతో కవ్వ పుల్లలు కాల్చే వాళ్లకు కూడా మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక హెడ్ కానిస్టేబుల్ రాజు, వాటర్ ఫాల్స్ సూపర్వైజర్ వి.అబిరాజు వెంకట్రావు లక్ష్మణ్ చిన్న బాబు కృష్ణారావు రవికుమార్ బాబురావు అప్పారావు పాల్గొన్నారు.

## టీడీపీ నియోజకవర్గ సాంస్కృతిక విభాగ అధ్యక్షులుగా సమిరెడ్డి నాగబ్బాయి



**జి.మాడుగుల, నవంబర్ 7 (ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ సాంస్కృతిక విభాగ అధ్యక్షులుగా సీనియర్ నాయకులు సమిరెడ్డి నాగబ్బాయి నూతనంగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక విభాగ అధ్యక్షులుగా నియమించడం పట్ల హర్షం తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చియ్య నాయుడు, పాడేరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరీలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని, బాధ్యతను నిరంతరం పార్టీ అభివృద్ధి, గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.

## రైతులకు భరోసానిచ్చే ప్రభుత్వం వైకాపా



**చింతపల్లి నవంబరు 7 (ప్రభాతవార్త**

ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలతో రైతులకు భరోసానిచ్చే ఏకైక ప్రభుత్వం వైకాపా అని అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి అన్నారు. మండలంలోని బెన్నవరం పంచాయితీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రాల భవనాలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో కలసి ప్రారంభించారు. పంచాయితీ సర్పంచ్ బచ్చుల సన్యాసమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాడేరు శాసనసభ్యురాలు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు పంచాయితీలకు చెందిన గిరి రైతులకు పోడు భూములకు పట్టాలు పంపిణీ చేశారు. అదేవిధంగా చింతపల్లి పంచాయితీ అంతర్ల గ్రామంలో నిర్మించిన భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం (వైఎస్సార్ హెల్త్ క్లినిక్) భవనాన్ని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, చింతపల్లి, జికె వీధి ఎంపీపీలు కోరాబు అనూషదేవి, బోయిన కుమారి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్యలతో కలసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దూర దృష్టితో ఆలోచన చేసి మహాత్మా గాంధీ కలలుగన్న స్వరాజ్యం గ్రామస్థాయి అభివృద్ధితోనే సాధ్యమన్న కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, అదే క్రమంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ల ఏర్పాటుతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరువ కావడాన్ని ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో వైకాపాకు మరింత ఆదరణ లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎస్వీఎల్ ప్రసాద్, వివిధ పంచాయితీల సర్పంచ్లు లలిత, సునీల్, రమేష్ నాయుడు, పండయ్య, ఎంపీటీసీ సభ్యులు దాసరి ధారలక్ష్మి చిందాడ జయలక్ష్మి, లువ్వాబు మీనా కుమారి, బచ్చుల మచ్చుమ్మ, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వలి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ షేక్ మీరా, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ నాగూర్, వైకాపా సీనియర్ నాయకుడు సులభం క్రినాయుడు, పంచాయితీరాజ్ డిఇ నరేన్ కుమార్, జెఈ బాలకిషోర్, నాయకులు బొజ్జన్న దొర, బెన్నిబాబు, చిన్నబ్బాయి కార్యకర్తలు, వైకాపా అభిమానులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ 18 అనుబంధ విభాగాల సమావేశం

### భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ కోరాడ రాజబాబు



**భీమునిపట్నం, నవంబర్ 7, (ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అనుబంధ విభాగాలు అయినటువంటి యువత, మహిళా, రైతు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, క్రిస్టియన్, విభిన్న ప్రతిభా వంతులు, అంగన్వాడి, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్టియుసి, లీగల్, డాక్టర్, ఐటిడీపీ, వాణిజ్య, టీఎన్యుఎస్, సాంస్కృతిక, విభాగాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించి వారి విధి విధానాలను వివరించి వారు పార్టీ కోసం అహర్నిశలు కట్టుబడి ఉండాలని సైనికుల వలె పనిచేసినప్పుడే పార్టీ అధి కారంలోకి వస్తుందని నియోజకవర్గ విభాగాలు అనేవి పార్టీకి పట్టుకొమ్మలని తెలియజేస్తూ విభాగాల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసిన భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు 18 విభాగాల అధ్యక్షులు రామకృష్ణ బోయి రమాదేవి, బోరబంగారెడ్డి, రాంబాబు డాలిమ్ దొర నమ్మి శ్రీను పిల్ల రాంబాబు, ఎం.రఘురామ్ రెడ్డి మరిపల్లి రాజేంద్రప్రసాద్ తాట్రాజ్ అప్పారావు దేవుళ్ళు కనకల అప్పలనాయుడు, వాసుపల్లి పోలమ్మ, గణేష్ రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వేములవలసలో ఉచిత వైద్య పరీక్షలు



**ఆనందపురం, నవంబర్ 7, (ప్రభాతవార్త**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సౌజన్యంతో మండలంలోని వేములవలస సచివాలయం వద్ద కుటుంబ వైద్యం పేరుతో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ప్రారంభించి మాట్లాడారు. అందరికీ ఆరోగ్యం ముఖ్యమనే ఉద్దేశ్యంతో శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో 150 మందికి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు జరిపి నమూనాలు సేకరించడం కూడా జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్తో పాటు పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ శైలజ, హెల్త్ సూపర్వైజర్ గోవిందరావు సూర్యకళ తదితరులు సహాయ సహకారాలు అందించారు.

## నత్త నడకగా పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం

### గడువు నాటికి 1064 దరఖాస్తులు



**ఆనందపురం, నవంబర్ 7, (ప్రభాతవార్త**

పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం నత్తనడకగా సాగింది. ఓటు నమోదు కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన చర్యలు చేపట్టకపోవడంతో ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఓటుకు హక్కు నమోదుకు ఆసక్తి చూపలేదు. ఏడవ తేదీ ఓటు నమోదుకు టైం ముగియడంతో ఓటు నమోదు మందకోడిగా సాగాయి. వీటి కోసం ప్రత్యేకమైన సిబ్బంది, కౌంటర్లు లేకపోవ డంతో సుదూరంలో ఉన్న ఉద్యోగస్తులు వ్యాపారస్తులు ఇంకా ఓటు నమోదు చేసుకోలేదంటూ చర్చినియాంసమౌతుంది. అధికారుల లెక్కల ప్రకారం 2016 లో మండలంలోని 676 మంది పట్టభద్రులు ఓట్లు నమోదు కాగా ప్రస్తుతం ఆఫ్లైన్లో 360 ఆన్లైన్లో 744 మొత్తంగా 1064 ఓటర్లు దరఖాస్తులు వచ్చినట్లు స్థానిక తహశీల్దార్ లోకవరపు రామారావు తెలిపారు. ఈ నెల 7తో గడువు ముగుస్తుందని ఎన్నికల అధికారి నిర్ణయం మేరకు తదుపరి ప్రకటన ఉంటుందని తెలిపారు.

## టీఎన్ఎస్ఎఫ్ భీమిలి నియోజకవర్గం అధ్యక్షునిగా కంటుబోతు సుమంత్ నియామకం



**పద్మనాభం నవంబర్ 7 (ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షునిగా పద్మనాభం మండలం పద్మనాభం గ్రామ వాస్తవ్యులైన కే సుమంత్ నాయుడును నియమిస్తూ నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సుమంత్ నాయుడు మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతను గుర్తెరిగి పదవికి వన్నె తెస్తానని చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో సుమంత్ నాయుడు నియోజకవర్గ ఇన్చార్జికి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ మాజీ జడ్పిటిసి కే దాము మాజీ ఎంపీపీ కే లీలావతి పద్మనాభం ఎంపిటీసీ కే లక్ష్మి సీనియర్ తెలుగుదేశం నాయకులు కే ఎర్నా యుడు సుమంత్ నాయుడు నియామకం పట్ల సంతోషాన్ని వ్యక్త పరిచారు.

## శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



**పద్మనాభం నవంబర్ 7 (ప్రభాతవార్త**

పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలో ఉన్న గోస్తని హైస్కూల్లో సోమవారం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న పలు పంచాయితీల నుండి కంటి రోగులు శిబిరానికి వచ్చి పరీక్షలు చేయగా 85 మంది రోగులలో 35 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని కంటి డా.డి శ్రీకాంత్ తెలిపారు. గోస్తని విద్యాపీట్ స్కూల్ సిబ్బంది హెడ్మాస్టర్ కే సూరిబాబు శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బంగార్రాజు కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటరమణ పాల్గొన్నారు.


## గిరిజన రైతులకు అవగాహన



**గూడెంకొత్తవీధి నవంబర్ 7 (ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలంలోని వంచుల, జెర్రెల, మొండిగడ్డ, గింజంగి, కొండపల్లి గ్రామాలలో గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేస్తున్న కాఫీ ధరలు గత సంవత్సరానికి కన్నా ఈ సంవత్సరం అధిక ధరలను పెట్టిందని కిలో ప్యాచ్మెంట్ ధర రూ.270, కిలో చెర్రీ కాపీ ధర రూ135, కిలో రోబోస్టా ధర రూ.60, కొనుగోలు చేస్తుందని గిరిజన సహకార సంస్థ మంచి ధరలు ఇస్తున్నందున రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా జిసిసికే సరుకులు విక్రయించాలని రైతులను గూడెంకొత్తవీధి జిసిసి మేనేజర్ మల్లేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు, హరిబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**మాధవధార, నవంబర్ 7 (ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరలక్ష్మి నరసింహ దేవస్థానంకి ఉప ఆలయమైన మాధవధారలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలయ ఆవరణలో రెండో కార్తీక సోమవారం సందర్భంగా పెద్ద ఎత్తున నగర నలమూలల నుంచి తరలివచ్చిన భక్తులు స్నానమాచరించి, అనంతరం శివునికి ఏక్వార అభిషేకాల్లో, పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస శర్మ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయా అధికారులు, సిబ్బందితో కలిసి ఏర్పాటుచేసిన కొలనులోని మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపారాధనను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సుమారు 1500 మంది అభిషేకంలోని, 2000 మంది దర్శనాలు చేసుకున్నట్లు శ్రీనివాస్ శర్మ తెలిపారు.

## పరహితమే పరమగురువుల మార్గం



**మాధవధార, నవంబర్ 7 (ప్రభాతవార్త**

పరహిత జీవనమే పరమగురువుల మార్గమని, సత్కర్మాచరణ వలన సమాజానికి శ్రేయస్సు సిద్ధిస్తుందని జగద్గురు పీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ ప్రబోధించారు. సోమవారం తాటిచెట్ల పాలెంలో గత మాస్టర్ ఈ.కే సంస్కృతి సదన్ ప్రాంగణంలో సత్సంకల్ప పర్వదినం సందర్భంగా నిర్వహించబడిన సభకు ఆయన అధ్యక్షత వహించారు. మాస్టర్ పార్వతీకుమార్ జన్మదినోత్సవాన్ని 1998 వ సంవత్సరం నుండి సత్సంకల్ప దినోత్సవంగా ప్రతి ఏటా సర్కిల్ ఆఫ్ గుడ్ విల్ అనే సంస్థ జరుపుతుందన్నారు. మాస్టర్ ఇ.కె, మాస్టర్ కె.పార్వతీకుమార్ వంటి మహనీయులు లోకహితం కోసం జీవించారన్నారు. వారి బోధనలు, విశ్వజనీయమని, వారి బోధలు భౌగోళికంగా ప్రాచుర్యాన్ని పొందాయన్నారు. దేశ, విదేశాలలో వేలాదిమంది సాధకులు వీరి ప్రభావం వలన యదార్థ జీవనాన్ని అలవరచుకున్నారని సత్యదేవ్ అన్నారు. సభలో సంస్థ కార్యదర్శి బి.ఆర్.కె.రాజు మాట్లాడుతూ సత్సంకల్పానికి, సమర్థతకు, దక్షతకు పార్వతీకుమార్ జీవితం సంకేతమన్నారు. సద్వినియోగమే యోగమని, దానికి తార్కాణమే మాస్టర్ ఇ.కె సదనంలో జరిగా సేవా కార్యక్రమా లే ప్రత్యక్ష నిదర్శనమని ఆయన వివరించారు. సర్కిల్ ఆఫ్ గుడ్ విల్ అనే సామాజిక సేవా సంస్థను 1986లో మాస్టర్ పార్వతీకుమార్ స్థాపించారని, తద్వారా వైద్య, విద్యారంగాల్లో విస్తృతం గా సేవలు జరుపుతున్నామని ఆయన చెప్పారు. సంస్థ డైరెక్టర్లు పప్పు రవి శంకర్ బి.ఉషా సుజన్, సంగీత జనకులం అధ్యక్షుడు ఇంద్రగంటి కాళీప్రసాద్, హోమియో సహాయకుడు ఎస్.వి.సత్యనారాయణ, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సి.హెచ్. శ్రీనివాస్ కూడా ప్రసంగించారు.

## దెబ్బతిన్న రహదారి పనులు చేపట్టేందుకు కృషి : ఎంపీడీవో కిరణ్ కుమార్



**ముంచంగిపుట్టు, నవంబర్ 7 (ప్రభాతవార్త**

మండలంలో గల కించాయిపుట్టు పంచాయితీ మర్రి పుట్టు ప్రధాన రహదారి మరమత్తు పనులు చేపట్టేం దుకు తనవంతు కృషి చేస్తానని ఎంపీడీవో కిరణ్ కుమార్ అన్నారు. ఇటీవల ఆ గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించిన టీడీపీ నేతలు దెబ్బతిన్న ప్రధాన రహదారి మరమత్తు పనులు చేపట్టాలని కోరుతూ ఎంపీడీవోకి వినతిపత్రం అందించారు. దీంతో స్పందించిన ఆయన దెబ్బతిన్న రహదారిని సోమవారం పరిశీలించారు. త్వరలో వాటి మరమత్తు పనులు జరిగే విధంగా చూస్తానని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు కె.బలరాం, సర్పంచ్ వి.లక్ష్మణ్లు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ బిజెపి

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు

**పాడేరు, నవంబర్7, (ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ మాధవ్ తండ్రి పీవీ చలపతిరావు ఎమ్మెల్సీగా ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు. ఉత్తరాంధ్ర సమస్యలను మూడు జిల్లాలు తెలిసిన వ్యక్తులుగా అపారమైన అనుభవం ఉంది అనేక సమస్యలు అసెంబ్లీలో తీసుకుని వెళ్లి కేంద్ర దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేశారు గతలో కమ్యూనిస్టులు ఎమ్మెల్సీ చేసినప్పుడు కూడా ఎటువంటి అభివృద్ధిలో పాలుపంచుకోలేదని కేవలం బిజెపి మాత్రమే ఉత్తరాంధ్ర సమస్యల మీద పనిచేస్తుందని ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సమస్యల పరిష్కారం కోసం ఉత్తరాంధ్ర ఉన్న గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున దూర దృష్టితో పని చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ ఉత్తరాంధ్రలో ఎమ్మెల్సీ నియోజకవర్గంలో పట్టభద్రుల్లో నియోజవర్గంలో బిజెపి విజయం ఖాయమన్నారు. నవంబర్ ఏడో తారీఖు చివరి తేదీగా ఐదు గంటల్లోపు ఓటు నమోదు పత్రాలను మండల ఆఫీసులో నమోదు అధికారి దగ్గర దరఖాస్తు చేసుకోన్న పట్టాదారులదరికి ధన్యవాదాలు బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు.

## గర్భిణులు, బాలింతలకు ఇంటికే పౌష్టికాహారం : కలెక్టర్



**పాడేరు, నవంబర్ 7, (ప్రభాతవార్త**

అంగన్వాడి కేంద్రాలకు రాలేకపోయిన గర్భిణులు, బాలింతలకు వారి ఇంటికే పౌష్టికాహారం పంపించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు నియోజకవర్గం పరిధిలోని ఐసిడిఎస్ అధికా రులు, మహిళా పోలీసులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సచివాలయాలలో మహిళా పోలీస్ పాత్ర చాలా ముఖ్యమైనదని, అంగన్వాడీ సూపెర్వైజర్లు, ఆయాలు, హేల్పర్లకు సహకరించాలని సూచించారు. బరువు, ఎత్తు తక్కువున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాల న్నారు. ఆరు నెలల నుండి 36 నెలల పిల్లలకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్త హీనతతో బాధ పడుతున్న వారిని, హై రిస్క్ గర్భినీలను గుర్తించి వారికి సరైన అవగాహన కల్పించాలని, క్రమం తప్పకుండా వారిని ట్రాక్ చేయాలని, వారి భర్తలతో మాట్లాడి పౌష్టికాహారం తీసుకోనేల చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఐసిడిఎస్ పథక సంచాల కులు సూర్యలక్ష్మి మాట్లాడుతూ, ఎక్కడా లేని విధంగా కలెక్టర్ చొరవతో గర్భిణులు, బాలిం తలకు పౌష్టికా హారం ఇంటికే పంపించే ఏర్పాటు జరిగినందున, సూపర్వైజర్లు అంగన్వాడి కార్య కర్తలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాడేరు నియోజక వర్గం పరిధిలోని పాడేరు, జికె వీధి, కొయ్యూరు, జి.మాడుగుల, చింతపల్లి మండలాల ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, ఆయా మండ లాల మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్గా శ్రీనివాస్



**మాడుగుల నవంబర్ 7 (ప్రభాతవార్త**

వాసవి క్లబ్ అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా మాడుగులకు చెందిన శ్రీనాథ శ్రీనివాసరావు నియమకం అయ్యారు. ఇప్పటివరకు వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్గా ఉన్న ఈయన సేవలను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో సేవలు వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో బాధ్యతలు పెంచినట్టు జిల్లా గవర్నర్ ఎస్ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఉత్తమ సేవలకు గానూ శ్రీనివాస్కు ప్రత్యేక అవార్డు అందించి సత్కరించామన్నారు. అంతర్జాతీయ వాసవి క్లబ్లో తన సేవలను గుర్తించి బాధ్యత మరింత పెంచుతూ అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన జిల్లా గవర్నర్కు, అంతర్జాతీయ అధ్యక్షులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## రహదారి పనులకు శంకుస్థాపన

**మాడుగుల నవంబరు 7 (ప్రభాతవార్త**

మాడుగుల మండలం కే జె పురం గ్రామం మల్లాల వారి కల్లాల నుంచి శ్రీపతి వారి కల్లాల వరకు రూ.3 లక్షలలతో సుమారు 400 మీటర్ల మేర గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎంపీపీ రామధర్మజ భూమి పూజ నిర్వహించారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే ఆయా కళల వారికి రహదారి సౌకర్యం కలగలేదని ఎంపిపి అన్నారు. గ్రామ సర్పంచ్ జామి రమణబాబు, ఆడారి కన్నారావు, మల్ల కన్నబాబు బొడ్డేడా అప్పారావు శ్రీపతి సత్తిబాబు, కల్లాల రైతులు పాల్గొన్నారు.

## ఎఎన్ఎం వరహాలమ్మ మృతికి ఉన్నతాధికారులు సంతాప సానుభూతి

**పాడేరు, నవంబర్7, (ప్రభాతవార్త**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మినుములూరు పరిధి లగిసపల్లి గ్రామ సచివాలయంలో ఏ.ఎన్.ఎం గా విధులు నిర్వహిస్తున్న వి.వరహాలమ్మ సోమవారం విధినిర్వహణలో ఉంటూ మృతి చెందటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె లీలాప్రసాద్ మృతురాలి నివాస గృహానికి చేరుకొని తన కుటుంబ సభ్యులకు పరామర్శించడం జరిగింది. తాను సర్వీసులో చేరిన నుండి సుదీర్ఘ కాలం మినుములూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉత్తమ సేవలు అందించడం జరిగింద తన ఆత్మకు శాంతి కలగాలని తన కుటుంబానికి శాఖాపరమైన రాయితీలను సకాలంలో అందునట్లు చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాష తన సానుభూతిని ప్రకటించారు. తనవెంట ప్రోగ్రామ్ అధికారి డా.టి.విశ్వేశ్వర రావు, పి.హెచ్.సి వైద్యాధికారి డా.వి ప్రవీణ్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి క్లబ్ డిస్కాన్

**మాడుగుల నవంబర్ 7 (ప్రభాతవార్త**



అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశం (డిస్కాన్) పూర్తిస్థాయిలో విజయవంతం అయిందని జిల్లా గవర్నర్ ఎస్ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు, పరిశీలకులు అయిన యాదా నాగేశ్వరరావు, ఎరుగుల రామకృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమం నిర్వహణలో పాలుపంచుకున్నారన్నారు. అలాగే గౌరవ అతిథు లుగా అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ సత్యవతి, ఎంవిఆర్ ట్రస్ట్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు, దాడి రత్నాకర్ తదితరులు హాజరై వాసవి క్లబ్ అందిస్తున్న సేవలను కొని యాడారని చెప్పారు. జిల్లా గవర్నర్ ఎస్ శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 1200 మంది 54 క్లబ్బుల నుంచి హాజరై ఏడాది కాలంలో ఆ క్లబ్లో చేసిన సేవా కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వివిధ క్లబ్బులకు వ్యక్తులకు ప్రత్యేక అవార్డులను అందజేశారు. మాడుగులకు చెందిన శ్రీకృష్ణ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వనజల్లు నిర్వహించిన కోలాటం, నవ దుర్గల నృత్య ప్రదర్శన సబికులను ఆకట్టుకోగా వారికి మెమొంటో బహుమతులు అందజేసి సత్కరించారు. అలాగే అల్లూరి జిల్లాకు చెందిన వాసవి క్లబ్ వారు నిర్వహించిన బేనర్ ప్రజెంటేషన్ లో అల్లూరి సీతారామరాజు వేషధారణ మహాత్మా గాంధీ వేషధారణలో వారు చేసిన ప్రదర్శనలో ఆకట్టుకున్నాయి.

## బడి బస్సు లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు

**యలమంచిలి, నవంబర్ 7 (ప్రభాతవార్త**



ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం యలమంచిలి నుండి దిమిలి వరకు ప్రత్యేక బడి బస్సు నడపాలంటూ అనకాపల్లి జిల్లా ఆర్టీసీ డిపో కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం రమణ మాట్లాడుతూ బడి బస్సు లేకపో వడం వల్ల దిమిలి గ్రామం నుండి పాఠశాలలకు, కళాశాలలకు వస్తున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, ప్రైవేటు వాహనాల్లో ప్రయాణిస్తూ అధిక చార్జీల మోత వలన అనేక మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. తక్షణమే విద్యార్థులకు యలమంచిలి నుండి దిమిలి వరకు ప్రత్యేక బడి బస్సులు వరకు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. అనకాపల్లి డిపో సిబ్బంది కూడా సానుకూలంగా స్పందించి త్వరలో ఈ సమస్యను పరిష్కారం చేస్తానని చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బి.బాబ్జి యలమంచిలి డివిజన్ కార్యదర్శి ఎం.బాలాజీ, ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీపీలో ఐక్యు చిత్ర ప్రమోషన్

**విశాఖపట్నం, నవంబర్ 7 (ప్రభాతవార్త**



కే.ఎల్.పీ మూవీస్ బ్యానర్లో నూతన నటి నటులతో పాటు ప్రముఖ నటులు సుమన్, సత్య ప్రకాష్ తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కీలక పాత్రలో నిర్మించిన ఐక్యు చిత్ర ప్రమోషన్ విశాఖలో ఎంవిపి కాలనీలో ఉన్న ఐఐఎం కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ చిత్ర నిర్మాత కాయగూరల లక్ష్మిపతి రాజు తనకు మంచి మిత్రులని ఈ చిత్రం కోసం ఎన్నో ప్రయాసలు ఓర్చుకుని పట్టుదలతో ఈ సినిమా తీశారని అన్నారు. నేటి యువత జీవిత శైలి ఆధారంగా నిర్మించిన చిత్రం ఐ.క్యు కొత్త నటులు, సీనియర్ నటులతో నిర్మించారని ఈ చిత్ర కథ ప్రతి ఒక్క యువత జీవితంలో జరిగే సంఘటనలు, పరిస్థితులు కనిపిస్తాయని తెలిపారు. ముఖ్యంగా నేటి యువత చదువుతో బాధ్యతతో మెలగాలని, తల్లిదండ్రులు మాట వినాలి ఇలా ఎన్నో అంశాలతో కూడిన ఈ చిత్రం ఖచ్చితంగా విజయం సాధిస్తుందని అన్నారు. చిత్ర నిర్మాత లక్ష్మిపతిరాజు మాట్లాడుతూ మా చిత్రం 60 రోజులు పాటు అనంతపురం, హైదబాద్లో షూటింగ్ పూర్తి చేసుకుం దని, ఈ నెల ఆఖరిలో చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హీరో సాయి చరణ్, హీరోయిన్స్ పల్లవి, ఝాన్సి, డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతివ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా రుద్రాభిషేకం

**విశాఖపట్నం, నవంబర్ 7 (ప్రభాతవార్త**



విశ్వలోక కళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ శివునికి ప్రత్యేకంగా దీపారాధన, రుద్రాభిషేకం నిర్వహించామని సూర్య ఉత్సవ కమిటీ సన్ గ్రీన్ ఈవెంట్ అధినేత శృతి తెలిపారు. నగరంలోని శ్రీ లక్ష్మి గణపతి సద్గురు సాయి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం రుద్రాభిషేకాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో చేశారు. ప్రత్యేక పూజలు రుద్రాభిషేకంతో ఆలయ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా సన్ గ్రీన్ ఈవెంట్ అధినేత శృతి, ఆలయ అర్చకులు బాబా శర్మలు మీడియాతో మాట్లాడారు. విశ్వశాంతి, ప్రజలందరికీ సంక్షేమాన్ని ఆశిస్తూ ఆ త్రినేత్రుడికి పూజలు చేశామని తెలిపారు. శివుడిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే భక్తుల కోర్కెలను తీరుస్తాడని అన్నారు. ముక్కంటికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో రెండో సోమవారం రుద్రాభి షేకం నిర్వహించడం వలన ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. ఆ శివపార్వ తుల అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆ పరమేశ్వరుడిని ప్రార్థించానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నూకరాజు, సభ్యులు అప్పారావు, శివశంకర్, మణికుమార్, రవి, సూర్య ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరి పైరును ఆశిస్తున్న సుడి దోమ

**మాడుగుల నవంబర్ 7 (ప్రభాతవార్త**

వారి పేరును సుడిదోమ ఆశిస్తున్నందున ముందు జాగ్రత్త జరిగా రైతులందరూ తగు నివారణ చర్యలు చేపట్టాలని చిటికెడు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రైతులకు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం వరి పంటలను పరిశీలించిన ఆయన దోమపోటు లక్షణాలను వివరిస్తూ ఈ పురుగు గోధుమ రంగు వరి దుబ్బుల అడుగున ఆశించి రసం పీల్చుట వలన మొక్కలు వడలి సుడులు సుడులుగా ఎండిపోతాయన్నారు. ఈ సందర్భంగా నివారణ చర్యలు వివరిస్తూ,సుడిదోమ ప్రారంభ దశలో ఎస్ఫెట్ 300 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలని మధ్యస్థ దశలో ఉంటే ఎస్ఫెట్ 300 గ్రాములతో పాటు బుప్రోఫిజన్ 330 గ్రాములు ఒక మిల్లీమీటర్ ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు. అలాగే దోమపోటు తీవ్రత అధికంగా ఉంటే ఎస్ఫెట్ 300 గ్రాములతో పాటు, పేమెట్రిజెన్ 120 గ్రాములు కలిపి ఒక ఎకరానికి పిచికారీ చేసే ముందు పొలంలో నీటిని తీసివేసి ఒకటి లేదా రెండు రోజులు పూర్తిగా ఆరగట్టాలన్నారు. ఉదయం 10గం లోపు లేదా మధ్యాహ్నం 3గం తరువాత మందులు పిచికారీ చేయాలనీ సూచిస్తున్నారు. వరి దుబ్బులు మొదలు భాగం బాగా తడిచేటట్టు మందును పిచికారీ చేయాలనీ, పైన చెప్పిన జాగ్రత్తలు తీసుకున్నప్పుడు మాత్రమే సుడిదోమ ఉధృతిని అరికట్టగలమన్నారు.

# గిరిజనులంటే ప్రభుత్వానికి చిన్నచూపు

**– వైకాపా ప్రభుత్వ పాలన అస్తవ్యస్తం సమస్యల పరిష్కారించాలని నిరసన**

**– తెదేపా బాధ్యులు జయక్రిష్ణ**



**సీతంపేట,నవంబర్ 7 ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వానికి గిరిజనులంటే చిన్నచూపని పాలకొండ నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ విమర్శించారు. మన్యం ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించాలని కోరుతు నియోజకవర్గ బాధ్యులు జయక్రిష్ణ ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కారం కోరుతు ఐటిడిఎ ఏపీవో రోస్‌రెడ్డికి వినతిపత్రం అందజేసారు.అనంతరం ఆయన మాట్లాడుతు బోయ,వాల్మీకి,బెంతు ఒరియా,మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో కలపాలని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆనంద్ శామ్యూల్ నేతృత్వంలో ఏకసభ్య కమిటీని నియమించిందన్నారు. జీవో నెం.52ను విడుదల చేసింది.దీనిని వ్యతిరేకిస్తూ వెనువెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు.సవర భాషా వాలంటీర్‌లను తక్షణమే రెన్యువల్ చేయాలని, జీవో నెం.3 షెడ్యూల్డ్ ప్రాంతంలో తిరిగి పునరుద్దరించాలని,ఐటిడిఎలో ప్రత్యేక డిఎస్సీని నిర్వహించాలని,నాన్‌షెడ్యూల్డ్ గ్రామాలను షెడ్యూల్డ్ ఏరియాలో కలపాలని,ప్రతిభా పాఠశాలలను గిరిజనుల కోసం పునరుద్దరించాలని,ట్రైకార్ రుణాలను గిరిజనులకు ఇవ్వాలని, రహదారి సౌకర్యాలు లేని గ్రామాలకు రహదారులు,మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలను అర్హులైన వారందనికి ఇవ్వాలన్నారు.గిరిజన ప్రాంతాల్లో ఇన్ని సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని,వీటికి శాశ్వత పరిష్కారం ప్రభుత్వం చూపాలని డిమాండ్ చేసారు.ఈ ర్యాలీలో తెదేపా నాయకులు కర్నేన అప్పలనాయుడు, సవరతోట మొఖలింగం,ఎస్టీసెల్ కార్యదర్శి బిడ్డిక చందర్రావు,సర్పంచ్ నీలయ్య, సొడంగ, మురళీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలకు స్టేషనరీ,
# కంప్యూటర్ల సదుపాయం కల్పించండి

**– సబ్‌కలెక్టర్‌ను వినతించిన సచివాలయాల సిబ్బంది**



**పాలకొండ, నవంబర్ 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసినతరువాత జాబ్‌చార్ట్ ప్రకారం సేవలందిస్తున్న సచివాలయాలకు స్టేషనరీ, కంప్యూటర్ల సదుపాయం కల్పించాలని సచివాలయాల అడ్మిన్, విఆర్‌ఒలు, ఇతర సిబ్బంది పాలకొండ సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్‌కు వినతించారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు. భూముల సర్వే, ఇండ్ల స్థలాల ఇకెవైసి, ఇక్రాప్ జాయింట్ అజమాయిషీ, ధ్రువీకరణ పత్రాలు, సవిల్ సప్లయ్స్, స్పందన పిటిషన్లు, సిసిఆర్‌సి కార్డులు, పట్టాధార్ ఆధార్ నమోదు తదితర సేవలను నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందన్నారు. ఉన్న రెండు కంప్యూటర్లలో పూర్తిగా ఒకటి అడ్మిన్‌కు సరిపోతుందని, ఒక్క కంప్యూటర్‌తో విధులు నిర్వహించడం కష్ట సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా విఆర్‌ఒలు రెవెన్యూ రికార్డుల కంప్యూటరీకరణకు ప్రైవేటు నెట్‌సెంటర్లకు వెల్లాల్సి వస్తుందని, సచివాలయాల్లో కంప్యూటర్, ఇతర స్టేషనరీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకువెల్లి సమస్య పరిష్కరిస్తానని సబ్‌కలెక్టర్ కమర్ తెలిపారు. వినతించిన వారిలో విఆర్‌ఒలు బలివాడ శ్రీనివాసరావు, బంకిరాజ, కోట శ్రీనివాసరావు, ధనలక్ష్మి సచివాలయాల సిబ్బంది ఉన్నారు.

# గిరిజనుల జాబితాలో ఇతరులు వద్దు




**మందస, నవంబర్ 7 ప్రభాతవార్త :** బోయ, వాల్మీకి, నకిలీ బెంతూ ఒరియాలు, మత్స్యకారులను గిరిజన జాబితాలో చేర్చరాదని వినతిపత్రాన్ని తహశీల్దార్ పాపారావు, మండల అభివృద్ధి అధికారి తిరుమలరావుకి మందస మండల గిరిజన సంఘం అందించడం జరిగింది. గిరిజన జాబితాలో ఇతర కులాలను చేర్చితే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు జగన్, ప్రధాన కార్యదర్శి చంద్రరావు, జెడ్పీటిసి ప్రతినిధి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు దొంబురు, సభ్యులు నీలకంఠం,సర్పంచ్ ప్రతినిధి రాము పాల్గొన్నారు.

# హరహర మహాదేవ శంభోశంకరా!



**సంతబొమ్మాళి, నవంబర్ 7 ప్రభాతవార్త** కార్తీకమాసం రెండవ సోమవారం పౌర్ణమి పర్వదినం సందర్భంగా భక్తులు శివాలయాల్లో వేకువజాము నుంచే పరమేశ్వరుని దర్శనం కోసం లైన్‌లో క్యూట్టి బారులు తీరారు. నౌపడ ఉమా రామలింగేశ్వరాలయం వద్ద, బోరుభద్ర విశ్వేశ్వరాలయం వద్ద, సంతబొమ్మాళి శ్రీఉమా పాలేశ్వరాలయం వద్ద, భావనపాడు అగస్తా ఈశ్వరుని ఆలయం వద్ద, గోపాలపురం ఉమా రుద్ర శివాలయాల వద్ద స్వామి వారికి విశేష పూజలు, పంచామృత అభిషేకాలు, మహారుద్ర అభిషేకాలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి విశేషంగా భస్మాభిషేకం, బిల్వాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించి విశేషంగా అలంకరించి పూజించి తరించారు. ఆలయాల వద్ద మహా దీపారాధన, విశేష దీపారాధన 365 వత్తులుకట్ట దీపారాధన నిర్వహించి భక్తులు తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. సాయంత్రం సాయం సంధ్యా సమయంలో శివాలయాల్లో సామూహిక సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించి, పలు సాంస్కృతిక సత్సంగ కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేషంగా శివాలయాల్లో జ్వాలాతోరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నౌపడ శ్రీలక్ష్మి గణపతి ఆలయం పీఠం వద్ద పీఠాధిపతి నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో జ్వాలతోరణం కుర్రాడికి నక్షత్రం దీపాలు, మహాహారతులు, గణపతి హోమాలు నిర్వహించి భక్తులకు కార్తీకమాస విశేషం, వైశ్యము గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించి తరించారు.

# 260 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు




**సంతబొమ్మాళి, నవంబర్ 7 ప్రభాతవార్త :** జాతీయ అంధత్వ, దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో సంతబొమ్మాళి మండలం ఆకాశలక్కవరం, యామలపేట ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం 260 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ కోదండరావు తెలిపారు. ఈ శిబిరంలో ఆప్తాల్మిక్ అధికారి ఎంఆర్‌కె దాస్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపం ఉన్న 8 మందిని గుర్తించి ఉచిత కళ్లద్దాలను టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి రిఫర్ చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.రమేష్, పి.హిమగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్మోగిన శివనామస్మరణ

**గార, నవంబర్ 7 ప్రభాతవార్త :** కార్తీకం రెండవ సోమవారం పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు కిటకిటలాడాయి. గార, బూరవల్లి, శ్రీకూర్మం, లంకపేట, శిమ్మపేట, అంపోలు, సతివాడ, శాలిహుండం దేవాలయాలకు వేకువజాము నుంచి భక్తులు శివున్ని దర్శించుకున్నారు. కొన్ని చోట్ల రుద్రాభిషేకం, మరికొన్ని చోట్ల మహారుద్రాభిషేకాలు జరిపించారు. ఆ తర్వాత స్వామి వారి ఉత్సవమూర్తులను తిరువీధిగా ఊరేగింపు చేశారు. అలాగే కార్తీక పూర్ణిమ సందర్భంగా కేదారీశ్వర నోములు చేశారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు



**ఇచ్ఛాపురం, నవంబర్ 7 ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. వాస్తవానికి పౌర్ణమి మంగళ వారం కాగా చంద్ర గ్రహణం కావడంతో ముందస్తుగా సోమవారం పౌర్ణమి పూజలు నిర్వహించారు. బాహుదానదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి శివాలయాల్లో పూజలు నిర్వహించారు. స్థానిక నీలకంఠేశ్వర ఆలయంలో స్వామివారి తిరువీధి జరిగింది. అరటి బోదెలతో పడవలను చేసి నదిలో విడిచి పెట్టారు. ఇసుక తిన్నెలతో సైకత విగ్రహం చేసి పూజలు జరిపారు.

# హరహర మహాదేవ శంభో శంకర!



**జలుమూరు, నవంబర్ 7 ప్రభాతవార్త :** కార్తీకమాసం రెండవ సోమవారం శైవ క్షేత్రాల్లో కార్తీక శోభ ఉట్టి పడింది. దక్షిణ కాశీగా పేరొందిన శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయంలో రెండవ సోమవారం కార్తీక మాసం సందర్భంగా భక్తులు తండోప తండాలుగా వేకువ జాము నుండే హరహర మహాదేవ శంభో శంకర శివనామస్మరణతో శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయం భక్తులతో హోరెత్తింది. గ్రంథాలయ చైర్మన్ సువర్ణ దంపతులు, ఎంపిపి వాన గోపి, జెడ్పీటిసి దంపతులు మెండ విజయశాంతి రాంబాబు స్వామికి పూజలు చేశారు. పురోహితులు వారి గోత్రనామాలు చదివి పసుపు, కుంకుమ, పూలతో పూజలు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇఒ ప్రభాకర రావు చర్యలు తీసుకున్నారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాదం, నారాయణసేవ, త్రాగునీటి ప్యాకెట్లు అందించారు. జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలు నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి వారి మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ దంపతులు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, బుక్కా లక్ష్మణరావు, ప్రత్యేక సలహాదారు పైడి విఠల్‌రావు స్వామిని దర్శించుకున్నారు. నరసన్నపేట సిఐ డి.రాము, స్థానిక ఎస్సై పారినాయుడు, 26 మంది పోలీస్ యంత్రాంగంతో పటిష్ట చర్యలు తీసుకున్నారు. అదే విధంగా ఆలయ పాలక మండలి చైర్మన్ పంచిరెడ్డి లింగమూర్తి, వైస్ చైర్మన్ లాడి రమేష్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ తమ్మన్నగారి సతీష్, ఎంపిటిసి కరుకోల హరిప్రసాద్, పురోహితులు పెద్దలింగన్న, నాయుడు గారి రాజశేఖర్, పిఎసిఎస్ డైరెక్టర్ రమణమూర్తి ఆధ్వర్యంలో స్వామి పూజలు జరిగాయి.

# సెకండ్ సెమిస్టర్ పుస్తకాలు పంపిణీకి సిద్ధం

**– ఎంఇఓ పత్రి కృష్ణమూర్తి**



**వీరఘట్టం, నవంబర్ 7 ప్రభాతవార్త :** ఒకటి నుంచి ఎనిమిదవ తరగతి వరకు రెండవ సెమిస్టర్‌కు సంబంధించిన ఎన్‌టి పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాశాఖాధికారి పత్రి కృష్ణమూర్తి సోమవారం విలేకరులకు తెలిపారు. 7192 టెక్స్ట్ బుక్స్ వచ్చాయని, వీటితో 23గా పుస్తకాలను ప్రైవేటు పాఠశాలలకు సేల్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని 62 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 4863 మంది విద్యార్థులకు ఈ పాఠ్యపుస్తకాలను అందజేస్తామన్నారు. అలాగే 9 ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 1600 మంది విద్యార్థులకు వీటిని అందజేయనున్నామన్నారు. మొత్తం మండలంలో 6463 మంది విద్యార్థులకు ఈ పుస్తకాలను సరఫరా చేస్తామన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసామన్నారు. ఈ పుస్తకాలను వినియోగించుకుని విద్యార్థులకు మంచి తర్ఫీదునివ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# ఉచిత న్యాయసహాయంపై అవగాహన



**కోటబొమ్మాళి, నవంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని కొత్తపేట గ్రామంలో ఆటోస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లుకు, ప్రజలకు ఉచిత న్యాయ సహాయం గూర్చి ఎజిపి ఎస్.తిరుపతి, ప్యానెల్ న్యాయవాది ఎండ వెంకటరావులు అవగాహన కల్పించి కరపత్రాలు అందజేశారు. భవన నిర్మాణ మరియు అసంఘటిత కార్మికులకుగల వివిధ ప్రభుత్వ పథకాలు బీమా అవకాశాలపై కరపత్రాలు అందజేశారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పాన్ ఇండియా రెండవ విడత కార్యక్రమాలను నిర్వహించాలని జాతీయ, రాష్ట్ర జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాలపై ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి మరియు అధ్యక్షుడు మండల న్యాయసేవా సంఘం సి.హరిప్రియ కోటబొమ్మాళి వారి సూచనలపై ఈ కార్యక్రమాలు చేపట్టారు. అలాగే బాపన్నపేట, హరిశ్చంద్రపురం గ్రామాల్లో ఇంటింటికి న్యాయసేవలు కార్యక్రమాన్ని సీనియర్ న్యాయవాది యు.తిరుమలరావు వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్ బి.బాలకృష్ణ కూడా పాల్గొన్నారు.

# విద్యార్థులను పరామర్శించిన పేడాడ రామ్మోహన్



**ఆమదాలవలస, నవంబర్ 7 ప్రభాతవార్త :** ఎచ్చెర్ల ట్రిబుల్ ఐటి కాలేజీలో ఫుడ్ పాయిజన్ జరిగి సుమారు 200 మంది విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. విద్యార్థులను స్థానిక రిమ్స్ హాస్పిటలక్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక జనసేన జిల్లా నాయకులు పేడాడ రామ్మోహన్‌రావు హాస్పిటల్‌కి చేరుకుని అనారోగ్యం పాలైన విద్యార్థులను పరామర్శించారు. అనంతరం సంఘటనకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యులను విద్యార్థులకు నాణ్యమైన చికిత్సను అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఫుడ్‌పాయిజన్ జరిగిందని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సూచించారు.

# ఆర్యవైశ్య సేవా సంఘం విరాళం



**రాజాం, నవంబర్ 7 ప్రభాతవార్త :** పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తున్న రాజాం ఆర్య వైశ్య సేవా సంఘం సభ్యులు తాజాగా మృత దేహాల తరలింపునకు అవసరమైన రెండు ఫ్రీజర్లను సమకూర్చారు. గతంలో ఉన్న ఫ్రీజర్లు మరమ్మతుకు గురవ్వడంతో మృతదేహాల తరలింపులో ఇబ్బంది పడినట్లు ప్రతినిధులు కొత్త సాయి దృష్టికి రావడంతో ప్రశాంత్‌కుమార్, శ్రీమకుర్తి ప్రసాద రావు కొత్త ఆలోచన చేసి కొత్తవి సమకూర్చినట్లు మధు, అప్పలరాజు, శ్రీమకుర్తి నరసయ్య, ప్రతినిధులు తెలిపారు. వీటిని మేదరవీధి వద్ద ఉన్న స్వర్గదామం వద్ద వినియోగానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# అండర్ 17లో సత్తా చాటిన విద్యార్థులు



**రేగిడి, నవంబర్ 7 ప్రభాతవార్త :** శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో జరిగిన అండర్ 17 బాలికల స్విమ్మింగ్ పోటీలలో జిల్లాస్థాయిలో రేగిడి మండలం అంబాడ వెంకటాపురం ఎంపియుపి పాఠశాలలో చదువుతున్న పనస తనుజ ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. అలాగే అండర్ 14 బాలికల స్విమ్మింగ్ పోటీల్లో తాతపూడి రాజేశ్వరి ప్రథమస్థానం, బాలుర విభాగంలో వంజరాపు రాజు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్‌విజిఎన్ మురళీకృష్ణ, పీడీ సంతోషిమాత గ్రామసర్పంచ్ చుక్కా వెంకటనాయుడు, మండల విద్యాశాఖ అధికారి ఎం.వరప్రసాదరావు అభినందనలు తెలిపారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years
మంగళవారం, 08 నవంబర్ 2022

# ఆవు చేలో మేస్తే.. దూడ గట్టున మేస్తుందా?



**మందస (ప్రభాత వార్త) :** ఆవు చేలో మేస్తే, దూడ గట్టున మేస్తుందా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి బాబాయ్‌ని చంపిస్తే.. వైసీపీ నేతలు పట్టపగలు నడివీధిలో మహిళల్ని సజీవ సమాధి చేసే ప్రయత్నాలు చేశారన్నారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం హరిపురంలో తమ ఇంటి స్థలం కబ్జా కాకుండా కొ్ట్ర దాలమ్మ, మజ్జి సావిత్రి అడ్డుపడ్డారన్నారు. అయితే వైసీపీ నేతలైన కొ్ట్ర రామారావు, ఆనందరావు, ప్రకాష్‌రావులు ట్రాక్టర్‌తో గ్రావెల్‌ని మహిళలపై వేయించి చంపాలని చూడడం దారుణమన్నారు. తమని కాపాడాలని మహిళలు రోధిస్తుంటే... చావండి అంటూ పైశాచికత్వం ప్రదర్శించడం జగన్మోహన్‌రెడ్డి జంగిల్‌రాజ్‌కి నిదర్శనమన్నారు. దాయాదులైన మహిళల పట్ల పశువుల కంటే ఘరంగా ప్రవర్తించిన వైసీపీ నేతలు పశువుల మంత్రి అనుచరులు కావడంతో పోలీసులు ఈ దాష్టీకంపై స్పందించడం లేదన్నారు.

# యోగాతో మానసిక వికాసం



**టెక్కలి, నవంబర్ 7 ప్రభాతవార్త :** యోగా శిక్షణా తరగతులతో విద్యార్థుల్లో మానసిక వికాసం కలుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్ శ్రీనివాసరావు చెప్పారు. ఐతమ్ రెండో ఏడాది ఐటి, ఎఐఎంఎల్ విద్యార్థులకు వారం రోజుల పాటు నిర్వహించే యోగా తరగతులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలని యోగాచార్యుడు గేదెల చంద్రశేఖర్ చెప్పిన యోగా ప్రాథమిక సూత్రాలను పాటిస్తూ ప్రతినిత్యం సాధన చేయాలని కోరారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగే ఈ తరగతుల్లో పిఓ డాక్టర్ బి.బలరాం, విభాగాల కోఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్వాసిత కుటుంబాలకు
# అదనపు పరిహారం అందేలా చర్యలు చేపట్టాలి



**కొత్తూరు, నవంబర్ 7 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం ఓంద్రుజోల సచివాలయ పరిధిలో సోమవారం జరిగిన ప్రత్యేక డివిజన్ స్థాయి స్పందనలో స్థానిక వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు వంశధార నిర్వాసితుల అదనపు పరిహారం గురించి టెక్కలి సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ప్రభుత్వం నుంచి నిర్వాసితులకు అదనపు పరిహారం చాలా మందికి అందినా ఇంకా కొంత మందికి పరిహారం అందలేదని ఆయన తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న మెట్టూరు బిట్ 1లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం మరియు మండల కేంద్రమైన కొత్తూరులో మేజర్ చెక్‌డ్యాం తదితర అంశాలను ఆయన సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయా సమస్యలకు సంబంధించి వినతిపత్రాలను ఆయన టెక్కలి సబ్‌కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి తులసీ వరప్రసాదరావు వెంట మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్, మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాకల శంకరరావు, టోంపల గోపి ఉన్నారు.

## భూవివాదంలో తహశీల్దార్ తీరుపై
# సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలి



**కొత్తూరు, నవంబర్ 7 ప్రభాతవార్త :** భూతగాదాలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి భారీగా ముడుపులు తీసుకుని దళిత కుటుంబాలకు అన్యాయం చేసిన కొత్తూరు తహశీల్దార్ పి.బాలపై చర్యలు తీసుకోవాలని టెక్కలి సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. కొత్తూరు మండలం ఓంద్రుజోల సచివాలయ పరిధిలో జరిగిన డివిజనల్ స్థాయి స్పందన కార్యక్రమంలో నేరడి రెవెన్యూ 346-1లో గల 96 సెంట్లు భూమి వంశ పారంపర్యంగా మెట్టూరుకు చెందిన దళిత కుటుంబాలకు చెందినదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు దళిత కుటుంబాలు తెలిపాయి. ఇదే విషయమై గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి ఫిర్యాదు చేయగా వెంటనే సంబంధిత ఆర్డీఓకు కలెక్టర్ ఎండార్స్ చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. అనంతరం ఆర్డీఓ, కొత్తూరు తహశీల్దార్‌కు సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇదే విషయమై తహశీల్దార్ పి.బాల రెవెన్యూ అలధికారులు దర్యాప్తు జరిపి అన్ని 6 వాటాల ప్రాప్తికి ఉన్నాయని టెక్కలి ఆర్డీఓకు నివేదిక సమర్పించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తహశీల్దార్ నివేదిక ఆధారంగా ఆర్డీఓ 6 వాటాల ప్రాప్తికి ఈ పట్టాదారు పాసుపుస్తకాలు 1బి అడంగల్ ఆర్డర్ కూడా మంజూరు చేసినట్లు దళిత కుటుంబాలు ఫిర్యాదులో తెలిపాయి. అయినప్పటికీ తహశీల్దార్ పి.బాలపై అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారికి సహకరిస్తూ భారీగా ముడుపులు తీసుకుని దళిత కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ భూమి ఎవరికీ అమ్మకం జరపలేదని తెలిపారు. అయితేకొత్తూరు తహశీల్దార్ రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి తప్పుడు నివేదికలు ఇస్తున్నారన్నారు. ఈ తహశీల్దార్ మాకు అన్యాయం చేస్తున్నారని కావున తహశీల్దార్ తీరుపై సమగ్రమైన దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. ఫిర్యాదుదారుల ఫిర్యాదు మేరకు ఇదే విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి చర్యలుచేపడతామని సబ్ కలెక్టర్ దళిత కుటుంబాలకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. సబ్ కలెక్టర్‌ని కలిసిన వారిలో అలికాన వరలక్ష్మి, దుక్క జోగమ్మ, గుంట మిన్నారావు, దుక్క తులసమ్మ తదితరులు ఉన్నారు.



# ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ

**సంతబొమ్మాళి, నవంబర్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రం సచివాలయంలను ఎంపిడిఓ ఉమాసుందరి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా హాజరు, మూమెంట్ రిజిస్టర్‌లను పరిశీలించి ఎంపిడిఓ పెండింగ్‌లో ఉన్న ఓటిఎస్‌ను చెల్లించాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. జగనన్న గృహాలు నిర్మాణాలు జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి అక్రమాలు మూలాలతో పెకిలిస్తాం



**పాచిపెంట, నవంబర్ 7 ప్రభాతవార్త :** గంజాయి అక్రమ రవాణా మూలాలను కూకటివేళ్ళతో పెకిలిస్తామని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని సరిహద్దు చెక్ పోస్టులో నిఘా పెంచుతామని, సులువైన సంపాదన కోసం అక్రమ మారాన్ని ఎంచుకుని యువత భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని సాలూరు సిఐ ఎస్.ధనుంజయరావు అన్నారు. సోమవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్లఓ ఎస్.ఐ ఎం.వి.రమణ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం ఒడిసా రాష్ట్రం దమన్‌జోడి నుంచి విశాఖపట్నం ఒడిసా బస్సులో వెళుతున్న చందన కుమారు రౌతు (22) బ్యాగ్‌లో సుమారు 25 కిలోలు గంజాయి పట్టుబడిందని ఆయన తెలిపారు. అందిన సమాచారం మేరకు పాచిపెంట మండలం పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీలు చేపట్టామని తెలిపారు. పట్టుబడిన యువకుడు మతాళి పుట్ గ్రామవాసి అని తెలిపారు. పట్టుబడిన యువకుడు విశాఖపట్నంలో అడ్రస్ తెలియన వ్యక్తితో సంబందాలు ఏర్పరుచకుని వాళ్లు సరేఉకు అందించమని చెప్పిన దగ్గర ఈ గంజాయిని అందిస్తున్నామని ఈ యువకుడు చెప్పిన వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేసుకున్నారు. ఇందులో ముఖ్యమైన విషయం ఏమిటంటీ వీళ్ల దగ్గర కొనుగోలు చేసిన వ్యక్తులను పట్టుకునే ప్రయత్నంలో పోలీసులు శాఖ చర్యలు చేపడుతుందని తెలిపారు. మరో విషయం ఏమిటంటే గంజాయితో పట్టుబడిన వ్యక్తులకు సాధారణంగా బెయిల్ రాదని ఆయన తెలిపారు. మన్యజం జిల్లా ఏర్పడిన తరువాత పాచిపెంట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆరు గంజాయి కేసులు నమోదు చేశామని, 277 కిలోలు గంజాయి స్వాదీనం చేసుకున్నా మని తెలిపారు. 13 మంది వ్యక్తులను అరెస్టు చేశామని తెలిపార. 1 బొలోరో వాహనం సీజ్ చేశామని చెప్పారు. ఇక నాటు సారా కేసులు విషయంలో 23 కేసులు నమోదు చేశామని, 1900 లీటర్లు నాటు సారా సీజ్ చేశామని, 26 మంది ముద్యాయిలను అరెస్టు చేశామని, పది వాహనాలను సీజ చేశామని తెలిపారు. సారా కేసుల్లో సహకరించిన వారిపై 108పై బైండోవర్ కేసులు పెట్టామని తెలిపారు. విలాసాలకు అలవాటు పడి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసుల్లో యువత భవిష్యత్ నాశనం చేసుకుంటుందని ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు పి.కోన వలస చెక్‌పోస్టు వద్ద 24గంటలు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇకపై నిఘా పెంచుతామని తెలిపారు. చట్టాలు కఠిన తరం చేస్తున్నామని, ఒక వ్యక్తికి పూచీకత్తులు ఇవ్వడానికి రెండు లక్షల రూపాయలు బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. ఇకనైనా యువత మేల్కొని మాదక ద్రవ్యాలు అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా యువతను కోరారు. పాచిపెంట ఎస్.ఐ రమణ చురుకుఆ పనిచేస్తూ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ జిల్లా అధికారులు మన్ననలను పొందారని సాలూరు సిఐ కొనియాడారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు!



**బొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని పలు శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం రెండు సోమవారం కావడంతో ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు. శివున్ని దర్శించు కుని మొక్కలను తీర్చికున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు శివనామస్మరణతో శివాలయాలు మారుమోగాయి. బొండపల్లి, గెద్దపేటలోగల భ్రమారబికా మల్లికార్జున దేవాలయాలు, ఎం.కొత్తవలస, గొట్లాం, నెలివాడ, దేవుపల్లి గ్రామాల్లో గల శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గెద్దపేట, బొండపల్లిలో గల మాదవ లింగేశ్వర దేవాలయంలో ఎంపిపి చల్లచలంనాయుడు తదితరులు దర్శించుకున్నారు.

## సారా కేసుల్లో పట్టుబడిన వాహనాలు వేలం



**సాలూరు, నవంబర్ 7 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా స్పెషల్ బ్యూరో ఇన్ఫోర్స్మెంట్ బ్యూరో డైరెక్టర్, అడిషనల్ సూపరిటెండెంట్ పోలీస ఆదేశాల మేరకు సారా కేసుల్లో పట్టు బడిన ద్విచక్ర వాహనాలు వేలం వేదయం జరుగుతుందని సిఐ ఈశ్వరరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన చెప్పిన వివరాల ప్రకారం గతంలో పలు సారా కేసులలో పట్టుబడిన 28 ద్విచక్ర వాహనాలు సాలూరు ఎసఐ స్టేషన్ వద్ద వేలం వేయడం జరుగు తుందన్నారు. అందువలన వేలం నిర్వహించిన రోజున వాహనాలను కొనుగోలు చేయడానికి ఆసక్తిగల వారు పది గంటలకు హాజరు కావాలని తెలియజేశారు. పట్టణ ఎసిబి ఎస్.ఐ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ



**పార్వతీపురం, నవంబర్ 7 ప్రభాతవార్త :** జాతీయ ఆహారభద్రతా చట్టం (ఎస్ఎఫ్ ఎస్ఎ) కింద రేషన్ కార్డులు కలిగిన వారికి నవంబర్ 19 నుంచి 28 వరకు బియ్యం పంపిణీ చేయడం జరుగు తుందని జాయింట్ కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో జారీ చేశారు. జిల్లాలో అన్ని మండలాల్లో ఉన్న రేషన్‌కార్డుదారులం దరికీ ప్రదానమంత్రి కల్యాణ్ అన్న యోజన కింద కేంద్ర ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తుందని ఆయన తెలిపారు. ఒక్కొక్క లబ్దిదారునికి ఐదు కిలోల చొప్పున నవంబర్ 19 నుంచి 28 వరకు చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ జరుగుతుందని వివరించారు. సందేహాలు ఉంటే జిల్లా పౌరసరఫరాల అధికారి సంబంధిత తహశీల్దార్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.


## వనభోజనం సామాజిక ఐక్యతకు దోహదం

### – టిడిపి సీనియర్ నాయకుడు రవిశేఖర్



**నెల్లిమర్ల, నవంబరు 7 ప్రభాతవార్త :** వనభోజన కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తాయని టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. మండలంలోని చినబూరాడపేటకు చెందిన టిడిపి నాయకుడు లోగిశ శ్రీను అయ్యప్పమాల ధారణను పురస్కరించుకుని ఆ గ్రామంలో చినబూరాడపేట,పెదబూరాడపేట గ్రామస్తులతో సోమవారం వనభోజన కార్యక్రమం నిర్వహించారు.శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అతిధులుగా సువ్వాడ రవిశేఖర్‌తో పాటు మాజీ ఎంపీపీ, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కార్తీక మాసంలో వనభోజన కార్యక్రమా నిర్వహణ మంచి సాంప్రదాయమని అన్నారు. ఈ సాంప్రదాయాన్ని భావి తరాలకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లోగిశ శ్రీనును అభినందించారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## శివునికి ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం



**రామభద్రపురం, నవంబర్ 7 ప్రభాతవార్త :** కార్తీక సోమవారం రెండవవారం కావడంతో డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర దంపతులు కొట్టక్కి గ్రామంలో శివాలయాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, సర్పంచ్ అప్పికొండ అనురాధ, వైసిపి నాయకురాలు అప్పికొండ నిర్మల, గ్రామ పెద్దలు యువకులు, వేదపండితులు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.

## సావిత్రిబాయ్ పూలే విగ్రహం ఏర్పాటుకు చర్యలు

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 7 ప్రభాతవార్త :** కలెక్టరేట్ సమీపంలోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం పక్కన జనవరి 3వ తేదీన సావిత్రిపూలే విగ్రహాన్ని ఆవిష్క రిస్తామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశించారు. ఈ మేరకు విగ్రహం ఏర్పాటు పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలగట్ల మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో అన్ని జంక్షన్లను దశలవారీగా అభివృద్ధి చేస్తామన్నారు. కలెక్టరేట్ వద్ద ఉన్న జ్యోతిబాపూలే కలెక్టరేట్ వద్ద విగ్రహం ఉన్న ప్రాంతాన్ని పూలేజంక్షన్‌గా బాలాజీ జంక్షన్‌ను అంబేడ్కర్ జంక్షన్‌గా నామకరణం చేస్తున్నామని చెప్పారు. మహానీయుల విగ్ర హాలను ఏర్పాటు చేయడం ద్వారా వారి త్యాగాలను నిరంతరం స్మరించుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. పూలే జంక్షన్ కూడా సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని ఆయన తెలిపారు. పట్టణ ప్రజలకు మంచినీరు అందించేందుకు 200 రూపాయల కొళాయికనెక్షన్లు, ఆరు వేల రూపాయల కొళాయి కనెక్షన్లును మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, కార్పొరేటర్లు వింత ప్రభాకర్‌రెడ్డి, పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి, సుంకరి నారాయణస్వామి జోనల్ ఇన్‌చార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే సర్కార్ ధ్యేయం : జిల్లా పరిషత్ చైర్మన్



**గరివిడి, నవంబర్ 7 ప్రభాతవార్త :** అభివృదిధ, సంక్షేమమే సిఎం వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి సర్కార్ ధ్యేయమని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గడపగడప కార్యక్రమంలో భాగంగా ఎం.దుగ్గి వలసలో పాల్గొన్న ఆయన ఆ గ్రామంలో 12 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నరేళ్ళు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతీ పేదవారికి ఆదుకున్నారన్నారు. సంక్షేమంలో దేశంలో అగ్రామిగా జగనన్న నిలిచారని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల గుండె చప్పుడు తెలుసుకుని మరీ ఆదుకున్న ముఖ్యమంత్రిగా జగన్ నిలిచారన్నారు. ఆకలితో అలమటించే అబాగ్యులను అక్కునచేర్చుకున్న జగన్ సర్కార్‌కి ప్రజలు ఆశీస్సులు ఇవ్వాలన్నారు. ప్రతీ పేదవానికి సంక్షేమ పథకాలు అదించిన ఘనత వైకాపా ప్రభుత్వందేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గొర్లె బాస్కర రావు, తహశీల్దార్ తాడ్డి గోవింద, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాస రావు, వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వరరావు, ఎడ్ల అప్పారావు, కొణిశి కృష్ణంనాయుడు, వలిరెడ్డి లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం సేవలపై కలెక్టర్ సంతృప్తి!



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 7 ప్రభాతవార్త :** నగరంలో లంకాపట్నంలో 23వ నెంబర్ వార్డు సచివాలయాన్ని కలెక్టర్ ఎ.సూర్య కుమారి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివా లయం ద్వారా అక్కడి ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. గర్భిణీలు, బాలింతలకు అందుతున్న ఆరోగ్యసేవలు, వారికి అందుతున్న పౌష్టికాహారం, వ్యాధినిరోధక టీకాలు కార్యక్రమం, గృహనిర్మాణ ప్రగతి, మహిళా శిశుసంక్షేమం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. వార్డు సచివాలయం పరిధిలో ఆరోగ్య కార్యకర్తల పోస్టులు ఖాళీలు ఉన్నప్పటికీ, ఆశావర్కర్లు ఆ లోటును భర్తీ చేస్తూ సేవలు అందించడంపై కలెక్టర్ సూర్యకుమారి ప్రశంసించారు. గృహనిర్మాణంపై దృష్టిసారించాలని ఇంజనీరు సహయకులను ఆదేశించారు. ఈ పర్యటనలో గృహనిర్మాణశాఖ డిఇ రంగారావు, సచివాలయాల కోఆర్డినేటర్ బండారు హరీష్, వార్డు కార్పొరేటర్ పొట్నూరు శ్రీనివాసరావు, నగరపాలక సంస్థ ఇన్‌చార్జి మేనేజర్ సీతారామ్మూర్తి పాల్గొన్నారు.

## గర్భిణీలకు ప్రత్యేక తనిఖీలు



**వేపాడ, నవంబర్ 7 ప్రభాతవార్త :** వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిఎంఎస్ఎంఎ పథకంలో భాగంగా 49 మంది గర్భిణీస్త్రీలకు సోమవారం ప్రత్యేక తనిఖీలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గైనకాలజిస్ట్ డాక్టర్ పి.మధుబాల స్థానిక వైద్యాధికారిని డాక్టర్ ఎ.ధరణి గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు సలహాలు అందిస్తూ మెరుగైన వైద్యసేవలు అందించారు. అనంతరం శ్రీ సత్యసాయి భజన మండలి జిల్లా అద్యక్షులు సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు మండలంలో జోన్-3 బానాది శ్రీసత్యసాయి భజనమండలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సాయి ప్రేమామృతం అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. ఈ సేవా కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఐదుగురు మహిళలు, 12 మంది పురుష సాయి సేవకులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి ప్రభుత్వ పాలన : ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి నవంబర్7 ప్రభాతవార్త :** ప్రతీ ఇంటికి ప్రభుత్వ పాలను తీసుకు వచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డిదే అని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా సోమవారం మండలంలో దిబ్బగుడ్డి వలస గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం పర్యటించారు. ఎమ్మెల్యే ఈసందర్బంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్కరిస్తున్నామన్నారు. ప్రజల సమస్యలు సంభందిత అధికార్ల ద్వారా చర్యలు చేపటతామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 95శాతం పూర్తి చేసామని అన్నారు. ఈకార్యక్రమంలో శంబంగి లక్ష్మీ వేణుగోపాలనాయుడు మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీ కృష్ణరావు, ఎంపిడిఓ అల్లుభాస్కరరావు , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు నోట్లో మట్టికొడతారా..?



**విజయనగరం (ప్రభాత వార్త) :** అధికారంలోకి రావాలంటే జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీల ఓట్లకోసం నమ్మించి అధికారం చేజిక్కించుకొని తమ బలహీన వర్గాలకు చెందిన 28 సంక్షేమ పథకాలను తీసివేసి ఆఖరుకు అంబేద్కర్ పేరు మీద ఉన్న పథకాన్ని తీసి మీరేదో అంబేద్కర్ కన్నా గొప్పలా మీ పేరు పెట్టుకున్న ఘనత మీది కాదా అని అడుగుతున్నామని జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు ధ్వజమెత్తారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి బాడంగి మండలం వీరసాగరం గ్రామస్థులకు దాదాపు 30 ఎస్సీ కొండదొరకు చెందిన కుటుంబాలకు మూడు సంవత్సరాలు 17 చెరువులను బ్రతకడానికి చేపల పెంపకానికి ఇవ్వగా గడువు తీరకముందే ఆ చెరువులకు అక్కడున్న స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులు, సర్పంచ్, ఎంపిపి, పంచాయతీ సెక్రటరీలు ఆ చెరువులకు మళ్లీ వేలంపాట వేసి వీరి నోట్లో మట్టి కొడుతున్నారన్నారు. వీరికి మళ్లీ చెరువులను చేపల పెంపకానికి ఇచ్చి న్యాయం చేయాలని వితిపత్రం అందజేశారు. వీరికి న్యాయం జరిగేవరకు జనసేన తరపున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో వీరసాగరం గ్రామానికి చెందిన బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
మంగళవారం, 08 నవంబర్ 2022

## భక్తి ప్రపత్తులతో 'కార్తీకపౌర్ణమి' పర్వదినం



**విజయనగరం కలెక్టరేట్, నవంబర్ 7 ప్రభాతవార్త :** పవిత్ర కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని సోమ వారం భక్తులు అత్యంత వైభవంగా జరుపు కొన్నారు. 'హరహర మహాదేవ శంభోశంకర' నామస్మరణతో శివాలయాలు మారుమోగాయి. కార్తీకమాస రెండో సోమవారం సందర్భంగా నగరంలోని శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మూడుకోవెళ్లు, శివాలయంవీధి, గుమ్చీ, సుంకరి వీధి,బాబామెట్ట ఏడు కోవెళ్లు,ఎస్‌విఎన్ నగర్,ఎపిఎస్‌పి తదితర ప్రాంతాలలో ఉన్న శివాలయాల్లో శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.సాయంత్రం రోలుపూజ, కేదారేశ్వర వ్రతం ఆచరించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న శివాలయాల్లో సోమవారం వేకువజామునే భక్తులు దర్శించుకుని అభిషేకాలు నిర్వహించారు.

## ధ్యానంతోనే మానసిక ప్రశాంతత!



**శృంగవరపుకోట, నవంబర్ 7 ప్రభాతవార్త :** ధాన్యంతోనే మానసిక ప్రశాంతత ఏకాగ్రత ఏర్పడుతుందని విజయనగరం మాజీ ఎం.పి బొత్స ఝాన్సీ తెలిపారు. సోమవారం మండలంలోని రాజీపేట గ్రామంలో శ్రీ గాయత్రి శంబలనగరి ఆధ్యాత్మిక చైతన్య క్షేత్రంలో తొమ్మిది అడుగులు ఎత్తు 1800 కేజిల పంచ లోహలతో ఏర్పాటు చేసిన గాయత్రీ మాత విగ్రహ ప్రతిష్ట ప్రదమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. శంబలనగరిలో నాన్న శిష్యులు ఎస్.రమేష్, సి.సాదశివరావు, టి.వి లక్ష్మి, పూర్ణమ్మ, కిశోర్ తదితరులు ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయనగరం మాజీ ఎం.పి బొత్స ఝాన్సీ లక్ష్మి , ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు పాల్గొని ప్రసంగించారు. ముందుగా ధ్యానంతోనే మానసిక ప్రశాంతత, ఏకా గ్రత ఏర్పడుతుందన్నారు. అలాగే ఇంత మంచి వాతావరణంలో ఇలాంటి ఆద్యాత్మిక క్షేత్రాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అనంతరం శివలింగానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం గాయత్రీ హోమం, శివలింగంకు అబిషేకాలు నిర్వహించారు. సాయంత్రం 300 కిలోల ఆవునెయ్యి, 300 మీటర్ల ఒత్తు, తొమ్మిది కేజీల కర్పూరంతో అఖండ జ్యోతి ప్రజ్వాలన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. అలాగే తెలాంగణ నుంచి పలు ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చి గాయత్రీమాత ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గురజాడ,మోక్షగుండంలను ఆదర్శంగా తీసుకోవాలి


### – జెఎన్టీయు వి.సి ప్రొ.ప్రసాదరాజు



**విజయనగరం కలెక్టరేట్, నవంబర్ 7 ప్రభాతవార్త :** మహాకవి గురజాడ అప్పారావు,ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వర య్యల జీవితాల నుండి విద్యార్థులు ప్రేరణ పొందాలని జెఎన్టీయు-జివి వైస్ ఛాన్సలర్ ప్రొ.ప్రసాదరాజు విద్యార్థులకు పిలుపు నిచ్చారు. విషయ పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఆవశ్యకతను తెలియజేసారు. సోమవారం జెఎన్టీయు-జివిలో జరిగిన కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 15మందితో కూడిన యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విసి పలు ప్రతిపాదనలను ఆమోదిం చారు. అంతర కళాశాలలు,విశ్వవిద్యాలయ ఆటల పోటీల నిర్వహణ నిమిత్తం సుమారు 17లక్షల రూపాయల స్పోర్ట్స్ బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. ఈ బడ్జెట్‌ను ఆటగాళ్ల దుస్తులు, రవాణా ఖర్చులు, వసతి, ఆట పరికరాలు నిమిత్తం ఖర్చు చేయనున్నారు. ఎక్కువ మంది విద్యార్థినులు ఉన్న కళాశాలల్లో మహిళా వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. కాకినాడ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొ.డా.జి.శ్యామ్‌కుమార్‌ను జెఎన్టీయు-జివి స్పోర్ట్స్ కౌన్సిల్ ఇన్‌ఛార్జి సెక్రటరీగా నియమించారు.అలాగే మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాంను నిర్వహించారు.రిజిస్ట్రార్ ప్రొ.జి.స్వామినాయుడు మాట్లాడుతూ ధృఢసంకల్పం, కష్టపడే తత్వం, సరైన ప్రణాళిక ఉంటే జీవితంలో విజయం సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కె.శ్రీకుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఆర్.గురునాథ, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ఆపదల్లో ప్రజలకు అండగా నిలవాలి

### ఆపద మిత్ర పేరును సార్ధకం చేయండి – జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు




**విజయనగరం (ప్రభాత వార్త) :** అనుకోని ఆపదలు తలెత్తేవేళ ప్రజలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆపద మిత్రను ఏర్పాటు చేస్తున్నారని జిల్లా పరషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ప్రకృతి విపత్తులు, వైపరీత్యాలు, ఇతర ప్రమాదాలు సంభవించే సమయంలో ఆపదమిత్రలు ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ఆపద మిత్రలకు 12 రోజులు రెసిడెన్సియల్ శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక యూత్ హాస్టల్‌లో సోమవారం జెడ్పి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆపద సమయాల్లో తగిన చర్యలను చేపట్టడమే కాకుండా ప్రజల్లో ధైర్యాన్ని, స్థైర్యాన్ని నింపేందుకు ప్రభుత్వం ఆపద మిత్రలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఆపదలో ఆదుకొనేవారిని భగవంతునితో సమానంగా ప్రజలు భావిస్తార న్నారు. అరుదైన ఈ అవకాశాన్ని ఆపదమిత్రలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు అండదండలు అందించాలని కోరారు. నిస్వార్ధంగా, స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకు వచ్చిన మండలానికి ఆరుగురిని ఆపదమిత్రలుగా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. విపత్తులు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవడం, జరిగిన తరువాత చేపట్టాల్సిన చర్యలు, ప్రజలనను అప్రమత్తం చేసే పద్దతులు, సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించడం తదితర అంశాలను వీరికి వివరించడమే కాకుండా, ప్రాక్టికల్ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దూర దృష్టితో, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇప్పటికే రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ అందుబాటులోకి తెచ్చిందన్నారు. కరోనా లాంటి కష్ట సమయంలో వాలంటీర్లు అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆపద మిత్రలు కూడా ఇదే స్ఫూర్తితో ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెకడ్పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, జామి ఎంపిపి రవికుమార్, వివిధ శాఖల అధికారులు, ఆపదమిత్రలు పాల్గొన్నారు.

## 24వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు పాత రేసపువానిపాలెం 138 సచివాలయంలో గడప గడపకు కార్యక్రమం నిధులు ద్వారా 20 లక్షల రూపాయలు వ్యయంతో కమ్యూనిటీ హాల్‌కు సంబంధించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద, మాజీ కార్పొరేటర్ జివి రమణి, అశోక్‌రెడ్డి, బి గురునాదరెడ్డి బి కృష్ణారెడ్డి, కర్రీ మురళీ కృష్ణరెడ్డి, గుడ్ల రఘురామ్‌రెడ్డి, కామేశ్వరరెడ్డి, అప్పలరెడ్డి, జగదీష్ బాచి, సంతోష్‌రెడ్డి, కిషోర్ రెడ్డి దిలీప్ లోకేష్, సీతకుమారి, సచివాలయం సిబ్బంది వాలంటీరులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మోనియా ఎనర్జీ అభివృద్ధి ప్రాజెక్టును ప్రారంభించిన ఎంసిఎఫ్



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

మంగళూరు కెమికల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ అమ్మోనియా ఎనర్జీ అభివృద్ధి చేసే దిశలో కొత్త ప్లాంట్లకు ధీటుగా శక్తిని పుంజుకుంది. 50ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్లాంట్ ద్వారా న్యాప్త నుంచి గ్యాస్ ఆధారిత ఆపరేషన్ 2020లో చేపట్టినప్పటికీ ప్రభుత్వ నియమనిబంధనల మేరకు శక్తి విధానాలను అభివృద్ధి చేసే దిశలో నిర్దేశించిన ఎనర్జీ విధానాల ప్రకారం ప్రస్తుతం టెక్నాలజీ ఉపయోగించి అమ్మోనియా రంగంలో దేశ విదేశీ అవసరాలకు అనుగుణంగా ఉత్పాతకత్వం ముందుకు వెళుతుంది. శక్తి వినియోగంలో పది నుంచి 12శాతం అనగా మిలియన్ టన్నుకు 5.5గిల్ ఎంసిఎఫ్ నిర్వహణ జరుగుతుంది. కర్నాటకలో కెమికల్ ఫెర్టిలైజర్ ఉత్పాదకత కలిగిన ఏకైక ప్లాంట్ ఇది 1970 సంవత్సరంలో ఆవరంబమైన ఈ ప్లాంట్‌చుట్టుపక్కల రాష్ట్రాలు అయిన కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాలకు కూడా ఉత్పత్తులను అందిస్తుంది. ఈ సందర్భంగా ప్లాంట్ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ టీఎం మురళీధరన్ మాట్లాడుతూ కొంతకాలం పాటు ప్లాంట్ షట్ డౌన్ కారణంగా 2022 సెప్టెంబర్ 30 వరకు ఆ ప్రభావం ప్లాంట్ నిర్వహణలో కనబడుతుందని ఉత్పాదకతలో మాత్రం దీటుగా ముందుకు సాగుతూ ఈ ఏడాది చివరి నాటికి మెరుగైన ఫలితాలు సాధిస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

## కార్తీక సోమవారం, పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించిన రొంగలి



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

కార్తీకమాసం అత్యంత ప్రసిద్ధమైన మాసం వలన సోమవారం కార్తీక సోమవారం, కార్తీక పౌర్ణమి సందర్భంగా మురళీనగర్ రామాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక శ్రీ స్వామివారికి పూజలు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం పూజలు నిర్వహించారు. ఈ నేపధ్యంలో శ్రీస్వామివారిని నగర ప్రజలకు ఆయు:ఆరోగ్యాలు ప్రసాదించాలని 2024లో తిరిగి రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం రావాలని కోరుకుంటూ స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయం కార్యదర్శి సనపల వరప్రసాద్ అధ్యక్షులు, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధునీకరించిన గోకుల్ పార్కును ప్రారంభించిన మేయర్



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రజల సందర్శనార్ధం గోకుల్ పార్కును ఆధునీకరించామని విశాఖ నగర మేయర్ గొలగాని వారి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె ఆర్కే బీచ్‌లోని గోకుల్ పార్కును సుమారు రూ.30.50 లక్షలతో ఆధునీకరించిన పనులను జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు, ఎంఎల్‌సి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో ఎంతోమంది భక్తులు బీచ్‌లో గోకుల్ పార్కులోని శ్రీ కృష్ణ మందిరాన్ని సందర్శిస్తారని వారికి సౌకర్యాల కల్పనకు గోకుల పార్కును సుమారు రూ. 30.50 లక్షలతో శ్రీకృష్ణుని పిల్లన గ్రోవితో ఆర్ట్స్ బనియన్ ట్రీతో రాధాకృష్ణలకు నీడ, సందరశకులకు కూర్చునేందుకు సిమెంటు బెంచీలు, బీచ్ వైపు ఉన్న పిల్లర్స్ మరమత్తులు, పెయింటింగ్, ఫ్లోరింగ్, విద్యుత్ మొదలైన పనులను ఆధునికరించాలని తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజున బీచ్‌కు సందర్శకులు తాకిడి ఎక్కువగా ఉన్న దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ముఖ్యంగా త్రాగునీరు విద్యుత్‌దీపాలు, పారిశుధ్యం, మరుగుదొడ్లు మొదలైనవి ఏర్పటుచేసారన్నారు. సందర్శనానికి వచ్చే భక్తులు వారి వెంట తెచ్చుకున్న ఆహార పదార్థాలు, పూజా సామాగ్రిల వ్యర్థాలను అక్కడ ఏర్పాటు చేసిన డస్ట్ బీన్‌ల్లో వేయాలని ఈ సందర్భంగా సూచించారు. నగర పరిశుభ్రతకు బీచ్‌లో నిషేధిత ప్లాస్టిక్‌ను వాడరాదని ప్రత్యామ్నాయ వస్తువులనే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పిన్నింటి వరలక్ష్మి, పల్లా శ్రీను, కార్పొరేటర్ ఊరుకూటి నారాయణరావు, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు, మాజీ అధ్యక్షులు భరణికానా రామారావు, ప్రధాన కార్యదర్శి మొల్లి అప్పారావు, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, జోనల కమిషనర్ చక్రవర్తి, పర్యవేక్షక ఇంజినీరు వేణుగోపాల్, కార్యనిర్వాహక ఇంజినీరు, ఉపకార్యనిర్వాహక ఇంజినీరు శానిటరీ సూపర్వైజర్ శానిటరీ ఇన్స్పెక్టర్, జిల్లా యాదవ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసాధ్యాలను సుసాధ్యం చేసే తరం మీది

### -వైఫల్యాలకోసం భయపడకండి ప్రయత్నం మానకండి

### -ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి




ఏయూ, నవంబర్ 7, ప్రభాతవార్త

అసాధ్యాలను సుసాధ్యం చేసే తరం మీది వైఫల్యాలను చూసి భయపడకండి మీ ప్రయత్నాలను మానకండి అని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఏయూ సిబ్) నూతన బ్యాచ్ తరగతుల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ మీ భవిష్యత్తులను నిర్మించుకునే విలువైన కాలంలో ఈ ఐదు సంవత్సరాలు నిలుస్తున్నాయనే విషయం మరువరాదన్నారు. ప్రతీ వ్యక్తి జీవితానిన అతని కేరక్టర్ యాటిట్యూడ్ ఎంతో ప్రభావితం చేస్తాయన్నారు. విశిష్ట అతిధి ఐఐఎం విశాఖపట్నం సంచాలకులు ఆచార్య ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ మీ విలువైన కాలాన్ని విద్యపై వెచ్చిస్తే మెరుగైన భవిష్యత్తును సాదించడం వీలవుతుందనానరు. సిస్టమ్స్ స్కిల్స్ సాఫ్ట్ స్కిల్స్ సోషల్ స్కిల్స్‌ను ప్రతి విద్యార్థి అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. మీ పై మీరు నమ్మకం ఉంచడం ఎంతో ప్రధానమన్నారు. నేటివ్ అరకు కాఫీ వ్యవస్థాపకులు రామ్‌కుమార్ వర్మ మాట్లాడుతూ ఉద్యోగి నుంచి వ్యాపారవేత్తగా ఎదిగిన ప్రస్థానం వివరించారు. ఈ ప్రయానంలో తాను విషలమైన సందర్భాలు విజయాలు సాదించిన విధానం విద్యార్థులకు తెలియజేశారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఒక అద్భుతమైన వేదికను అందిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ ఏయూ సిబ్ ఏ ఓ డాక్టర్ సారాబంధి ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ దేశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## కార్తీక పౌర్ణమి ఉత్సవాలలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం షిప్‌యార్డ్ కాలనీ నందు గల శివాలయంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనందర్‌కుమార్ శివుని దర్శించుకుని శ్రీను పంతులు ఆధ్వర్యంలో శ్రీస్వామి వారికి విషేశ పూజలు నిర్వహించారు. అనంతరం షిప్పియార్డ్ న్యూకాలనీలో ఒడియా ఉత్సవ సేవా సంఘం ఆహ్వానం మేరకు ఒడిశా సాంప్రదాయ కార్తిక పౌర్ణమి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలకు ముందు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌ను సంఘ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సన్మాన పత్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు చంటిబాబు, బాలు, సత్యనారాయణ, అశోక్, గోపాల్, వర్మ తాతబాబు, ప్రసాదు, సత్యనారాయణ, రాజు గోవింద, మూర్తి సురేష్, స్పందన బాబురావు, షిప్యాడ్ కార్మికులు, ఒడియా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణాలపరమైన సమస్యల పరిష్కారానికి కృషి

### క్రెడాయి సభ్యులతో జరిగిన ఇంటరాక్ట్‌లో ఏపీ రెరా సభ్యులు వెల్లడి



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

భవన నిర్మాణాలపరంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను క్రెడాయి సభ్యులు, ఏపీ రెరా సభ్యులు దృష్టికి తీసుకొనివచ్చారు. సోమవారం నగరంలోని ఓ హోటల్‌లో ఏపీ రెరా సభ్యులు, క్రెడాయి సభ్యులతో ఇంటరాక్ట్ అయ్యారు. ప్రభుత్వం ఖజానాకు గణనీయమైన ఆదాయం సమకూర్చుకున్న బిల్డర్లకు సంబంధించిన వివిధ సమస్యలను ఏపీ రెరా సభ్యులు తెలుసుకున్నారు. అసంఘటిత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఈ నిర్మాణరంగంలో వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నట్టు ఏపీ రెరా దీష్టికి తీసుకొనివచ్చారు. ఏపీ రెరా చట్టం ప్రకారం అందించాల్సిన సహకారాన్ని అందిస్తామని ఏపీ రెరా సభ్యులు క్రెడాయి సభ్యులకు తెలియజేశారు. బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొనివస్తే... వాటి పరిష్కారానికి ఎంఎయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ, రెరా ఛైర్‌పర్సన్ దృష్టికి తీసుకొనివెళ్లి... పరిష్కారానికి కృషిచేస్తామని ఏపీ రెరా సభ్యులు జగన్నాథరావు వివరించారు. ఇటీవల కాలంలో తక్కువగా రిజిస్ట్రేషన్ల జరుగుతుండడంతో పాటు తక్కువ జరగడానికి కారణాలను కూడా క్రెడాయి సభ్యులు, ఏపీ రెరా దృష్టికి తీసుకొనివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెరా సభ్యులు ఎం రామచంద్రరెడ్డి( జ్యూడిషయల్ సభ్యులు, అప్పిల్లెట్ ట్రిబ్యునల్), చందు సాంబశివరావు, ఈ రాజశేఖర్‌రెడ్డి, యుఎస్ఎల్ కామేశ్వరరావు, చక్రపాణితో పాటు క్రెడాయి విశాఖపట్నం ఛైర్మన్ బయన శ్రీనివాసరావు, క్రెడాయి-విశాఖపట్నం అధ్యక్షులు కెఎస్ఆర్‌కె రాజు(సాయి), కార్యదర్శి ఆశోక్‌కుమార్, ఏపీ క్రెడాయి జాయింట్ సెక్రటరీ, గత ఛైర్మన్ కోటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు వి.కాంతిశేఖర్, మాజీ ఛైర్మన్ రామకృష్ణరావు, సివైడబ్ల్యూ కో-ఆర్డినేటర్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాధాకృష్ణ గుడి యాదవ పండుగ మహోత్సవంలో పాల్గొన్న గండి బాబ్జీ



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

కార్తీకపౌర్ణమి సందర్భంగా సోమవారం బీచ్ రోడ్డులో ఉన్న శ్రీ రాధాకృష్ణ గుడి యాదవ పండుగ మహోత్సవంలో భాగంగా టీడీపీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ యాదవ సోదర సోదరీమణులకు ఈ పండుగను చాలా పవిత్ర మైనదిగా భావిస్తారని అన్నారు. ప్రతీ ఒక్కరినీ ఆ రాధాకృష్ణులు దీవించి అష్టఐశ్వర్యాలు అందించాలని ప్రతిఒక్కరూ క్షేమంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు అధ్యక్షులు ఊరుకూటి గణేష్, 31వ వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, 41వ వార్డు అధ్యక్షులు అయితి మధుబాబు, చిన్నకొండా, నాని, సూరిబాబు అక్కరమాని తదితరులు పాల్గొన్నారు.

## 3వ సౌత్ ఇండియా మినీరోల్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

రోల్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్స్ పార్క్‌లో 3వ సౌత్ ఇండియా మినీ రోల్ బాల్ చాంపియన్షిప్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు. వైశాఖీ స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షులు సనపల వరప్రసాద్, రాష్ట్ర రోల్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జి చంద్రమౌళి, పార్క్ కార్యదర్శి బి సూర్యనారాయణ, స్కేటింగ్ పార్క్ ఇన్‌చార్జి శాంతిభూషన్, రోల్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్‌రెడ్డి, కోచ్ పూసర్ల సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా పీతలవానిపాలెం శివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జ్వాల తోరణంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. భక్తులు ఓం నవ:శివాయ అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పెద్దలు గోవింద్, మహేష్, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు. (అల్లిపురం, ప్రభాతవార్త)



## అయ్యన్నపాత్రుడును పరామర్శించిన బీసీ సంఘం నాయకులు



(అనకాపల్లి, ప్రభాతవార్త)

ఇటీవల అక్రమ అరెస్టు కాబడిన మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడుకు నర్సీపట్నంలో వారి స్వగృహానికి వెళ్ళి సంఘీభావం తెలియజేసిన వారు మాజీ మంత్రి బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ జగదీష్, బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర, అనకాపల్లి జిల్లా నాయకులు కార్యదర్శి పోలవరపు త్రినాధ్, సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కనిశెట్టి సన్యాసిరావు, శరగడం భాస్కర్ ఎల్లప్ప శ్రావన్‌కుమార్, ఆళ్ళ మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి

### భారీగా రూ.1,35,150 స్వాధీనం - ఆరుగురు అరెస్ట్



నక్కపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు సమీపంలో పేకాట ఆడుతున్న శిబిరంపై ఆదివారం తెల్లవారు జామున ఎస్ఐ శిరీషా ఆధ్వర్యంలో దాడిచేశారు. ఎస్ఐ శిరీషా ఆధ్వర్యంలో ముందు నుంచే రెక్కి నిర్వహించిన మేరకు రాత్రి సమయంలో సిబ్బందితో కలిసి దాడిచేశారు. ఆ పేకాట శిబిరంలో ఉన్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ శిరీషా అందించిన వివరాల ప్రకారం ఆరుగురుని అదుపులోకి తీసుకుని వారి వద్దనుంచి 1,35,150 నగదు, పేకాట ముక్కలను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకుని ఆరుగురుని అరెస్ట్ చేశామని ఎస్ఐ సోమవారం తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ మహేష్ శ్రీకాకుళం శ్రీనివాసరావు, హోమ్ గార్డులు రాజు, లోవరాజు, గణేష్ ఉన్నారు.

## ఘనంగా శ్రీరాధాకృష్ణ మహోత్సవ వేడుకలు

### ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

కార్తీకపౌర్ణమి సందర్భంగా ప్రతి సంవత్సరం గోకుల పార్కులో విశాఖ జిల్లా యాదవ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడే అత్యంత పవిత్రంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడే పాలు పెరుగు యాదుమేల కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, ప్రముఖులుతో పూజా కార్యక్రమంలో విశాఖ పట్నం ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొని స్వామి వారి పూజ అనంతరం గోకుల పార్క్‌లో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో నగర మేయర్ వెంకట హరికుమారి, జీవీఎంసీ కమిషనర్, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్‌చైర్మన్ కె కె రాజు సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కెకె రాజుకు స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుంచి సంబందింత వినతిపత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు మరికొన్ని సంబందిత అదికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, వార్డు అధ్యక్షులు నీలి రవి, డైరెక్టర్ నూకరాజు, కె సుశీల, అచ్యుతరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## 33వ వార్డు వెంకటేశ్వరమెట్ట శ్రీగౌరీ పరమేశ్వరులలీలా మహోత్సవాలు

### - టీడీపీ దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త గండి బాబ్జీ



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

జీవీఎంసీ 33వ వార్డు పరిధిలోని వెంకటేశ్వర మెట్ట మీద ఉన్న శ్రీ గౌరిపరమేశ్వరుల లీలా మహోత్సవాలులో భాగంగా సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా 101 అఖండ దీపారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా టీడీపీ నాయకులు దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు విల్లూరి చక్రవర్తి ఆర్థిక సహాయంతో రోసన్‌లాల్ ఆర్కెస్ట్రా నిర్వహించబడింది. దీనికి గండి బాబ్జి విచ్చేసి గౌరీపరమేశ్వరులను దర్శించుకొని స్వామి వారి తీర్థప్రసాదములు తీసుకోనడం జరిగింది అనంతరం గండి బాబ్జి మాట్లాడుతూ ఈ సంఘం 75 వసంతాలు పూర్తి చేసుకున్నందుకు సంఘం సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘం దైవ కార్యక్రమాలు చేయడంలో ఎప్పడూ మందంజలో ఉంటారని అని చెప్పడం జరిగింది. అనంతరం సంఘం బాబ్జిని సాలువాతో సత్కరించి గౌరీ పరమేశ్వరుల మెమోంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష కార్యదర్శి బిశెట్టి శ్రీనివాస్, శరగడం పెద్ద సంఘ సభ్యులు వార్డు అధ్యక్షులు బి సూర్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర హేచరీస్ అసోసియేషన్ చైర్మన్ దాసరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

ప్రముఖ వ్యాపారవేత్త ఉత్తరాంధ్ర మేచరీస్ అసోసియేషన్ చైర్మన్ దాసరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు విశాఖపట్నంలోని ప్రముఖ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అనేక హేచరీల మేనేజింగ్ పార్ట్నర్లు అయినటువంటి గోగుల రామారావు, వేచలపు దొరబాబు, రొంగలి సూర్యానారాయణ, లెక్కల నాయుడు బాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ మస్తాన్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్, పవన్‌మేనేజింగ్ పార్ట్నర్ బిక్కిన శ్రీనివాస్, ప్రముఖ జర్నలిస్టులు మల్లు రాజేశ్, వార్త ఎడిటర్ రాజేశ్వరరావు, వ్యాపారవేత్త ప్రవీణ్, రవికుమార్, ఇతర ప్రముఖులు జన్మదని శుభాకాంక్షలు తెలిపారు. వాల్తేరు క్లబ్ నెంబర్స్ అందరూ పాల్గొన్నారు.



## ఆడారి ఆనంద్‌కుమార్ ఆర్థిక సహాయంతో ప్రతిభ చాటిన క్రీడాకారిణి హర్షిత



అల్లిపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

62వ వార్డు త్రినాధపురం నందు నివసించే బి.హర్షిత, జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలు న్యూఢిల్లీలో పాల్గొనేందుకు అర్హత సాధించగా ఆర్థిక ఇబ్బందుల వలన ఆ పోటీల్లో పాల్గొనలేక పోతున్నారని స్ధానిక వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ దృష్టికి తీసుకోని రాగా ఆయన తన సొంత నిధులు నుండి 80వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆ ఆర్థిక సహాయంతో క్రీడీ పోటీలలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించిన బి.హర్షితను ఆనంద్‌కుమార్ ఆమెకు అభినందనలు తెలుపుతూ ఈ క్రీడల్లో మరింత రాణించి ఉన్నత స్ధాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## పరవాడలో కుటుంబ డాక్టర్ కార్యక్రమం



పరవాడ, నవంబర్7, ప్రభాతవార్త

గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు మరింతగా అందుబటులోకి తీసుకురావడానికే కుటుంబ డాక్టర్ విధానంను తీసుకువచ్చారని ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి అన్నారు. సోమవారం స్ధానిక సంతబయలు వద్ద కుటుంభ డాక్టర్ విధానంను ఎంపిపి పద్మలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతు ప్రతి గ్రామంలో ప్రతి కుటుంభానికి అదునాతనమైన వైద్య సేవలు, పరీక్షలు, రోగ నిర్ధారణ వంటివి ఇకపై వారి గ్రామాల్లోనే జరుగనున్నాయని అన్నారు. వైద్య సిబ్బంది నిరంతరం వారికి కేటాయించిన కుటుంబాల అరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు తెలు సు కుని వారికి తగిన వైద్యసలహాలను ఇవ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిహెచ్‌సి వైద్యాధికారి రంజిత్ పలువురుకి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు పంపిణీ చేసారు. సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, వార్డు మెంబర్లు పోతల అప్పలనాయుడు, పైల హారీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల సమీక్షా సమావేశం



పీఎం.పాలెం, నవంబర్ 7 (ప్రభాతవార్త)

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సమావేశ మందిరంలో సోమవారం మంత్రి విచ్చేయుచున్న సందర్భంగా డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధికారులందరికీ సమీక్ష నిర్వహించి సూచనలు సలహాలు తెలియచేశారు. ఈ సందర్భంగా 10 మెడికల్ క్యాంపులు స్పెషలిస్టులతో సహా 108 అంబులెన్స్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమీక్షలో ప్రోగ్రాం అధికారులందరిని మెడికల్ క్యాంపులకు సమన్వయం చేసుకుని అందరు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ అందరిని యూపిహెచ్ సీలకు అనుసంధానం చేస్తూ రెగ్యులర్‌గా సేవలు అందించాలని ఆదేశించారు. బి.నాగేశ్వరరావు, డెమో, డా.బి.ఉమావతి, విమెన్ హెల్త్ అధికారి, డా.ఎన్.సమత, ఆర్‌బిఎస్‌కె జిల్లా సమన్వయకర్త, ప్రోగ్రాం అధికారులు, స్పెషలిస్ట్ వైద్యులు, నాగభూషణం ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వెన్నెల పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

**గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యను గుర్తించిన శాసనసభ్యులు -వెంటనే ఐటీడీప అధికారులకు నివేదించి రూ.12 లక్షల నిధుల్ని విడుదల చేయించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి -నేడు పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రజాప్రతినిధి -హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**



జి.మాడుగుల, నవంబర్ 7 (ప్రభాతవార్త)

జి.మాడుగుల మండలం వెన్నెల గ్రామంలో పాఠశాల నూతన భవన నిర్మాణ పనులకు పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి సోమవారం శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.25 లక్షలతో పాఠశాల భవనం, టాయిలెట్ బ్లాక్ తదితర పాఠశాల అవసరానికి సంబంధించినటువంటి భవనాల నిర్మాణానికి శాసనసభ్యులు శంకుస్థాపన చేయడంపై వెన్నెల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అడుగడుగునా గ్రామస్తులు శాసన సభ్యులకు సాదర స్వాగతం పలికారు. ఈ గ్రామంలో ఎమ్మెల్యే కొటగుళ్లి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినప్పుడు రేకుల షెడ్‌లో పాఠశాల నిర్వహించడాన్ని గమనించి అక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులతో ఈ సమస్యపై చర్చించి వెంటనే ఐటిడిఏ అధికారులకు నివేదించారు. మండల అధికారులతో పాఠశాల భవన నిర్మాణానికి అయ్యే ఖర్చుకు సంబంధించినటువంటి ప్రతిపాదన సిద్ధం చేయించి అధికారులకు అందజేయడంతో వెంటనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. మరో 13 లక్షలు మిగతా అవసరాల కోసం అదనపు నిధులు మంజూరు చేయించి తాజాగా సోమవారం ఈ గ్రామంలో పాఠశాల భవన నిర్మాణానికి శాసనసభ్యుల కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. వైస్ ఎంపీపీ కుడుమల సత్యనారాయణ, సీనియర్ నాయకులు కె.కొండబాబు, ఎంపీటీసీ పి.మహాలక్ష్మి, పిసిసిఎస్ చైర్మన్ మత్స్య కొండం నాయుడు, యువజన ప్రెసిడెంట్ వై.రమణ బాబు, టి.వెంకటరమణ, ఎంపిటీసి విజయలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గాయత్రి, ఎంపీటీసీ దొర, సర్పంచ్ రాంబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

## కనీసవేతనం అమలుకై పోరాటం ఉధృతం

**ఎస్.రమేష్ 5వ వర్ధంతి సభ : సీఐటీయు**



అరకులోయ, నవంబర్ 7 (ప్రభాతవార్త)

కనీస వేతనం అమలుకై కార్మిక హక్కులు, చట్టాలు రక్షణకై కార్మికవర్గం ఐక్య పోరాటం చేయడమే కామ్రేడ్ ఎస్.రమేష్‌కి ఇచ్చే నిజమైన నివాళని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలదేవ్ అన్నారు. సోమవారం సీఐటీయు అరకువేలి మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన మ్యూజియంలో మ్యూజియం యూనియన్ అధ్యక్షులు డి.రాజు అధ్యక్షతన సిఐటీయు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ 5వ వర్ధంతి ఘనంగా జరిగింది. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి బాలదేవ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అనేక ఉద్యమాలకు రమేష్ ప్రాతినిధ్యం వహించారని, ఏపీ టూరిజం, విఆర్ఏ, గ్రామ పంచాయితీ, గిరిజన మ్యూజియం, పద్మాపురం, కొత్తవలస గార్డెన్, ఆశ, అంగన్వాడీ, మిడ్డే మీల్స్, కాఫీ కార్మికుల పోరాటంలో అగ్ర భాగాన నిలిచారని, గిరిజన హక్కులకోసం, బాక్సైట్, పోరాటంలో మార్గదర్శకంగా ఉన్నారని, రమేష్ ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్‌లో కనీసవేతనం 26వేలు ఇవ్వాలని, కార్మిక కోడ్లు రద్దుచేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. విఆర్ఏ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అప్పారావు, మ్యూజియం నాయకులు బురుంధ, లక్ష్మి, రంభ, రామారావు, రాంబాబు, ప్రశాంత్, ఆటో సంఘం నాయకులు హరి, షాప్ యూనిట్ నాయకులు దాసుబాబు, కృష్ణ, లలిత, పద్మ, కమందన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి రమేష్‌కి నివాళి



చింతపల్లి నవంబరు 7 (ప్రభాతవార్త)

బలమైన పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. ఉమ్మడి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలో ఆర్‌ఎఆర్‌ఎస్ కార్మికులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం కోరే ప్రభుత్వాలు లేవని సమస్యలు పరిష్కారం కావాలంటే బలమైన కార్మిక పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని అన్నారు. లక్షలాది మంది కార్మికులు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు నోచుకోకపోవడం లేదని ఆయన తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వాలు మెడలు వంచే పోరాటాలు చేయాలన్నారు. రాజులమ్మ, బలరామ్, రమేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## మండలంలోని సమస్యలు పరిష్కరించాలని వినతి



చింతపల్లి నవంబరు 7 (ప్రభాతవార్త)

చింతపల్లి మండలంలో ఉన్న పలు సమస్యలను అరకు పార్లమెంటు సభ్యురాలు గొట్టేటి మాధవికి తెలియపరచానని జడ్‌పిటిసి బాలయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు మాధవికి మండలంలోని సమస్యల చెప్పడం జరిగిందన్నారు. ఆమె స్పందించి లోతుగెడ్డ పంచాయితీ తురుతంపాడు వద్ద బస్సు షెల్టర్ నిర్మాణానికి తన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదే క్రమంలో ఎర్రబొమ్మల పంచాయితీలో తప్పలమామిడి, సీతారాంపురం, బోయలగూడెం గ్రామలలో రచ్చబండల నిర్మించాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించి వాటి నిర్మాణానికి తన నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఆమెకు బాలయ్య కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం



భీమునిపట్నం, నవంబర్ 7, (ప్రభాతవార్త)

భీమిలి మండలం, టి.నగరపాలెం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ అనే ప్రోగ్రామ్‌ని ప్రభుత్వ డాక్టర్లతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దాట్ల వెంకట శివ సూర్యనారాయణ రాజు, (వాసు రాజు) గ్రామ సర్పంచ్ పొట్నూర్ ఛాయా గౌతమి చంద్రశేఖర్ ఎంపిటీసీ పల్లా నీలిమ సన్యాసిరావు, దాకమర్రి ఎంపిటీసీ చెల్లూరి నగేష్ బాబు, టి.నగరపాలెం, మాజీ ఎంపిటీసీ కోరాడ అప్పల నరసయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు బాయన మంగపతిరావు, భీమిలి మండల సంయుక్త కార్యదర్శి ఇదిపల్లి నానాజీ, తాళ్లవలస పిహెచ్.సి. డా.మల్లికార్జున్, 104 డాక్టర్ శివరామకృష్ణ, భీమేశ్వర రావు (డిపిఎంఓ) ఏఎన్ఎం రమణకుమారి, ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలి: టిడిపి



గూడెంకొత్తవీధి నవంబర్ 7 (ప్రభాతవార్త)

గూడెంకొత్తవీధి మండలంలో డిగ్రీ పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి మొక్కలు మహేష్ అన్నారు. ఓటరు నమోదు గడువు ముగుస్తుండడంతో పట్టభద్రులందరూ చాకచక్యంగా ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలని మండల పరిధిలో గెస్ట్ టీచర్లుగా విధులు నిర్వహిస్తున్నటువంటి వారిని కలిసి ఓటరు నమోదు దరఖాస్తులు అందించడం జరి గింది. అందరు ఓటరు నమోదు చేసుకుని టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజా రిటీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు యువజన సంఘం సభ్యురాలు ముక్కలి కళ్యాణి, గూడెంకొత్తవీధి టిడిపి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, టిఎన్‌ఎస్‌ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, మొట్టడం రామకృష్ణ పాల్గొన్నారు.

## సమస్యలతో విలవిలలాడుతున్న 3వ వార్డు ప్రజలు

**- పరిష్కరించాలని మేయర్‌కు కార్పొరేటర్ గంటా అప్పలకొండ వినతి**



భీమునిపట్నం, నవంబర్ 7, (ప్రభాతవార్త)

భీమిలి జోన్ 3వ వార్డు ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని భీమిలి జోన్ అధికారులకు ఎన్నిసార్లు సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు ఇచ్చినా స్పందన అంతంత మాత్రంగానే ఉందని జీవిఎంసీ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. సోమవారం జీవిఎంసీ కార్యాలయంలో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ఛాంబర్లో ఆమెను కలసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు, 98వ వార్డు కార్పొరేటర్ పి.వి. నరసింహంతో కలసి గంటా అప్పలకొండ వినతిపత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో కార్పొరేటర్ గంటా అప్పలకొండ మాట్లాడారు. ముఖ్యంగా భీమిలి ప్రజలు మంచినీటి సమస్యతో నానా తిప్పలు పడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీగా ఉండేటప్పుడు వేసిన పైప్ లైన్ తరచూ అనేక మరమ్మత్తులకు గురవడంతో అనుకున్న సమయంలో నీటి సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. పైప్ లైన్ సమస్యను పరిష్కరించి భీమిలి ప్రజలకు నీటి సమస్య లేకుండా చేయాలని కార్పొరేటర్‌గా ఎన్నికైన దగ్గరనుండి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులనుండి స్పందన లేదని మేయర్ ముందు వాపోయారు. భీమిలి నియోజకవర్గానికే 3వ వార్డు కేంద్ర బిందువని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడే ఉన్నాయని, ఇలాంటి సమస్యలు ఉండటం వలన స్థాని కంగా నివాసం ఉంటున్న ప్రజలతో పాటు అధికారులకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి పరిష్కారానికి కృషి చేయాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారికి ఇచ్చిన వినతిపత్రంలో కోరామని 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు.

## కాఫీ కార్మికుల సమస్యలపై పోరాడుతాం: అంపురంగి బుజ్జిబాబు



గూడెంకొత్తవీధి నవంబర్ 7 (ప్రభాతవార్త)

గూడెంకొత్తవీధి మండలంలో చాపగడ్డ గ్రామ పరిధిలో సోమవారం సిఐటియు మండల అధ్యక్షుడు అంపురంగి బుజ్జిబాబు కాఫీ క్వాటర్స్ వద్ద పర్మినెంట్ కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ ఏపీఎఫ్డిసి 1959లో స్థాపించడం జరిగిందని ఇక్కడున్న స్థానిక గిరిజనులకు, శ్రీలంక కాందిశీకులు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిందని, ఈ సంస్థ ఎనిమిది మండలాల్లో విస్తరించి ఉందన్నారు. పాడేరు చింతపల్లి ఆర్వి నగర్ డివిజన్ పరిధిలో దాదాపుగా పదివేల ఎకరాల కాఫీ సాగు అవుతుందని ఇందులో పర్మినెంట్ రోజువారి కార్మికుల సుమారు పదివేల మంది పని చేస్తుంటారన్నారు. ఈ సంస్థలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులకు నెలకు 26 రోజులు పని కల్పిస్తామని క్వార్టర్స్ మంచినీరు, ఇతర సమస్యలతో పాటు లేబర్ కోడ్ ప్రకారం ప్రతి ఆరు నెలలకు పెరిగిన డీఏలు అమలు చేస్తామని ఏపీ ఎఫ్ డిసి యాజమాన్యం కార్మికులతో ఒప్పందం కుదుర్చుకుంది. కానీ దశాబ్దాలు గడిచిన కార్మికుల కోసం ఆలోచించకుండా క్రింది స్థాయి నుంచిపై స్థాయి వరకు కాంట్రాక్టు పద్ధతిలో కాఫీ తోటలలో వీడింగ్, యూరియా డీఎఫ్ పిచికారి పనులు అరకొరగా చేయిస్తూ బిల్లులు మార్చుకుంటున్నారు. మిగిలిన మొత్తాన్ని అధికారులు జేబులు నింపుకొని కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అంపురంగి బుజ్జిబాబు ఆరోపించారు. సంస్థకి అవసరమైన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతులు నియమించడం కాకుండా గిరిజన గ్రామాలలో ఉన్నత విద్యను చదువుకొని ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్న నిరుద్యోగులకు అవకాశం ఇవ్వాలని లేకుంటే కార్మికులతో కలిసి ఆందోళన చేపడతామని అన్నారు. కార్మిక సంఘం నాయకులు బుజ్జి, గణేష్, వెంకట్రావు, చిన్నమ్మలు పాల్గొన్నారు.

## ఏకలవ్య కాలనీలో శానిటేషన్ పనుల పరిశీలన



మాధవధార, నవంబర్ 7 (ప్రభాతవార్త)

వార్డు నెం51లో ఏకలవ్య కాలనీలో సోమవారం ఉదయం శానిటేషన్ పనులను జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులకు చెత్త సేకరణ, యూజర్ ఛార్జెస్, క్లాప్ వెహికల్, డెంగ్యూపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

## సీతంలో ఎన్‌ఓవర్వ్యూ ఆఫ్ ఫెయిల్యూర్స్ ఆఫ్ బ్రిడ్జెస్ సెమినార్




మాధవధార, నవంబర్ 7 (ప్రభాతవార్త)

ఇటీవలి బ్రిడ్జ్ వైఫల్యాల గురించి యువ ఇంజనీర్లకు అవగాహన కల్పించేందుకు విజయనగరంలోని సీతం క్యాంపస్‌లో సోమవారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో ఏన్ ఓవర్వ్యూ ఆఫ్ ఫెయిల్యూర్స్ ఆఫ్ బ్రిడ్జెస్ (వంతెనల వైఫల్యాల అవలోకనం) అనే అంశంపై సెమినార్ నిర్వహించబడింది. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, విజయనగరం, డా.బి.సంతోష్ కుమార్ విచ్చేశారు. రిసోర్స్‌పర్సన్ డా.బి.సంతోష్ కుమార్, వంతెనలలో వైఫల్యానికి సాధారణ కారణాలు, సస్పెన్షన్ బ్రిడ్జిల నిర్మాణంలో పరిగణించబడే వివిధ రకాల లోడ్‌లు, ఇటీవలి గుజరాత్ వంతెన వైఫల్యంలో సంభావ్య కారణాలను చర్చించారు. సీతం సివిల్ విభాగాధిపతి డా.జి.రవికిషోర్ సెమినార్ ఉద్దేశ్యం, భారతదేశంలో వంతెన వైఫల్యాల విశ్లేషణను వివరించారు. వంతెనల నిర్మాణంలో సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ యొక్క ప్రాముఖ్యతను సీతం ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ్మూర్తి తెలిపారు. సీతం డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ్ రావు, నిర్మాణాల రూపకల్పనలో ఆచరించాల్సిన అంశాలను నేర్చుకోవాలని, వాటి వైఫల్యాలకు గల కారణాలను తెలుసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. సెషన్ ముగింపులో రిసోర్స్ పర్సన్ డా.బి. సంతోష్ కుమార్‌ని సీతం మేనేజ్‌మెంట్, అధ్యాపకులు సత్కరించారు. సెమినార్‌కు ఇంజినీరింగ్ విద్యార్థులు హాజరయ్యారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ ఉమాణీలకంటేశ్వ స్వామి ఆలయం

**స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డా.నరసింగరావు దంపతులు**



పాడేరు, నవంబర్7, (ప్రభాతవార్త)

కార్తీక మాసం రెండవ సోమవారంతో పాటు కార్తీక పౌర్ణమి సందర్భంగా పాడేరు శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు అధికసంఖ్యలో తెల్లవారు జామునుంచే రావడం ప్రారంభించడంతో శ్రీ ఉమాణీలకంటేశ్వ స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింగరావు దంపతులు ఆలయానికి వచ్చి ముందుగా ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేశారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలను పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిట లాడింది. స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డా.నరసింగరావు దంపతులు ప్రసాదాన్ని పిఎంపిణీ చేశారు. కార్తీక పౌర్ణమి కావడంతో ఆలయంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు రామం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో ధర్మకర్త సింహాచలం నాయుడు, ఉప్పల వెంకటరత్నం, మజ్జి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల రెండవ దశ డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

పాడేరు, నవంబర్7, (ప్రభాతవార్త)

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండవ దశ డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.వినుము చిట్టి అబ్బాయి సోమవారం పేర్కొన్నారు. ఆన్‌లైన్లో సీటు పొందిన వారు ఈనెల 9,11వ తేదీ లోగా కళాశాలకు వచ్చి అడ్మిషన్ పొందవలసిందిగా తెలియజేయడమైనదని డాక్టర్ వనము చిట్టబ్బాయి తెలియజేశారు.

## జలజీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయండి

**సబ్ కాంట్రాక్టరుకు పనులు అనుమతించకండి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



పాడేరు, నవంబర్ 7, (ప్రభాతవార్త)

జల జీవన్ మిషన్ కింద చేపట్టిన త్రాగు నీటి పథకాలను త్వరగా, సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. పనులలో నాణ్యత లేకుంటే సహించేది లేదని హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ జల జీవన్ మిషన్, ఆర్ డబ్ల్యు ఎస్ పనుల ప్రగతిని సమీక్షించిన కలెక్టర్ మాట్లాడుతూ, రూ.ఐదు లక్షల కన్నా తక్కువ, రూ.ఐదు లక్షల కన్నా ఎక్కువ ఖర్చుతో చేపట్టిన పనుల ప్రగతిపై ఆరా తీశారు. అదేవిధంగా ఒక్కో కంట్రాక్టర్ ఎన్ని పనులు చేస్తున్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా ఒక్కో కంట్రాక్టర్ నాలుగు పనులు కన్నా ఎక్కువ అప్పగించవద్దని, క్లాస్ -1 కంట్రాక్టర్ ఐతే గరిష్టంగా పది పనులు మించి అప్పగించావద్దని ఆదే శించారు. ఎక్కువ పనులు తీసుకున్న కాంట్రాక్టర్లు సబ్ కాంట్రాక్టు ఇవ్వటం వల్ల నాణ్యతా ప్రమాణాలు తగ్గుతాయని, అంతే కాకుండా పనులు సకాలంలో పూర్తి కావని అభిప్రాయపడ్డ కలెక్టర్ సబ్ కాంట్రాక్టర్లను అనుమతించరాదని సూచించారు. ఆర్‌డబ్ల్యుఎస్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి.లీలా కృష్ణ, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్లు చంద్ర కిరణ్, ఎం.జయరాం, జిఆర్ హెచ్ రాజు, గోపాల కృష్ణ, ప్రకాష్, సహాయ కార్య నిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మలకపోలం గిరిజన ఆశ్రమ పాఠశాలలో అధికారులు పర్యవేక్షణ చేయండి: ఎస్ఎఫ్ఐ



పాడేరు, నవంబర్7, (ప్రభాతవార్త)

పాడేరు మండల పరిధిలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సం దర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకోవడం జరిగింది. ఇక్కడ ప్రధాన ఉపాధ్యాయులు వారానికి పాఠశాలలో నాలుగు రోజులు మాత్రమే ఉంటారని, మిగతా రోజులు ఉండరని, విద్యార్థులు తెలియజేశారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు పేర్కొన్నారు. మెనూలో రోజు రొటీన్ కూరలు పెడుతున్నారనీ, పూర్తిగా మెనూ ఇంప్లిమెంటేషన్ కావడం లేదని విద్యార్థులు చెప్పారన్నారు. పాఠశాలలో 157మంది విద్యార్థులు ఉండగా 76మంది విద్యార్థులు ఇంటికి వెళ్లారని చెప్పటం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యత రహితంగా ఉన్నారని, ఊరెళ్ళ విద్యార్థుల్ని వాళ్ల తల్లిదండ్రులకు ఫోన్ చేసి పాఠశాలకు తీసుకురమ్మని చెప్పే ప్రయత్నం జరగ డం లేదన్నారు. ఇది ఇలా జరగటానికి గిరిజన సంక్షేమ అధికారులు పర్యవేక్షణ లేకపోవటంతో విద్యార్థులకు ఇబ్బంది జరుగుతుందని ప్రభు డిమాండ్ చేశారు.

## నవజీవన్‌పూర్ చిల్డ్రన్స్ హాస్టల్‌ను ప్రారంభించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, నవంబర్7,(ప్రభాతవార్త)

సోమవారం పాడేరు పట్టణం గుడివాడలో అనాధ పిల్లల కోసం, తిరుపతి నవజీవన్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన నవజీవన్ పూర్ చిల్డ్రన్స్ హాస్టల్‌ను పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అనాధ పిల్లల కోసం, తిరుపతి నవజీవన్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన తిరుపతి నవజీవన్ ట్రస్ట్ వారిని అభినందిస్తూ, చాలా గొప్ప కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వంజంగి త్రినాధ్ నాయుడు, వైసిపి బిసి సెల్ అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అందుబాటులోకి వీర్య నాలికలు సద్వినియోగ పరుచుకోండి



మాడుగుల నవంబర్ 7 (ప్రభాతవార్త)

రైతుల సౌకర్యార్థం మాడుగుల ప్రాంతీయ పశువైద్యాశాల పరిధిలో గల మాడుగుల చీడికాడ మం డలంలో గల రైతు భరోసా కేంద్రంలో వీర్య నాలి కలు అందుబాటులోకి తెచ్చామని వాటిని పాడి రైతులు సద్వినియోగపరుచుకోవాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి బి రామారావు రైతు లకు సూచించారు. సోమవారం ఆయన మాడుగుల ప్రాంతీయ పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వి చిట్టి నాయుడు తో కలిసి మాడుగుల చీడికాడ మండలాల్లో గల రైతు భరోసా కేంద్రాలలో గల పశుసంవర్ధక సహాయకులకు సెక్స్ సాటర్డే సిమెన్ పంపిణీ చేసిన సందర్భంగా వాళ్లు సూచనలు చేశారు. ఎంపిక చేసిన పశువులకు రెండేసి ఇంజక్షన్లు సరఫరా చేయబడునని చెప్పారు. ఒకకు ఇంజక్షన్ 1350 కాగా సబ్సిడీ రైతు ఎనిమిది వందల రూ.50 పోనూ, రైతు రూ.500 చెల్లించాలని సూచించారు. అయితే రెండు ఇంజెక్షన్లు చేసినప్పటికీ ఆడ పెయ్యి పుట్టకపోతే తిరిగి రూ.500 చెల్లించబడునని, ఒకవేళ మగదూడ జన్మిస్తే రూ.26 చెల్లించబడునని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు.

## శివనామ స్వరంతో మార్మోగిన శివాలయాలు

**రెండవ వారం భక్తులు కిటకిట**



మాడుగుల నవంబర్ 7 (ప్రభాతవార్త)

కార్తీక మాసంలో రెండవ వారం అయినా సోమవారం శివాలయాలన్ని శివనామ స్మరణతో మారి మోగిపోయాయి. తెల్లవారుజామున 3 గంటల నుంచి ఆలయాల వద్ద భక్తుల తాకిడి కనిపించింది. మాడుగుల గల స్వర్గ లింగేశ్వర స్వామి, ఉబ్బలింగేశ్వర స్వామి, కృష్ణ భోపాలేశ్వర స్వామి, భీమలింగేశ్వర స్వామి, వాసవి శివాలయాల్లో పెద్ద ఎత్తున సోమవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు దీపార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మాడుగులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకుని కార్తీక వన సమారాధన కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. మండలంలో గల ఎం.కోడూరు శివాలయంలో కూడా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే కృష్ణం పాలెం జంపిన ఎం కృష్ణాపురం పిట్టగడ్డ కేజే పురం వీరవెల్లి తదితర గ్రామాల్లో గల భీమలింగేశ్వర స్వామి ఆలయాల్లో రెండో సోమవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.

## కలెక్టర్ దృష్టికి వడ్డాది వంతెన సమస్య



మాడుగుల నవంబర్ 7 (ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో ఇటీవల దెబ్బతిన్న వంతెనను సోమవారం పరిశీలించిన గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఎం.డి సన్యాసి నాయుడు, వచ్చే నెలలో షుగర్ ఫ్యాక్టరీ గానుగట ప్రారంభిస్తున్నందున ఇదే వంతెన మీదుగా సుమారు 7 కటాల తాలుక 70 వేల టన్నుల చెరుకు లారీలు వెళ్ళవలసి ఉంటుందనీ చెప్పారు. ఈ వంతెన మరమ్మతులకు ఫ్యాక్టరీ నుండి సహాయం అందించేలా చైర్‌పర్సన్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు.


## శాప్ ఆధ్వర్యంలో సిఎం కప్ పోటీలకు క్రీడాకారుల ఎంపికలు



యలమంచిలి, నవంబర్ 7 (ప్రభాతవార్త)

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి బోదెపు గోవింద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ మంగళవారం యలమంచిలి ప్రభుత్వ కళాశాల మైదానంలో రాష్ట్ర క్రీడా మంత్రిత్వ శాఖ శాప్ ఆధ్వర్యంలో సీఎం కప్ నియోజకవర్గ స్థాయిల క్రీడాకారుల ఎంపిక జరగనున్నట్లు తెలియజేశారు. కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్‌ల క్రీడాంశాల్లో యలమంచిలి నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి మండల స్థాయిలో ఎంపిక కాబడిన టీమ్స్ నియోజకవర్గ స్థాయిలో ఎంపిక కాబడిన టీమ్‌లకు, జోనల్, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు (యువతీ, యువకులు) వారి ఆధార్ కార్డు జిరాక్స్‌తో మంగళవారం ఉదయం 9.00 గంటలకు హాజరవ్వాలని తెలియజేశారు. క్రీడాకారుల ఎంపిక పోటీలను పాఠశాల విద్యాశాఖ వ్యాయమ ఉపాధ్యాయులు నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, రమేష్, రాంబాబులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మందుల దుకాణ యజమానులకు పలు సూచనలు



యలమంచిలి, నవంబర్ 7 (ప్రభాతవార్త)

సబ్ డివిజన్ పరిధిలో గల పొలాలలో సోమవారం నాడు ఇంచార్జ్ ఏడీఏ ఉమాదేవి సుడిదోమ ఉధృతిని పరిశీలించిన ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ గ్రామాల్లో ఉన్న ఆర్బికేలలో పనిచేస్తున్న విఎఎలు సిఫార్సు చేసిన మందులను మాత్రమే పిచికారి చేయాలని సూచించారు. అనంతరం యలమంచిలి పట్టణంలో గల వ్యవసాయానికి సంబంధించిన పలు మందుల దుకాణాలను పరిశీలించి వ్యవసాయ అధికారులు సిఫార్సు చేసిన మందులను మాత్రమే రైతులకు అమ్మడంతో పాటుగా విధిగా బిల్లులు ఇవ్వాలని అలాగే అనుమతులు లేని బయో ఫెర్టిలైజర్స్ ను వాడరాదన్నారు. అనంతరం సుడిదోమ నివారణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ దేవుడు, రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పిడీఎస్ బియ్యం పట్టివేత

యలమంచిలి, నవంబర్7 (ప్రభాతవార్త)

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పక్కా సమాచారం మేరకు శనివారం దాడి చేసి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సోమవారం తెలియజేశారు. మండలంలో పులపర్తి గ్రామానికి చెందిన ఒక వ్యాపారి తన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 3,250 కేజీల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు వచ్చిన పక్కా సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహించి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని 6 ఎ కేసు నమోదు చేసి,తదుపరి ఉత్తర్వులు ప్రకారం స్థానిక ఎమ్ఎల్ఎస్ పాయింట్‌లో భద్రపరిచి రశీదు తీసుకున్నట్లు తెలిపారు. ఆర్ఐ విష్ణు, విజిలెన్స్ అధికారులు ఉన్నారు.

08-11Pg5exHMNWJQEP:Layout 1 11/8/22 12:18 AM Page 1





## యుపి అంబేద్కర్‌నగర్‌లో మహిళలపై విరిగిన పోలీస్ లాఠీ

**లక్నో, నవంబరు 7:** ఉత్తరప్రదేశ్‌లో మహిళలపైపోలీసులు లాఠీలు ఝుళిపించారు. వారిని కొడుతూ చెదరగొట్టారు. అంబేద్కర్‌నగర్‌జిల్లా జలాల్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ ప్రాంతంలో కొందరు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. ఆ విగ్రహాన్ని కొందరు ధ్వంసంచేసారు. దానికి వ్యతిరేకంగా మహిళలు నిరసన వ్యక్తంచేసారు. తీవ్రస్థాయిలో ఆందోళనకు దిగారు. అక్కడకు వెళ్లినపోలీసులు వారిని చెదరగొట్టారు. లాఠీలతోనే కాకుండా పైపులు, కట్టెలతోకూడా వారిపై విరుచుకుపడ్డారు. ఒక మహిళ తలపై బలమైన గాయం తగలడంతో ఆమె స్పాట్‌లోనే పడిపోయింది. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలోవైరల్ అయింది. ఆ విడియోను చూసిన చాలామంది పోలీసులు మహిళలపట్ల ప్రవర్తించిన తీరును తప్పుపడుతున్నారు. పోలీసులు ఈ విధంగా వ్యవహరించడం రికారుచేస్తున్నారు. అయితే దీనిపై పోలీసుల వాదన వేరేగా ఉంది. మహిళలు తమపై ఇటుకలతో దాడిచేసారని పోలీసులు చెప్పారు. అంతేకాదు ఓ మహిళా అధికారిని జుట్టుపట్టుకుని కొట్టారని ఆరోపించారు. ఆక్రమంలోనే తాము లాఠీలకు పనిచెప్పామని అన్నారు. కొందరు నిరసన కారులు పోలీసులపైనా దాడిచేసి ధ్వంసం చేసారని అంబేద్కర్‌నగర్‌పోలీస్ అధికారి అజిత్‌కుమార్‌సిన్హా తెలిపారు. పరిస్థితి అదుపులోకి తీసుకురావడానికి మైనర్‌ఫోర్స్ ఉపయోగించాల్సి వచ్చిందని ఆయన తెలిపారు.



## మోర్బీ ఘటనపై గుజరాత్ హైకోర్టు విచారణ

### నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం

**గాంధీనగర్:** గుజరాత్‌లోని మోర్బీలో జరిగిన తీగల వంతెన దుర్ఘటనను ఆ రాష్ట్ర హైకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్థానిక అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనకు సంబంధించిన నివేదికను ఈ నెల 14లోగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గుజరాత్ హైకోర్టు ఆదేశించింది. బ్రిటిష్ కాలంనాటి తీగల వంతెన అక్టోబర్ 30న మచ్చూ నదిలో కూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 135మంది ప్రాణాలు కోల్పోయారు. వంతెన కూలిన దుర్ఘటనకు సంబంధించిన వార్తలను పత్రికల ద్వారా తెలుసుకున్న హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర హోంశాఖ, మోర్బీ మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్‌తోపాటు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు హైకోర్టు చీఫ్ జస్టిస్ అరవింద్‌కుమార్, జస్టిస్ అశుతోష్‌శాస్త్రితో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. దీనికి సంబంధించిన పూర్తి నివేదికను ఇవ్వాలని మానవ హక్కుల కమిషన్‌కు సూచించింది. తదుపరి విచారణను ఈ నెల 14న చేపడ్తామని తెలిపింది. ఇప్పటికే ఈ ఘటనకు బాధ్యులుగా గుర్తించిన వారిపై గుజరాత్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. స్థానిక మున్సిపల్ చీఫ్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేసింది. వంతెనకు మరమ్మతులు నిర్వహించిన కంపెనీకి సంబంధించిన 9మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## హత్యాచార కేసులో ఆ ముగ్గురూ నిర్దోషులే: సుప్రీం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** పదేళ్ల కిందట దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఓ సామూహిక అత్యాచారం, హత్య కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ముగ్గురు దోషులకు ఢిల్లీ హైకోర్టు విధించిన మరణశిక్ష పడగా, వారిని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం నిర్దోషులుగా ప్రకటించింది. 2012లో ఢిల్లీలోని ఛావ్లా ప్రాంతంలో ఓ 19 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం, హత్యకు గురైంది. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఢిల్లీ పోలీసులు ఉత్తరాఖండ్‌కు చెందిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన రవి కుమార్, రాహుల్, వినోద్ అనే యువకులు ఆ యువతిని కిడ్నాప్ చేసి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారని దర్యాప్తులో తేలింది. అత్యాచారం తర్వాత ఆమెను అత్యంత పాశవికంగా చిత్రహింసలు పెట్టి చంపినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. హతురాలి మృతదేహాన్ని హర్యానాలోని ఓ పొలంలో గుర్తించారు. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ కేసులో మొదట విచారణ జరిపిన ట్రయల్ కోర్టు, ముగ్గురు నిందితులను దోషులుగా నిర్ధారించి మరణ శిక్ష విధించింది. ఈ తీర్పును సవాల్‌చేస్తూ నిందితులు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, ట్రయల్ కోర్టు తీర్పును సమర్థించింది. ఈ హత్యాచార ఘటన అత్యంత అరుదైనదిగా అభివర్ణించిన హైకోర్టు, నిందితులకు ఉరిశిక్ష ఖరారు చేస్తే 2014లో తీర్పు వెలువరించింది. అయితే ఈ ముగ్గురు దోషులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం దోషుల ఉరిశిక్షలను రద్దుచేసి, వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ సంచలన తీర్పునిచ్చింది.

## ఆడపిల్ల జన్మిస్తే ఆ ఆస్పత్రిలో ఫీజు లేదు..!

### ఉచిత సేవలందిస్తున్న పుణే డాక్టర్



**పూణె:** పూణెకు చెందిన ఓ వైద్యుడు తన ఆస్పత్రిలో ఆడపిల్లలు జన్మిస్తే ఫీజులు మాఫీ చేస్తున్నారు. పూణె నగరంలోని హడప్సర్ ప్రాంతంలో మెటర్నిటీ కమ్ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్‌ను నడుపుతున్న డాక్టర్ గణేశ్‌రఖ్ 11 ఏళ్ల క్రితం 'బేటీ బచావో జనాందోళన్' పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకూ తన ఆస్పత్రిలో 2430మంది ఆడపిల్లలు జన్మించారని ఆయన తెలిపారు. అంతేగాక, ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాక ఆడపిల్లల కుటుంబ సభ్యులను ఆహ్వానించి వారి ఇళ్లకు చేర్చే బాధ్యత కూడా చేపట్టారు. ఆడపిల్లలు పుడితే చూడటానికి కూడా ఇష్టపడని సమాజంలో ధోరణిలో మార్పు తెచ్చేందుకే ఈ మిషన్‌ను ప్రారంభించానని డాక్టర్ గణేశ్‌రఖ్ తెలిపారు. ఇప్పుడు తమ వైద్య సంస్థ మెడికేర్ హాస్పిటల్‌తో 4 లక్షల మందికిపైగా వైద్యులు, 13 వేల సామాజిక సంస్థలు, 25 లక్షలమంది వాలంటీర్లు కలిసి పని చేస్తున్నారని గణేశ్‌రఖ్ తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 930, మృతులు 2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,61,516

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 930 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,61,516కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,16,492 మంది కోలుకోగా 14,515మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,509కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,33,403కి చేరగా,79,83,449మంది వరకు కోలుకున్నారు.1,48,394మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,23,222కి చేరింది. అందులో 67,49,131మంది కోలుకున్నారు.71,422మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,649కి చేరింది.అందులో 40,27,418మంది కోలుకున్నారు.40,300మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,92,810కి చేరింది.అందులో 35,53,707మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# సిబిఐ సాక్షిగా మారిన లిక్కర్ బిజినెస్‌మాన్!

### మలుపులు తిరుగుతున్న ఢిల్లీ ఎక్సైజ్‌కేసు



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ఢిల్లీ మద్యంపాలసీ అవినీతి అవకతవలకు సంబంధించిన కేసులో నిందితుడిగా ఉన్న వ్యాపారి ఇపుడు ప్రభుత్వం తరపు సాక్షిగా మారారు. సిబిఐ తన దర్యాప్తులో భాగంగా సిటీ కోర్టులో ఈ సమాచారం దాఖలుచేసింది. ఢిల్లీ డిప్యూటీ సిఎం మనిష్ సిసోడియా కూడా ఈకేసులో నిందితునిగా ఉన్న సంగతి తెలిసిందే. బిజినెస్‌మాన్ దినేష్ అరోరాకు ఢిల్లీకోర్టు గతవారంలోనే ఢిల్లీకోర్టు బెయిల్ మంజూరుచేసింది. అయితే సిబిఐ ఆ బెయిల్‌ను వ్యతిరేకించింది. సోమవారం దాఖలుచేసిన ఈకేసులో అరోరా ఈకేసులో తమకు సాక్షిగా ఉన్నారని తెలిపింది. వ్యాపారి దర్యాప్తునకు సహకరించారని, కీలకమైన సమాచారం ఇచ్చారని సిబిఐ వెల్లడించింది. ఢిల్లీ ప్రభుత్వం ఒక కొత్త మద్యం విధానాన్ని ప్రవేశపెట్టింది. దేశరాజధానిలో మద్యం విక్రయాలపై కొత్తపద్ధతిని తెచ్చింది. అయితే లెఫ్టినెంట్ గవర్నర్ అభ్యంతరాలు వ్యక్తం చేసారు. పలుసందేహాలు వ్యక్తంచేస్తూ సిబిఐ దర్యాప్తునకు లేఖరాసారు. అరవింద్‌కేజ్రీవాల్ ప్రభుత్వం ఈ కొత్త మద్యం పాలసీని రద్దుచేసి పాత విధానాన్నే పునరుద్ధరించింది. లెఫ్టినెంట్ గవర్నర్ ప్రమేయం వల్లనే తమ ప్రభుత్వం వేలకోట్ల రూపాయల రాబడిని కోల్పోయిందని, కొత్తపాలసీ ఫలితాల వెల్లడి కాకముందే గవర్నర్ జోక్యం పెచ్చుమీరిందని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీ నాలు గునుంచి ఐదువేలకోట్ల రాబడిని తెస్తుం దని అంచనా వేసింది. అయితే అమలు కు రెండురోజులముందే లెఫ్టినెంట్ గవర్నర్ అనేక మార్పులను సూచిం చారు. 300 నుంచి 400 షాపులు ఈ సవరణల వల్ల ప్రారంభించలేని పరిస్థితి నెలకొంది.వారి లైసెన్సు ఫీజులు, రెవె న్యూ కూడా రాలేదని ఆప్ వాదించింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజుల ముందే సిబిఐ తన దర్యాప్తునుప్రారంభించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ఇదే అదునుగా తన విమర్శలు సంధించారు. లెఫ్టినెంట్ గవర్నర్ కేంద్రానికి పావుగా పనిచేస్తున్నారని,తమ పార్టీప్రభుత్వాన్ని దెబ్బతీయడంద్వారా ఆప్‌ను గుజరాత్ ఎన్నికలకు వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. మోడీ, అమిత్‌షాల స్వరాష్ట్రం గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ గట్టిపోటీ ఇస్తున్న సంగతి తెలిసిందే.

# ప్రధాని సమక్షంలో ఒక్కటైన 551 జంటలు



**గాంధీనగర్:** ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో 551 జంటలు వివాహబంధంతో ఒక్కటయ్యాయి. గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో జరిగిన సామూహిక వివాహ కార్యక్రమానికి హాజరైన ప్రధాని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఓ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జవహర్ మైదానంలో శ్రీ పాపా ని పర్ణీ పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జంటల్లో వధువులంతా తండ్రిని కోల్పోయినవారే కావడం గమనార్హం.

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ నూతన జంటలు సమాజ హితం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుజరాత్ క్రమక్రమంగా సామూహిక వివాహాల సంస్కృతిని అలవరచరుకుంటోంది. గతంలో ప్రజలు గొప్పలకుపోయి అప్పు చేసి పెద్ద మొత్తాల్లో ఖర్చు చేసి పెళ్లి వేడుకలు నిర్వహించేవారని ప్రధాని గుర్తు చేశారు. ఇప్పుడు ఖర్చు తగ్గించాలన్న చైతన్యం వచ్చింది. ఈ క్రమంలోనే సామూహిక వివాహాలవైపు మొగ్గు చూపుతున్నారని ప్రధాని అన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన వంతుగా సామూహిక వివాహ కార్యక్రమాలకు హాజరై ప్రోత్సహించానని ప్రధాని గుర్తు చేశారు. సామూహిక వివాహాల్లో ఒక్కటైన జంటల్లో కొందరు..ఇంటికెళ్లాక బంధువుల ఒత్తిడితో మరోసారి వేడుకలు నిర్వహించడం కూడా తన దృష్టికి వచ్చిందని, అలా చేయొద్దని ప్రధాని హితవు పలికారు. అందుకు అయ్యే ఖర్చును మీ పిల్లల కోసం పొదుపు చేయాలని సూచించారు. ఆహార వృథాను అరికట్టడం, పొడి చెత్తను వేరు చేనయడంలాంటి చర్యలతో సమాజ హితం కోసం కృషి చేయాలని నూతన వధూవరులకు ప్రధాని సూచించారు.

# అమెరికా, దక్షిణ కొరియా వైమానిక కసరత్తులు

**ప్యాంగ్యాంగ్, నవంబరు 7:** ఉత్తరకొరియా గతవారమే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిన విషయం విదితమే. దీంతో అమెరికా దక్షిణ కొరియా తమ ఉమ్మడి వైమానిక దళ విన్యాసాలతో ఉత్తరకొరియాకి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చాయి. ఈ విషయమై ఉత్తర కొరియా చాలా గట్టిగా ప్రతి స్పందించింది. దీన్ని ఉత్తర కొరియా ఉద్దేశపూర్వంగా బహిరంగంగా రెచ్చగొట్టే చర్యగా అభివర్ణించింది. యుద్ధ సన్నాహాల్లో భాగంగానే ఇలా చేస్తుందంటూ సీరి యస్ అయింది. ఈ విన్యాసాల వల్ల ప్రపంచానికి ఎలాంటి ముప్పు ఉండ దంటూ ఉత్తర కొరియా వ్యాఖ్యలను కొట్టిపారేసింది అమెరికా. వైమానిక దళ స్థావరాలపై దాడులు జరిపే బాలిస్టిక్ క్షిపణులతో పాటు శత్రు విమానాలను ధ్వంసం చేసే విన్యాసాలను కూడా ప్రాక్టీస్ చేసినట్లు ఉత్తరకొరియా పేర్కొంది. ఈ విషయమై సుమారు 500 విమానాలతో ఉత్తరకొరియా ఒక భారీ కంబాట్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపింది. అంతేకాకుండా సైనిక కార్యకలాపాలకు సంబంధించిన చిత్రాలను కూడా విడుదల చేసింది. విజిలెంట్ స్మార్మ్ వంటి వైమానిక విన్యాసాలను ఉత్తరకొరియా చాలా సీరియస్‌గా తీసుకుంది. ఎందుకంటే వైమానిక దళంపరంగా ఉత్తరకొరియా చాలా బలహీనంగా ఉంటుంది. వాస్తవానికి ఉత్తరకొరియా వద్ద ఉన్న యుద్ధ విమానాల కంటే యుఎస్ దక్షిణ కొరియాల వద్ద ఉన్న విజిలెంట్ స్టార్మ్ ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్‌లతో పాటు అత్యంత ఆధునిక యుద్ధ విమా నాలు ఉన్నాయి. అందువల్లే ఈ వైమానిక విన్యాసాల విషయంలో ఉత్తరకొరియా మండిపడుతోంది. అదీగాకుండా ఉత్తర కొరియా గతవారం వరుస క్షిపణి ప్రయోగాల దృష్ట్యా యుఎస్ దక్షిణ కొరియాలు ఈ విన్యాసాలను ఒకరోజు పొడిగించారు. దీంతో ఉత్తర కొరియా దీన్ని వార్ రిహార్సిల్స్ అంటూ గగ్గోలు పెడుతోంది. అదీకాకుండా దక్షిణ కొరియా కంప్యూటర్ ఆధారిత మిలటరీ విన్యాసాన్ని కూడా సోమవారమే ప్రారంభించింది. ఉత్తర కొరియా బెదిరింపులకు తలొగ్గకుండా ఉండేలా తన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది దక్షిణ కొరియా.



# పర్యావరణ రక్షణలో పేద దేశాలకు అమెరికా, చైనా తమ వాటా చెల్లించాలి : ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్



**షర్మ్ ఎల్ షేక్:** వాతావరణ మార్పులపై పేద దేశాల పోరాటానికి అమెరికా, చైనా తదితర ఐరోపాయేతర సంపన్న దేశాలు తమవంతు ఆర్థికసాయం అందించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మేక్రాన్ కోరారు. యూరప్ దేశాలు మాత్రమే తమ వాటాలు చెల్లిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈజిప్టులోని షర్మ్ ఎల్ షేక్‌లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న వాతావరణ సదస్సు(కాప్ 27) సందర్భంగా సోమవారం సైడ్ లైన్స్‌లో ఆఫ్రికన్ వాతావరణ ప్రచారకులతో మాట్లాడుతూ మేక్రాన్ ఈ విజ్ఞప్తి చేశారు. తమవంతు వాటా చెల్లించాలని యూరప్‌యేతర ధనిక దేశాలపై ఒత్తిడి చేయాలని ఆయన వారికి సూచించారు.

కాలుష్యాలను తగ్గించడంలోనూ, పేద దేశాలకు ఆర్థిక సాయం విషయంలోనూ అమెరికా, చైనా ముందుకు రావాలని మేక్రాన్ కోరారు. ఈ రెండు దేశాలే వాతావరణంలోకి అధిక కాలుష్యాలు వెదజల్లాయన్నది గమనార్హం. వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించడం కోసం పేద దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థికంగా, సాంకేతికంగా సాయమందించడమే ఈసారి సదస్సులో ప్రధానాంశం కానున్నట్లు తెలుస్తోంది. ఆధునిక చరిత్రలో పర్యావరణాన్ని కాలుష్యం చేయడంలో ముందు వరుసలో ఉన్న అమెరికా, చైనాలాంటి దేశాలు.. అభివృద్ధి చెందుతున్న దేశాలకుసాయమందించాలని భారత్, బ్రెజిల్‌సహా పలు దేశాలు కొంతకాలంగాడిమాండ్ చేస్తున్నాయి. తాజాగా మేక్రాన్ వారితో గొంతు కలిపారు.

కర్బన ఉద్గారాలను అత్యధికంగా వాతావరణంలోకి వదిలిన చైనా తరఫున ఈసారి జరుగుతున్న సదస్సుకు ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరు కావడంలేదు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తన దేశంలో మంగళవారం జరిగే మధ్యంతర ఎన్నికల దృష్ట్యా కాస్త ఆలస్యంగా సదస్సుకు రాను న్నట్లు తెలుస్తోంది. కాప్ 27 శిఖరాగ్ర సదస్సులో దాదాపు 100మంది దేశాధినేతలు సోమ, మంగళవారాల్లో ప్రసంగించ నున్నారు. పర్యావరణ రక్షణ కోసం చేపట్టే చర్యల కారణంగా తమ దేశాలకు జరిగే ఆర్థిక నష్టానికి పరిహారం చెల్లించాలనే అంశాన్ని ఈసారి సదస్సుఎజెండాలో పెట్టించడం ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలు విజయం సాధించాయి.

## సత్యేంద్ర జైన్ నుంచి బెదిరింపులు: సుకేశ్ చంద్రశేఖర్



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ప్రస్తుతం ఓ కేసుకు సంబంధించి జైల్లో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సత్యేంద్ర జైన్, జైళ్ల శాఖ డిజిపి సందీప్ గోయల్ నుంచి తనకు బెదిరింపులు వస్తున్నాయని ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ఆరోపిం చాడు. ఈ మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవ ర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు లేఖ రాశాడు. ఈ వ్యవహారంపై వెంటనే సిబిఐతో దర్యాప్తు చేయించాలని కోరాడు. ఆ దర్యాప్తు పూర్తయితే ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, సత్యేంద్ర జైన్‌ల అసలు రూపం తెలుస్తుందని పేర్కొన్నాడు. ఒకవేళ దర్యాప్తు మొదలుపెడితే తాను వారితో భేటీ అయిన విషయాలు, క్యాష్‌ను ఎన్నిసార్లు అందచేసింది. ఎక్కడెక్కడ ఇచ్చింది ంటి సమాచారం కూడా ఇస్తానని తెలిపాడు. గతంలో తాను చేసిన ఫిర్యాదును బహిర్గతం చేయడంతో జైలు అధికారుల నుంచి తీవ్రమైన బెదిరింపులు ఎదుర్కొన్నట్లు సుకేశ్ వెల్లడించాడు. ఆప్ పార్టీ కార్యకర్తల నుంచి తనకు ముప్పు పొంచి ఉందని ఆరోపించాడు. సర్వారికి బెదిరిపోయి ఈ అభ్యర్థన చేయడం లేదు. నాపై ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోయింది. ఆప్ గురించి సమాచారం బయటపెట్టకముందే ఏదైనా అనుకోని ఘటన చోటు చేసుకోవచ్చు. ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తు చేయాలని ఆదేశించండి అని తన లేఖలో సుకేశ్ కోరాడు.


## రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదం: నలుగురి మృతి

**జైపూర్ :** రాజస్థాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు యువకులు చనిపోగా, ఒకరు గాయపడ్డారు. సోమవారం ఉదయం శ్రీగంగానగర్ జిల్లా అనూప్‌గఢ్ పట్టణంలో ఈ ప్రమాదం జరిగింది. యువకుల బృందం కారులో ఓ పుట్టినరోజు ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తుండగా డివైడర్ ఢీకొని బోల్తా పడింది. కారులో ఇరుక్కున్న మృతదేహాలను గ్యాస్ కట్టర్ సాయంతో బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందినవారిని జితేంద్ర(25),అంకుశ్(23),సాహిల్ జునేజా(22), రోహిత్(23)గా గుర్తించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వసీం అక్రమ్‌ను ఆస్పత్రిలో చేర్పించామని పోలీసులు తెలిపారు. జితేంద్ర, అంకుశ్‌లిద్దరూ సోదరులు.

## సంక్షేమం,అభివృద్ధి సిఎంకు రెండు కళ్లు

### ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబరు7, ప్రభాతవార్త :** రాష్ట్రం క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నప్పటికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజలకు తాను వాగ్దానం చేసిన విధంగా నడుచుకుంటున్నారని, సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా అధిక ప్రాధాన్యతనిచ్చారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు.ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలోని 12వ వార్డులోని ధనంబోడు కాలనీలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు ప్రభుత్వంఅందిస్తున్న ఫలాలకు సంబంధించిన వివరాల కరపత్రాలను అందజేశారు. ప్రస్తుతం వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకుని అప్పటికప్పుడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన మూడున్నర సంవత్స రాల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నందునే ప్రజలు అడుగడుగునా ఘనంగా స్వాగతం పలు కుతున్నారన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, ఆవాల భవానిప్రసాదు, లాహోరి బద్దునాయక్, పలువురు పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు. కాగా ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు స్థానిక ఏపిజె అబ్దుల్‌కలాం ఇండోర్ స్టేడియంలో జరుగబోయే జగ్గ య్యపేట నియోజకవర్గస్థాయి జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్లను ఉదయ భాను ఆవిష్కరించారు. ఉత్సాహవంతులైన యువతీ, యువకులు క్రీడల్లో పాల్గొనేందుకు జగనన్న క్రీడాసంబరాల మండలఇన్‌ఛార్జి శ్రీనివాస్ 7013419902, గంటా వెంకటేశ్వర్లు 9948225132 గాని సంప్రదించాలని సూచించారు.



జగ్గయ్యపేటలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఉదయభాను



## పాక్ పోలీసుల ఖాతాల్లోకి కోట్లకొద్దీ సొమ్ము!

### విస్తుపోతున్న పోలీస్ అధికారులు

**ఇస్లామాబాద్, నవంబరు 7:** పాకిస్థాన్‌లో పోలీసుల ఖాతాల్లోకి కోట్లు వచ్చిపడుతున్నాయి. వాళ్లకు తెలియకుండానే వారి ఖాతాల్లోకి కోట్లాది డబ్బు వచ్చిపడుతోంది. దాంతో ఆ పోలీసులే షాక్ అవుతున్నారు. తాజాగా కరాచిలో ఒక ఇన్వెస్టిగేటివ్ పోలీస్‌అధికారి అమీర్‌గోపాంగ్ ఖాతాలో తనజీతంతోపాటు రూ. 10కోట్లు జమ అయ్యాయి. అవి ఎక్కడనుంచి వచ్చిపడ్డాయో ఎవరు వేసారో తెలియదు. అయితే అంత డబ్బు ఉందని తెలుసుకున్న ఆయన విస్మయం చెందాడు. బ్యాంకు అధికారులు ఆతని అకౌంట్‌ని బ్లాక్‌చేసి ఇంత డబ్బు ఎలా క్రెడిట్ అయిందనే దానిపై దర్యాప్తు మొదలుపెట్టారు.అతని డెబిట్‌కార్డును కూడా స్తంబింప చేసారు. ఎటువంటి లావాదేవీలు జరపకుండా బ్యాంకు అన్ని రకాల చర్యలు తీసుకుంది. అయితే ఇలాగే మరో ముగ్గురుపోలీస్ అధికారులకు కూడా జరిగింది. లర్కానా ప్రాంతంలో ఉండే వారి ఖాతాల్లోకి రూ.5 కోట్లు చొప్పున డబ్బు జమఅయింది. అంతడబ్బు ఎలా వచ్చిందో తెలియక అయోమయంలో పడ్డారు. వెంటనే అంతడబ్బు ఎలా క్రెడిట్ అయిందో తెలుసుకునే పనిలో ఉన్నారు. మొత్తానికి పాకిస్థాన్‌లో పోలీసులు జాక్‌పాట్ కొడుతున్నారు. నిమిషాల్లోనే కోటీశ్వరులైపోతున్నారు.

## టాంజానియా విమాన ప్రమాదంలో 19 మంది మృతి

**టాంజానియా, నవంబరు 7:** టాంజానియాలో ఆదివారం జరిగిన ప్రమాదంలో 19 మంది చనిపోయారని ఆ దేశ ప్రధాని సోమవారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు దేశ ప్రజలందరి తరపున ఆయన సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రధాని కాసిం మజాలివా పేర్కొన్నారు. ఆదివారం 43 మందితో వెళుతున్న చిన్న విమానం విక్టోరియా సరస్సులో కూలిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో విమానంతో పాటు సరస్సులో పడిన 26 మంది ప్రయాణికులను కాపాడినట్లు ఆదివారం వార్తలు అందాయి. అయితే రెస్క్యూ బృందాలు కాపాడిన వాళ్లలో 24 మంది మాత్రమే తమ ప్రయాణికులను, మిగతా ఇద్దరు ప్రయాణికులు కాదని ఆ విమానాయన సంస్థ అధికారి ఒకరు వెల్లడించారు. ప్రెసిషన్ ఎయిర్ ట్రావెల్ కంపెనీకి చెందిన చిన్న విమానం ఒకటి ఆదివారం దార్ ఎ సలామ్ నుంచి బకోబా పట్టణానికి బయల్దేరింది. ఇందులో ఓ పసికందుతో పాటు 39 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ప్రయాణిస్తున్నారు. సాంకేతికలోపం వల్ల విమానం విక్టోరియా సరస్సులో కూలింది. ఆ చుట్టుపక్కల ఉన్న జనం వెంటనే స్పందించి చాలా మంది ప్రయాణికులను కాపాడారు. దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.



## తాలిబన్ వ్యవస్థాపకుని సమాధి గుర్తింపు

### తొమ్మిదేళ్ల పాటు రహస్యప్రాంతంలో సమాధి

**కాబూల్, నవంబరు 7:** తాలిబన్ వ్యవస్థాపకుడు ముల్లా ఓమర్‌సమాధి గురించి ఎట్టకేలకు తాలిబన్లు నోరువిప్పారు. తొమ్మిదేళ్లకిందట చనిపోయిన ఓమర్‌ను తాలిబన్లు ఒకరహస్యప్రాంతంలో సమాధిచేసారు. ట్విన్‌టవర్స్‌పై దాడి తర్వాత ఆఫ్ఘన్‌లో అమెరికా యుద్ధం ప్రారంభించడంతో అక్కడ తాలిబన్ల పాలన అంతమయింది. తదనంతర పరిణామాలతో తాలిబన్ వ్యవస్థాపకుడు ఆరోగ్యం గురించి నేక రూమర్లు చెలరేగాయి. అయితే 2015 ఏప్రిల్‌లోముల్లా ఓమర్ మరణంపై ప్రకటించిన తాలిబన్లు తమ నేత రెండేళ్లక్రిందటే చనిపోయినట్లు తెలిపారు. అయితే ఆయనను ఎక్కడ సమాధిచేసామనేదిమాత్రం వెల్లడించలేదు. తాలిబన్ అధికారప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ ఎఎఫ్‌పితో ఆదివారం మాట్లాడుతూ జబుల్ ప్రావిన్సుల్లోని సూరిజిల్లా ఓమర్జో సమీపంలో ఉన్న ముల్లాహ్ ఓమర్ సమాధివద్ద ఆయన వర్ధంతిరోజున సీనియర్‌నాయకులు హాజరై నివాలులర్పించారని చెప్పారు. రెండుదశాబ్దాల తర్వాత అమెరికాసైన్యం ఆఫ్ఘన్‌నుంచి గత ఏడాది వైదొలగడంతో మళ్లీ అక్కడ తాలిబన్ల శకం మొదలయింది. దేశాన్ని అనేకమంది శత్రువులు ఆక్రమించుకోవడంతో సమాధికి ఎటువంటిముప్పు రాకుడదన్న కారణంతో ఆప్రాంతాన్ని రహస్యంగా ఉంచామని, కేవలం కొందరుసన్నిహిత కుటుంబసభ్యులకు మాత్రమే తెలుసని ముజాహిద్ తెలిపారు. సమాధికి సంబంధించిన ఫోటోలను అధికారులు విడుదలచేసారు.

తెలుపురంగులో ఉన్న ఇటుకలతో సమాధినిర్మించి అందుకు రక్షణగా ఆకుపచ్చ రంగులో ఉండే ఇనుపగ్రిల్స్ ఉంచారు. ప్రస్తుతం సమాధి సందర్శనకు ఎలాంటి ఇబ్బందిలేదని ముజాహిద్ తెలిపారు. చోమర్‌మరణించే సమయానికి ఆయన వయసు సుమారు 55 ఏళ్లు ఉంటుంది. దశాబ్దకాలం పాటు సోవియట్ ఆక్రమణ తర్వాత దేశంలో చెలరేగిన అంతర్యుద్ధాన్ని తిప్పి కొట్టడానికి 1993లో తాలిబన్‌ను ముల్లా ఓమర్‌స్థాపించిన సంగతి తెలిసిందే. ఆతని నాయకత్వంలోనే ఇస్లామిక్‌పాలన అత్యంత కఠినమైన సంస్కరణలను ప్రవేశపెట్టింది. మహిళలను బహిరంగప్రదేశాల్లో నిషేధించడం ఉరిశిక్షలు కొరడాలతోకొట్టడం సహా కఠినమైన బహిరంగశిక్షలను అమలుకు తెచ్చారు. పంజ్‌షేర్‌లోయలోని రెసిస్టెన్స్ హీరో అహ్మద్‌షా మసూద్ సమాధి ధ్వంసం చేసినట్లు వచ్చిననివేదికలను ప్రావిన్షియల్ తాలిబన్ అధికారులు ఖండించిన మరునాడే ఓమర్ వర్ధంతి జరిగింది. మసూద్ సమాధి ధ్వంసంచేసిన చర్య నిజమైతే నిందితులు శిక్షనుంచి తప్పించుకోలేరని ముజాహిద్ స్పష్టంచేసారు.

## ప్రపంచదేశాల్లో 63,78కోట్లకు పెరిగిన కేసులు

### 66.05 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 63.78 కోట్లమందికి కరోనాసోకి 66.05 లక్షలమంది చనిపోయారు. మరో 35,976 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.75కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 23.51 కోట్లకుపైగా ఉంటే వారిలో 19.46 లక్షలమంది చనిపోయారు. మరో 7690 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.67 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.81 కోట్ల మందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.55 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 11.36కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.32 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.47కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 14.90లక్షలమంది చనిపోయారు. మరో 9395 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 18.79కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.61 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.33 లక్షలమందిచనిపోయారు. మరో 10,102 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,32,477 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,935మందిచనిపోయారు. మరో 1.20 కోట్లకుపైగా రికవరీకాగ ఆఇప్పటికీ 4,15,011 మంది వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,748మందిచనిపోయారు. రికవరీలు 1.25కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,48,367 మందిపరిస్థితి మరింత విషమించినట్లు తేలింది.

# మా కుటుంబానికి ఇదో స్పెషల్ సినిమా ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్

అల్లు శిరీష్, అనూఇమ్మాన్యుయేల్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం ఊర్వశివో రాక్షసివో.. ఈచిత్రానికి విజేత సినిమా ఫేమ్ రాకేష్ శశి దర్శకత్వం వహించారు.. మెగా నిర్మాత అలు అరవింద్ సమర్పణలో జీఎ 2 పిక్చర్స్ బ్యానర్‌పై ధీరజ్ మొగిలినేని ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రం నవంబర్ 4న విడుదలై మంచి విజయం అందుకుంది..అందులోభాగంగా సినిమా సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హాజరయ్యారు.అనంతరం అల్లు అర్జున్‌మాట్లాడారు.. ఈ



సినిమాను హిట్ చేసిన ప్రేక్షక దేవుళ్లకు థాంక్స్ అన్నారు. మా కుటుంబానికి ఇదో స్పెషల్ సినిమా అన్నారు. దీని తర్వాత ఎన్ని సినిమాలు వచ్చినా.. ఈసినిమా మా కుటుంబానికి ఒక స్వీట్‌మెమొరీ అన్నారు.. మాకు హిట్ ఇచ్చిన రాకేష్ శశికి థాంక్స్ అన్నారు.. ఈసినిమా రివ్యూస్‌లో కూడ శిరీష్ నటన గురించి చూస్తుంటే ఆనందం అన్పించిందన్నారు. పుష్ప1 తగ్గేదేలే అంటే.. పుష్ప2 అసలు తగ్గేదేలే అనేట్టుగా ఉండబోతోందని అన్నారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, పాన్‌స్టార్‌గా ఎదిగిన బనీ, ఇపుడిప్పుడే ఎదుగుతున్న శిరీష్ నాకు ఇంతకంటే ఆనందం ఏముంటుందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రాకేష్ శశి, నిర్మాత బన్నీవాసు, అనూఇమ్మాన్యుయేల్, అల్లు శిరీష్ తదితరులు మాట్లాడారు.

# 'బుట్టబొమ్మ' టీజర్ విడుదల

వరుస చిత్రాల నిర్మాణంలోనే కాకుండా, వైవిధ్యమైన చిత్రాల నిర్మాణ సంస్థగా టాలీవుడ్‌లో ప్రఖ్యాతిగాంచిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్ర్యూన్స్ ఫోర్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న మరో చిత్రం బుట్టబొమ్మ.. అవిక సురేంద్రన్, అర్జున్‌దాస్, సూర్య వశిష్టలు నాయిక, నాయికలుగా నిర్మిస్తున్న ఈచిత్రానికి నాగవంశీ ఎస్. సాయిసౌజన్య నిర్మాతలు.. శౌరి చంద్రశేఖర్ రమేష్






దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. కాగా సోమవారం ప్రముఖ దర శ్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా బుట్టబొమ్మ ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. ఆద్యంతం ఆకట్టుకుంటూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.. ప్రధాన పాత్రల తీరుతెన్నులు, అనిక సురేంద్రన్, అర్జున్‌దాస్, సూర్య వశిష్టల అభినయం ఆకట్టుకుంటోంది.. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమని తెలిపారు. సహజంగా సాగుతూ ఆకట్టుకుంటుందన్నారు. ప్రేమలోని పలు సున్నితమైన పార్శ్యాలను స్పృశిస్తూ చిత్ర కథ, కథనాలు ఉంటాయనానరు.. విడుదలైన ఈ వీడియోనుచూస్తే ఆయన మాటలు నిజమనిపిస్తున్నాయి.. గణేష్‌కుమార్ రావూరి మాటలు అందిస్తు న్నారు.. నిర్మాణం పనులు పూర్తికావచ్చాయి. విడుదల తేదీకి సంబంధించిన వరాలను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'హనుమాన్' టీజర్ రిలీజ్ డేట్

క్రియేటివ్ డైరెక్టర్‌ప్రశాంత్ వర్మ ఫస్ట్‌ఎవర్ ఒరిజినల్ ఇండియన్ సూపర్‌హీరోస్‌చిత్రం హనుమాన్'తో వస్తున్నారు. యంగ్ హీరోగా తేజ సజ్జ టైటిల్ రోల్ పోషిస్తున్నారు. అమృత అయ్యర హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ క్రేజీ పాన్‌ఇండియా చిత్రాన్నికె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు..



శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న ఈసినిమా టీజర్ విడుదల తేదీని ప్రకటించారు.. నవంబర్ 16న ఈచిత్రం టీజర్‌ను విడుదల చేస్తున్నామని తెలిపారు.. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదలచేశారు. పోస్టర్‌లో రంగుల చొక్కా, పంచె ధరించి ఒక కొండపై నిల్చుని శంఖం పూరిస్తూ తేజ సజ్జ కన్పించారు.పొడవాటి జుట్టు, గడ్డం, కంప్లీట్ బాడీ ట్రాన్స్ ఫర్మేషన్‌లో తేజ లుక్‌అద్భుతంగా ఉంది.. ఈచిత్రంలో ప్రత్యేక శక్తులు కలిగిన సూపర్ హీరోగా కన్పించనున్నారాయన.. వరలక్ష్మీ శరత్‌కుమార్, వినయ్ రాయ్, రాజ్ దీపక్ శెట్టి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తోంది..

# క్రైమ్ థ్రిల్లర్ మూవీగా అధర్వ

పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యంగ్‌హీరో కార్తీక్ రాజు ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న కొత్త చిత్రం అధర్వ.. క్రైమ్ థ్రిల్లర్ మూవీగా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోంది.. ఈసినిమాకు మహేష్ రెడ్డి దర్శకత్వం వహించారు.. సుభాష్ నూతలపాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు... నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో రాబోతున్న ఈచిత్రానికి విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. ఓవైపు షూటింగ్ జరుపుకుంటూనే ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు.. ఈసినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేశారు. తెలుగు, తమిళ, కన్నడ,మలయాళ భాషల్లో ఏకకాలంలో ఎంతో గ్రాండ్‌గా రూపొందుతున్న ఈసినిమాపై హైప్ తీసుకొచ్చారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది చిత్రం..హీరో కార్తీక్‌రాజు పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. సిమ్రాన్‌చౌదరి, ఐరా కీలకపాత్రల్లో కన్పించనున్నారు. అరవింద్ కృష్ణ, కబీర్‌సింగ్ దుహాన్, గగన్ విహారి,రామ్ మిట్టకంటి, కిరణ్ మచ్చ , మారి ముత్తు, ఆనంద్ విజయరామరాజు నటిస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.



# చెఫ్ అన్విత రవళి శెట్టి



యంగ్ టాలెంట్ నవీన్ పోలిశెట్టి, అందాల తార అనుష్కశెట్టి హీరో హీరోయిన్లుగా యూవీ క్రియేషన్స్ సంస్థ ఓచిత్రాన్ని నిర్మిస్తోంది.. ఈ సినిమాకు పి.మహేష్ బాబు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో అనుష్క చెఫ్ పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది.. కాగా సోమవారం అనుష్క శెట్టి పుట్టిన రోజుసందర్భంగా ఆమె ఈచిత్రంలో పోషిస్తున్న అన్విత రవళి శెట్టి క్యారెక్టర్ లుక్ పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఈ లుక్‌లో ఆమె కిచెన్‌లో డెలీషియస్ ఫుడ్ ప్రిపేర్ చేస్తున్నట్టు కన్పిస్తోంది. ఈస్పెషల్ పోస్టర్‌లో అనుష్కకు బర్త్‌డే గ్రీటింగ్స్ తెలిపారు.. వచ్చే ఏడాది వెండితెరపైకి ఈచిత్రం రాబోతోంది.. ఈ మూవీపై సినీ ప్రేమికుల్లోమంచి

# స్టార్‌భామ సమంత లేటెస్ట్ లుక్



సౌత్‌స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు.. తన తదుపరి చిత్రం 'యశోద'తో మళ్లీ ప్రేక్షకులకు చేరువకానున్నారు. ఈ శుక్రవారం ప్రపంచ వ్యాప్తగా థియేటర్లలో ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఇదిలా ఉండగా దీనికి ముందు ఆమె తన సోషల్ ప్రొఫైల్స్‌ను తీసుకుని ఆసక్తికరమైన విషయా లను ప్రకటించారు..కొద్దిరోజుల క్రితం ఆమె తనకరు మైయోసైటిస్ ఉన్నట్టు తెలిపారు. కాగా ఇవాళ యశోదను ప్రమోట్ చేస్తున్నాను..అంటూ పోస్ట్‌పెట్టారామె..ఈచిత్రంలో సమంతతో పాటు ఉన్ని ముకుందన్, వరలక్ష్మీశరత్ కుమార్,రావురమేష్, మురళీ శర్మ, సంపత్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీదేవి మూవీస్ పాన్‌ఇండియన్ మూవీగా నిర్మిస్తోంది.. హరి, హరీష్ దర్శకత్వం వహించారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. కాగా మరోవైపు సమంత లేటెస్ట్ లుక్ టాక్‌ఆఫ్‌ది టౌన్‌గా మారింది.. తను షేర్ చేసిన ఆ లుక్ ఫొటో వైరల్‌గా మారుతోంది..

# 'భేదియా' మూవీ నుంచి 'చిలిపి వరాలే ఇవ్వు..'



సూపర్‌హిట్ చిత్రాలను డిస్ట్రిబ్యూషన్ చేసిన గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ సంస్థ రీసెంట్‌గా కాంతార చిత్రంతో మంచి హిట్ అందుకుంది.. ఇపుడు వరుణ్ ధావన్ నటిస్తున్న భేదియా చిత్రంతో మరో హారర్-కామెడీ యూనివర్స్ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించటానికి సిద్ధమవుతోంది.. వరుణ్ ధావన్, కృతిసనోన్ నటిస్తు న్న ఈసినిమా నుంచి తుమ్కేరి అనే మొదటిపాట ఇటీవల విడుదలైంది. ఆ పాటకు మంచి స్పందన వచ్చింది. ఆ పాట విజయ వంతమైన తరుణంలో భేదియా నుంచి ఇపుడు ' చిలిపి వరాలే ఇవ్వు' అనే వీడియో సాంగ్‌ను అధికారి కంగా విడుదల చేశారు.. భేదియా చిత్రానికి సచిన్ జిగర్‌సంగీతం అంది స్తున్నారు..ఈ పాటను కార్తీక్ ఆలపించారు.. ఈ వీడియో సాంగ్ మంచి ఫీల్‌ను క్రియేట్ చేస్తోంది.. ఈచిత్రానికి అమితాబ్ భట్టాచార్య, యనమండ్ర రామకృష్ణ సాహిత్యం అందించారు. 2018లో వచ్చిన స్త్రీ, 2021లో వచ్చిన రూహి తర్వాత దినేష్ విజన్ యొక్క హారర్, కామెడీ యూనివర్స్‌లో వస్తున్న చిత్రమిది.. అమర్ కౌశిక్ దర్శకత్వం వహించారు. హిందీ, తమిళ, తెలుగులో పాన్‌ఇండియాస్థాయిలో నవంబర్ 25న థియేటర్లలోకి ఈచిత్రం రాబోతోంది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తెలుగులో గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా భేదియా చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు.

# ఈ స్పందన హ్యాపీగా ఉంది: సుధీర్

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న పక్కా మాస్ అండ్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ గాలోడు.. గౌహ్నా సిప్పి హీరోయిన్‌గా నటించింది, రాజశేఖర్‌రెడ్డి పులిచర్ల దర్శకత్వం వహించారు.. ప్రకృతి సమర్పణలో సంస్కృతి ఫిలింస్ ఈచిత్రాన్ని నిర్మింస్తోంది తాజాగా విడుదలైన ఈచిత్రం ట్రైలర్ మంచి హిట్‌టాక్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో సుధీర్



మాట్లాడుతూ, గాలోడు ట్రైలర్‌కుమంచి స్పందన వస్తోందన్నారు.. కోవిడ్ టైంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని సినిమాపూర్తిచేసి రిలీజ్‌కు రెడీగా ఉన్నామని తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన దర్శకుడికి థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రాజశేఖర్ పులిచర్ల, హీరోయిన్ గౌహ్నా సిప్పి తిదతరులుమాట్లాడారు. ఈచిత్రం నవంబర్ 18న గ్రాండ్‌గా రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'మాటల మాంత్రికుడు'కి బర్త్‌డే విషెస్




ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సోమవారం తన పుట్టినరోజు జరుపుకున్నారు. కాగా సూపర్‌స్టార్ మహేష్ బాబు తాజాగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబి 28 మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. హారిక, హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ ఎంతో భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇదిలా ఉంటే మహేష్, త్రివిక్రమ్ మంచి స్నేహితులు. త్రివిక్రమ్ పుట్టినరోజు సందర భంగా సూపర్‌స్టార్ మహేష్ బాబు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. 'నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న త్రివిక్రమ్ గారికి ప్రత్యేక శుభాకాంక్షలు.. మీరు ఎల్లపుడూ ఆనందం, ఆరోగ్యంతో వర్ధిల్లాలి ..' అంటూ స్పెషల్‌గా తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా పోస్ట్‌చేశారు. మహేష్ పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# కమల్‌హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో

రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ క్రేజీ కాంబినేషన్‌లో కమల్‌హాసన్ 234వ చిత్రం 2024లో థియేటర్లలో రాబోతోందని మేకర్స్ ప్రకటించారు.. ఇందులో కమల్‌హాసన్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రానికి మణిరత్నం దర్శకత వ్ం వహిస్తున్నారు.. ఈచిత్రానికి సంగీతం ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు.. ఇద్దరు దిగ్గజాలు మ్యూజికల్ కలయిక లో వచ్చిన నాయగన్ కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది.. దాదాపు 35 సంవత్సరాల తర్వాత మరోసారి ఆ



మ్యాజిక్ రిపీట్ కాబోతోంది.. కమల్‌హాసన్,మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. కమల్‌హాసన్ మాట్లాడుతూ, 35 సంవత్సరాలక్రితం మణిరత్నంతో పనిచేసినపుడు ఎంత ఉత్సాహంగా ఉన్నానో..ఇపుడు అంతే ఉత్సాహంగా ఉందన్నారు. ఒకేరకమైన మనస్తత్వంతో ఉన్న వారితో కలిసి పనిచేయటం గొప్ప ఉత్తేజాన్నిస్తోందన్నారు. ఈ ఉత్సాహంలో రెహమాన్ కూడ తోడుకావటం జరిగిందన్నారు.మిస్టర్ ఉదయనిధి స్టాలిన్‌తోకలిసి ఈ వెంచర్‌ను ప్రజంట్ చేయటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అన్నారు. దర్శకుడు, నిర్మాత మణిరత్నం మాట్లాడుతూ, కమల్‌సార్‌తో మళ్లీ కలిసి పనిచేయటం సంతోషంగా, గౌరవంగా, ఉత్సాహంగా ఉందన్నారు. నటుడు,నిర్మాత ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ, కమల్‌గారి 234వ చిత్రాన్ని ప్రజెంట్ చేయటం గొప్ప గౌరవం, ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. ఈ గొప్ప అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు అని అన్నారు. ఈచిత్రానికి సంబంధించిన మరిన్నివివరాలను త్వరలోనే తెలియజేస్తామన్నారు.

# నందమూరి కళ్యాణ్‌రామ్ 'అమిగోస్'



టాలీవుడ్‌లో డిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రాలను చేస్తూ డీసెంట్ ఫ్యాన్ బేస్‌ను క్రియేట్ చేసుకున్న హీరో నందమూరి కళ్యాణ్ రామ్.. రీసెంట్‌గా బింబిసార చిత్రంతో సూపర్ హిట్ సాధించారు. ఈ భారీ విజయం తర్వాత ఆయన హీరోగా నూతన దర్శకుడు రాజేందర్ రెడ్డితో తన తదుపరి చిత్రం చేస్తున్నారు. ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఎన్‌కెఆర్ 19 చిత్రానికి 'అమిగోస్' అనే టైటిల్‌ను సోమ వారం మేకర్స్ ప్రకటించారు.. విభిన్న మైన పాత్రలు, సినిమాలు చేసే హీరో కళ్యాణ్‌రామ్ నటిస్తున్న ఈచిత్రం టైటిల్ కూడ డిఫరెంట్‌గా ఉండటంతో అందరిలో ఓ క్యూరియాసిటీ క్రియేట్ అయ్యింది. నిర్మాణ కార్యక్రమాలు తుది దశకుచేరుకున్నాయి.. అమిగోస్ అనేది స్పానిష్ పదం.. ఓస్నేహితు డిని సూచించటానికి లేదా రిఫర్ చేయటానికి ఈ పదాన్ని ఉపయోగిస్తుంటారు. ఈ టైటిల్ అనౌన్స్ చేయటంతోపాటు స్టైలిష్ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ సినిమా కాన్సెప్ట్ ఏంటనే విషయాన్ని సూచిస్తోంది. కళ్యాణ్‌రామ్ పాత్ర మూడు షేడ్స్‌లో ఉంటుందనే విషయాన్ని ఈ పోస్టర్ ఎలివేట్ చేస్తోంది.. ఈ పోస్టర్‌తో సినిమాపైఉన్న అంచనాలను మేకర్స్ పెంచేశారు.. ఈ మూవీని వచ్చేఏడాది ఫిబ్రవరి 10న విడుదలచేస్తునానరు.. ఐనల్ షెడ్యూల్ చిత్రీకరణతో పాటు పోస్ట్‌ప్రొడక్షన్ పనులను పూర్తిచేయటంతో యూనిట్ బిజీగా ఉంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో కళ్యాణ్‌రామ్‌కు జోడీగా అషికా రంగనాథ్‌నటిస్తోంది.. గిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.

# ఫుల్ జోష్ సినిమా 'రాజయోగం'

సాయిరోనక్, అంకిత సాహ్, బిస్మి నాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం రాజయోగం.. ఈచిత్రాన్ని శ్రీ నవబాలా క్రియేషన్స్, వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్‌రావు నిర్మిస్తున్నారు. వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్‌గణపతి రూపొందిస్తున్నారు. తుది హంగులు హద్దుకుంటున్న ఈసినిమా డిసెంబర్ 9న విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈసినిమా టీజర్‌ను



విడుదల చేశారు. విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిర్మాత మణి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, ఆద్యంతం ఆకట్టుకునేలా ఈచిత్రం ఉంటుందన్నారు. మాటీమ్ అందరికీ రాజయోగం తెస్తుందని ఆశిస్తున్నామన్నారు. రెండు గంటలపాటు ఇంటిల్లిపాది నవ్వుకునేలాసినిమా ఉంటుందన్నారు. అవుట్ పుట్ చాలా బాగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అరుణ్ మురళీధరన్, హీరోయిన్ అంకిత సాహ్, హీరోయిన్ బిస్మి నాస్, దర్శకుడు రామ్ గణపతి, హీరో సాయిరోనక్ తదతరులు మాట్లాడారు. అజయ్ ఘోష్, ప్రవీణ్, గిరి, భద్రం, షకలక శంకర్, తాగుబోతు రమేష్ .చిత్రం శీను, తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

8-11Pg7exHMNWJQE:Layout 1 11/8/22 12:19 AM Page 1



# అనంత జిల్లా కలెక్టర్‌పై జెసి ప్రభాకర్‌రెడ్డి దురుసు ప్రవర్తన

**కలెక్టర్ గన్‌మెన్‌ను తోసేసిన జెసి**
**కలెక్టర్ ఎదుటే.. పేపర్లు విసిరేత**

**సజ్జలదిన్నె భూ వివాదమే దీనికి కారణం**

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ టీడీపీ నేత మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి అనంతపురం జిల్లా కలెక్టర్‌పై దురుసుగా ప్రవర్తించారు. భూ వివాదంపై మీరు ఏం చేశారంటూ పేపర్లు చూపిస్తూ వాగ్వివాదానికి దిగారు. కలెక్టర్‌తో వాగ్వివాదానికి జెసి ప్రభాకర్‌రెడ్డి దిగిన సమయంలో కలెక్టర్ గన్‌మెన్ జెసి ప్రభాకర్‌రెడ్డిని అడ్డుకునేందుకు యత్నించారు. ఈ సమయంలో జెసి ప్రభాకర్‌రెడ్డి రెండు చేతులతో గన్‌మెన్‌ను తోసేశారు. ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన ఎక్కడో కాదు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామానికి చెందిన కోట్లాది రూపాయలు విలువ చేసే 7 ఎకరాల ప్రభుత్వ భూములకు సంబం ధించి తాను ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1907 నుంచి అది ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉదని, అయితే ఎమ్మెల్యే చెప్పాడని ఆ భూములకు సంబంధించి అడ్డగోలుగా వ్యవహరించారని జెసి ఆక్రోశం వెల్లగక్కారు. తన వైఖరితో ఎప్పుడూ వార్తల్లో నిలిచే జెసి ప్రభాకర్‌రెడ్డి మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. సోమవారం అనంతపురంలోని కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమానికి స్వయంగా హాజరై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిపై ఫైర్ అయ్యారు. కలెక్టర్ అంటే పేదోళ్లకు న్యాయం చేయాలని స్పందన ఉండేదే న్యాయం చేసేందుకని, కలెక్టర్‌గా మీరు సరిగా స్పందించ లేదంటూ మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్‌ను నిలదీశారు. కలెక్టర్ ఈ సందర్భంగా ఒకే ఒకే అనగా ఏంది ఒకే ఏమీ స్పందించడం లేదు, ఏమీ చర్యలు తీసుకోలేదంటూ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో కలెక్టర్ గన్‌మెన్ చొరవతో జెసి ప్రభాకర్‌రెడ్డిని అడ్డుకునేందుకు యత్నించగా గన్‌మెన్‌నే జెసి ప్రభాకర్‌రెడ్డి తోసివేయడం జరిగింది. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి తాను తెచ్చిన సజ్జలదిన్నె భూములకు సంబంధించి వివరాలను కూడా కలెక్టర్‌కు చూపించేందుకు యత్నించారు. ఒకానొక సమయంలో జెసి ప్రభాకర్‌రెడ్డి తాను తెచ్చుకున్న పేపర్లను టేబుల్‌పైకి విసిరేసి వెళ్లిపోయారు. ఈ విషయంపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని చెబుతూ అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ సందర్భంగా విలేకర్లతో జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ..2022 సంవత్సరం జనవరి 4వ తేదిన సజ్జల దిన్నెప్రభుత్వ భూములకు సంబంధించిపూర్తి వివరాలతో కలెక్టర్‌కు సమర్పించానన్నారు. ప్రభుత్వ భూములు దుర్వినియోగం చేస్తున్నారని, పూర్తి వివరాలతో అధికారులకు నివేదించినా తగిన చర్యలు తీసుకోలేదన్నారు. 1907 నుంచి అది ప్రభుత్వ భూమి అన్నట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. సజ్జల దిన్నె దగ్గర ఈ భూమి 7 ఎకరాలుందని అక్కడ ఎకరా 9 నుంచి 10 కోట్లునడుస్తోందని కోట్లాది రూపాయల భూమికి సంబంధించి దురాక్రమణకు సంబంధించి అధికారులు చర్యలు తీసుకోకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు అంటే ప్రజల్లో మంచి గౌరవం ఉందని , మీరు కూడా సరిగా స్పందించకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు.

**కలెక్టర్ నాగలక్ష్మి స్పందన:** నా పనితీరుపై అభ్యం తరం ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకో వచ్చని అయితే కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమానికి వచ్చి గట్టిగా అరవడం తప్పు అని జిల్లా కలెక్టర్‌నాగలక్ష్మి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తీరును తప్పు బట్టారు. మున్సిపల్ చైర్మన్‌జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన రెండు ఫిర్యాదులు పరిశీలనలో ఉన్నాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. సజ్జల దిన్నె భూములు నిబంధనల మేరకు ఎన్‌ఓసి జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఫిర్యాదు చేసే ఆలోచన లేదని ఆమె విలేకర్లకు వెల్లడించారు.

# ఆదూరుపల్లిలో స్వల్ప భూకంపం

**చేజర్ల,నవంబర్7,ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఆదూరుపల్లిలో సోమవారం ఉదయం స్వల్పంగా భూమి కంపించడంతో గ్రామస్తులు భయాందోళనచెందారు . ఒక్క సెకనుపాటు భూమి కదిలినట్లు అనిపించడం , ఇళ్ళలోని వస్తువులు కిందపడడంతో అర్థంకాక తీవ్ర అవస్థలు పడ్డారు. భూకంపం తగ్గిందని తెలిసిన వెంటనే ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం దావానలంలా వ్యాపించడంతో రాష్ట్రం నలుమూలల నుంచి ఫోన్‌లతో బిజీ అయ్యారు.

# బోయవాల్మీకులను ఎస్టీలో చేర్చడంలో ప్రభుత్వం ఓట్ల రాజకీయ కుట్ర

## అరకు పార్లమెంట్ జనసేన ఇన్‌చార్జి డా.వంపూరి గంగులయ్య

**రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త:** బోయి వాల్మీకులను ఎస్టీలో చేర్చాలనే ఆలోచన ప్రభుత్వం ఓట్ల రాజకీయ కుట్రతో గిరిజనులకు తీవ్ర అన్యాయానికి తలపెడుతుందని అరకు పార్లమెంట్ జనసేన ఇన్‌చార్జి డా.వంపూరి గంగులయ్య ఆరోపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగిలో శనివారం జనసేన మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం పాత్రికేయులు సమావేశంలో డా.గంగులయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 34 గిరిజన ఉపతెగలు కలిపి 30 లక్షలు మంది ఉంటే, అన్ని రంగాలుల్లో అభివృద్ధి చెంది 40 లక్షలు జనాబా గల బోయి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం వలన గిరిజనులకు ఉద్యోగ, ఉపాది, వ్యవసాయ అన్ని రంగాలుల్లో తీవ్ర నష్టం జరుగుతుందని వెల్లడించారు. హడావిడిగా జిల్లాలు విభజన చేసి రంపచోడవరం నియోజకవర్గానికి జిల్లా కేంద్రం 300 కి.మీ. దూరంలో ఉందని అన్నారు. పరిపాలనా సౌలభ్యం అంటే ఇదేనా అని వెల్లడించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఆరోగ్య కార్యకర్తలు రెన్యూవల్ చేయలేదని, అనారోగ్యాలతో గిరిజన విద్యార్థులు మరణిస్తున్నారని ఆరోపించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటే ముఖ్యమంత్రికి అభద్రతా బావంతో ఉన్నారన్నారు. ప్రజలు రాష్ట్రపాలన పట్ల అసంతృప్తి ఉన్నారని, గద్దెనుండి దించడానికి చూస్తున్నారన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 900 జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యారన్నారు. రాబోయే ఎన్నికల్లో రంపచోడవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. జనసేన అధికారంలోకి వస్తే రంపచోడవరం ప్రత్యేకజిల్లా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రహదారుల గోతులను పూడ్చలేని స్థితిలో పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థిగా పవన్ ను ప్రకటించిన పార్టీకి మాత్రమే జనసేన మద్దత్తు ఉంటుందన్నారు.కార్యక్రమంలో డా.వంపూరి గంగులయ్య, ఉమ్మడి తూ.గో.జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కాకి స్వామి, ఏడుమండలాల మండలఅధ్యక్షులు పాపోలు శ్రీనివాస్, కుంజం సిద్ధు, చారపు వెంకట రాయుడు, బొదిరెడ్డి త్రిమూర్తులు, జయరాం, కొచ్చా లోకేష్, పళ్ల అప్పారావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కోటిదీపాలతో శోభిల్లిన ఇంద్రకీలాద్రి

## జ్వాలాతోరణ ప్రజ్వలనలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



అఖండ దీపం ప్రజ్వలన చేస్తున్న డిప్యూటి సిఎం కొట్టు సత్యనారాణ

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 7, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో సోమవారం రుద్రహోమం, కుంకుమ పూజ, శ్రీచక్ర నవావరణార్చన తదితర పూజాధికాలు నిర్వహించారు. అలాగే కార్తీక పౌర్ణమి ప్రదోషకాలంలో ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఘాట్‌రోడ్డు శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి మీదుగా శ్రీ మల్లికార్జున మహా మండపము వద్దకు చేరుకున్నది. అలాగే సాయంత్రం గం.6.30లకు ఆలయ స్థానాచార్యులు, వైదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్వాలాతోరణంలో ముందుగా ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు అఖండ దీపం ప్రజ్వలన తదుపరి జ్వాలాతోరణం గావించారు. కార్యక్రమంలో వీరితో తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో భక్త జనావళి పాల్గొని కోటి దీపాలు వెలిగించి, ఇంద్రకీలాద్రిని దీపకాంతులతో ముంచెత్తారని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు. అలాగే మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 8 నుండి సాయంత్రం 6.30 వరకు ఉపాలయాలతో సహా ఆలయ కవాట బంధనము గ్రహణ మోక్షకాల అనంతరం ఆలయ కవాట ఉద్ఘాటన చేసి దేవతా మూర్తులకు స్నపనాబిషేకములు, అర్చన, మహానివేదన, హారతి అనంతరం ఆలయ కవాట బంధనము నిర్వర్తించబడుతుంది. 8న గ్రహణం సందర్భంగా ఉదయం 8 గంటల లోపు పూర్తిఅయ్యే ఆర్జిత సేవలు అనగా సుప్రభాత సేవ, ఖడ్గమాలార్చన, గణపతి హోమం, నవగ్రహ శాంతి హోమం, రుద్రహోమం మాత్రమే నిర్వహించబడతాయి. ఉదయం 7 గంటల తరువాత నిర్వర్తించే ఆర్జిత సేవలైన లక్ష కుంకుమార్చన, శాంతికళ్యాణం, శ్రీ చక్ర నవావరణార్చన, చండీహోమం, పంచహార తులు, పల్లకీ సేవ మొదలైన సేవలు అన్నియు నిలుపుదల చేయబడతాయని, బుధవారం (9వ తేదీన) ప్రతి నిత్యము లాగానే యధావిధిగా ఆలయ దర్శనాలు ఆర్జిత సేవలు కొనసాగుతాయని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు.

**నిత్యన్నదాన విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన కార్యక్రమమునకు బెంగుళూరుకు చెందిన వి.చిట్టిబాబు కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు రూ.1,00,116/-లు విరాళముగా అందచేశారు. వారికి స్వామిఅమ్మవార్ల దర్శనానం తరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, శేష వస్త్రము, ప్రసాదము అందచేశారు.

# స్కౌట్స్.. గైడ్స్ సేవలు ప్రశంసనీయం

## డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి

## రైల్వేలో ఘనంగా 72వ జాతీయ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




స్కౌట్స్, గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ సభలో మాట్లాడుతున్న డిఆర్‌ఎం రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 7 ప్రభాతవార్త:** సామాజిక స్పృహ, బాధ్యతతో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ స్కౌట్స్, గైడ్స్ బృందాలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని డిఆర్‌ఎం, డివిజనల్ అధ్యక్షులు కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. భారత స్కౌట్‌గైడ్స్ 72వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో అదనపు డిఆర్‌ఎం బి.మురళీ కృష్ణ, రైల్వే జిల్లా కమిషనర్ తులసీ రాం, కార్యదర్శి జయశంకర్ చౌహాన్, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ కిరణ్, ప్రశాంత్‌కుమార్, మంగాచార్యులు, శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి సెల్వకుమార్, సహాయ కార్యదర్శి కిశోర్‌కుమార్ బోరాసీలు మాట్లాడుతూ.. బాలబాలికలలో దేశ భక్తిని, క్రమశిక్షణను పెంపొందించి, వారిని సమాజ సేవకులుగా తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన బాలభాట ఉద్యమమే భారత స్కౌట్స్, గైడ్స్ అని అన్నారు. దక్షిణ ఆఫ్రికాలో జరిగిన బోయేర్ ఉద్యమంలో క్షతగాత్రులకు సేవలందించాలనే సంకల్పంతో 1907లో సర్ రాబర్ట్ బెదన్ పవల్ ఈ ఉద్యమాన్ని ప్రారంభించారని, పిల్లల్లో స్నేహం, స్నేహశీలత, ఉత్సాహం, పట్టుదలను చూసిన పవల్ ఈ ఉద్యమాన్ని యుద్ధాల అనంతరం సైతంకొనసాగించారన్నారు. స్వాతంత్ర్యానంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, మంగళదేవ్ పక్వాన, డాక్టర్ హెచ్‌ఎన్ కుంజ్రా, రాంవాజ్ పెయిల్, జస్టిస్ వివిఎన్ బోస్ తదితరుల కృషి ఫలితంగా అప్పటి వరకు వేర్వేరుగా ఉన్న స్కౌట్స్, గైడ్స్ దళారులను విలీనం చేసి, న్యూ ఢిల్లీ కేంద్రంగా 1950 నవంబర్ 07న భారత స్కౌట్స్, గైడ్స్ సేవ సంస్థ ఆవిర్భవించిందని వివరించారు. నాటి నుంచి ప్రజల సౌకర్యార్థం అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, సామాజిక బాధ్యతతో 2020లోప్రాణాంతక కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో స్కౌట్స్, గైడ్స్ అందించిన అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు అధికారులు, స్కౌట్స్ డిఓసి ఎడ్వర్డ్, గైడ్స్ ఎస్‌టిసి విజయకళ, రోవర్ ్స, రైంజర్స్ అధిక సంఖ్యలో స్కౌట్స్, గైడ్స్ కార్యకర్తలు, రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా స్విమ్మర్స్ నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు

# కృష్ణా స్విమ్మర్స్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**జగ్గయ్యపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల ముక్త్యాల గ్రామంలోని పవిత్ర కృష్ణానది ఒడ్డునగల స్విమ్మర్స్ కమ్యూనిటీ భవనంలో సోమవారం ఉదయం కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్‌నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు సభ్యులతో ప్రమాణం చేయించారు. అధ్యక్షునిగా పిన్నెల్లి పాండురంగారావు, కార్యదర్శిగా తేజావత్ కోటేశ్వరరావు, కోశాధికారిగా చింతలచెరువు హుస్సేన్, కార్యవర్గ సభ్యులుగా మల్లెల రమేష్, లక్ష్మీ నారాయణ, నీలకంఠ కృష్ణమోహన్, పసుపులేటి అంజి, కాప హరి, వేణు, నాగిరెడ్డి, ఏసుపాదం, ఆవుల లింగయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, గోగుశెట్టి వెంకట మహేశ్వరరావు (మహేష్), చెరుకూరి రమేష్, యన్నాకుల రమేష్ తదితరులు పాల్గొని నూతన కమిటి సభ్యులను అభినందించారు. అనంతరం బేకరి రాజు సభ్యులకు అల్పాహార విందు ఏర్పాటుచేశారు.

# చంద్రబాబుపై నందిగామలో రాయి విసిరిన ఘటనపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** నందిగామలో టీడీపీ అధినేత చంద్రబాబు కాన్వాయ్‌పై రాయి విసిరిన ఘటనపై తెలుగుదేశం నాయకుల బృందం ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు ఫిర్యాదు చేసింది.ఈ ఘటనపై నామ మాత్రంగా బెయిలబుల్ కేసు నమోదు చేయటాన్ని తప్పుపడుతూ అనుమానితుల ఫోటోలు కుడా తెలుదేశం అధిష్టానం విడుదల చేసింది.ఈ విషయంలో దాడి బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని.నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని టీడీపీ బృందం గవర్నర్ హరిచందన్‌కు విజ్ఞప్తి చేసింది.ఆయనకు విజ్ఞాపన పత్రాన్ని ఈ మేరకు అందజేసింది.గవర్నర్‌తో బేటీ అనంతరం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించినందునే చంద్రబాబుపై దాడికి యత్నం జరిగిందన్నారు.ఐసీసీ సెక్షన్ 324 చట్టం కింద కేసు పెట్టి పోలీసులు ఈ కేసును ప్రహసనంగా మార్చారన్నారు,విశాఖలో మంత్రి కారుకు దెబ్బ తగిలితే హత్యాయత్నం కేసు పెట్టారన్నరు,ఇక్కడ దాడి జరిగి రక్తం కారినా బెయిల్‌బుల్ సేక్షన్ పెట్టడం దురా మ్రగ్గమన్నారు. మాజీ ఎంఎల్‌ఏ బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అసాంఘిక శక్తులు,రౌడీ షీటర్లురు దగ్గరుండి పోలీసులే ప్రోత్సహించారన్నారు.కాబోయే ముఖ్యమంత్రి మీద దాడి జరిగితే రూ.100 జరిమానా కట్టి బెయిల్ మీద వచ్చే పెట్టీ కేసు పెట్టడం దురా మ్రగ్గమన్నారు.రాజకీయ కక్ష సాధింపు కోసం పోలీసు వ్యవస్ధను అడ్డం పెట్టుకున్న తీరుపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసామని తెలిపారు.

# బంగాళాఖాతంలో 9న అల్పపీడనం, ఆంధ్రాపై స్వల్ప ప్రభావం

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** నైరుతీ బంగాళాఖాతం, శ్రీలంక తీరప్రాంతాల్లో ఈనెల 9న అల్పపీడనం ఏర్పడబోతుందని, ఇది తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు కదులుతూ స్వల్పంగా బలపడే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. ఇది పుదుచ్చేరి, చెన్నైల మధ్య 11, 12 తేదీల్లో తీరం దాటే సూచనలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. దీని ప్రభావం ఆంధ్రాపై స్వల్పంగాను, తమిళనాడు, చెన్నై పట్టణంపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఏపి, యానంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, తూర్పు గాలులు వీస్తున్నాయని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మూడు రోజుల్లో చెదురు మదురు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

# మతోన్మాద బిజెపిని తెలంగాణలో ప్రతిఘటిస్తాం

- కేంద్రానికి ఏజెంట్లుగా మారిన గవర్నర్లు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి మతోన్మాదాన్ని ప్రతి ఘటిస్తామని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. వామపక్ష పార్టీలు బలపరిచిన టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించిన మనుగోడు ప్రజలకు సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇది గొప్ప విజయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉప ఎన్నిక రాలేదని స్పష్టం చేశారు. మునుగోడులో బీజేపీ ఓడినా తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని బండి సంజయ్ అంటున్నారని ఎద్దేవా చేశారు. సోమవారం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి తమ్మినేని ఎంబీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ గడ్డ అని.. ఇక్కడ మతోన్మాద భావజాలాన్ని ప్రజలు అంగీకరించే ప్రసక్తేలేదన్నారు. బీజేపీ కుట్రలు, కుతంత్రాలను అడ్డుకుంటామని తమ్మినేని స్పష్టం చేశారు. ఈడీ, సీబీఐతో బెదిరించి ఎమ్మెల్యేల కొనుగోలుకు చేసిన ప్రయత్నాలను ప్రజలు చిత్తు చేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల ఐక్యతతోనే టీఆర్ఎస్ విజయం సాధ్యమైందన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ గెలవడం వరకే కాకుండా ఇచ్చిన వాగ్ధానాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. వీలైనంత త్వరగా పోడుభూముల సమస్యను పరిష్కరించాలని, ఆక్రమణలో ఉన్న ప్రతిసాగుదారునికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. రైతులు, భూనిర్వాసితులు, ఆర్‌టీసీ కార్మికులు, కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. బీజేపీని ఎదుర్కోవాలంటే రపజా సమస్యలను పరిష్కరించడంతోపాటు కేంద్రం విధానాలను ప్రతిఘటించేందుకు ప్రజా ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఈ నెల 12న రామగుండంలో ఎరువుల పరిశ్రమను ప్రారంభించడానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లుగా మారారని విమర్శించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ ఖాన్ మంత్రులను తొలగించాలనడం సరైంది కాదన్నారు. ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని, త్వరలోనే రాజ్‌భవన్ ముట్టడిస్తామని తెలిపారు. సీపీఐ, టీఆర్ఎస్‌తోపాటు కలిసివచ్చే ఇతర శక్తులతో కలిసి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు.

# దృష్టి మరల్చి ఏటిఎం డబ్బులను దొంగిలించిన వ్యక్తి అరెస్టు

**హైదరాబాద్ (అడ్డగుట్ట), నవంబరు 7, ప్రభాతవార్త:** ఎటిఎం వద్దకు డబ్బులు డ్రా చేసుకునేందుకు వచ్చే మహిళలు, వృద్ధుల దృష్టిమరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని చిలుకలగూడ పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం సికిందరాబాద్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అడిషనల్ డిసిపి యోగేశ్‌గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన బానోత్ రాజు (22) నగరం లోని పలు ఎటిఎంలలో మహిళలు, వృద్ధులను లక్ష్యంగా ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఎటిఎంలో డబ్బులను డ్రా చేయడంలో అవగాహనలేని వృద్ధులకు, మహిళలకు సహకరిస్తున్నట్లు నటిస్తూ వారి వెనుకాలే నిలబడి ఎటిఎం పిన్‌నెంబర్ రహస్యంగా తెలుసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నాడు. చిలుకలగూడకు చెందిన మహ్మద్ షాదిక్ ద్విచక్రవాహనాల మెకానిక్‌తోపాటు మరికొంతమంది బాధితుల ఫిర్యాదు మేరకు చిలుకలగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని సీసీకెమరాల ఆధారంతో నిందితున్ని పట్టుకొని విచారించగా పలు ఎటిఎంలలో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. ఎటిఎంల వద్ద డబ్బులు డ్రా చేసుకునేందుకు వచ్చే వ్యక్తుల దృష్టి మరల్చి డబ్బులను దొంగిలించేందుకు ప్రయత్నిస్తారని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడి నుంచి రూ.1 లక్ష 75 వేల రూపాయలను ఎటిఎం కార్డుల ద్వారా డ్రా చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.31 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎసిపి ఎన్.సుధీర్, చిలుకలూడ ఇన్‌స్పెక్టర్ జి.నరేశ్, డిఐ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వానాకాలం సీజనుకు సంబం ధించి ధాన్యం కొనుగోళ్లు నత్తనడకగా సాగుతున్నాయి. వానాకాలంలో 65 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. తద్వారా 1.50 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. అయితే వానాకాలం మార్కెటింగ్ సీజను ప్రారంభమై దాదాపు 20 రోజులు అయినా ఇప్పటి వరకూ కేవలం 2,257 కొనుగోలు కేంద్రాలను మాత్రమే ప్రారంభించింది. రాష్ట్రం మొత్తం మీద దాదాపు 7 వేల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినా వాటికి అతీగతీ లేకుండా పోయింది. దీంతో రాష్ట్రంలోని 11 జిల్లాల్లో మాత్రమే కేంద్రాలను ఏర్పాటు చేసి ఇంత వరకూ 1.22 లక్షల టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసింది. మిగిలిన జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేయకపోవంతో దళారులు, వ్యాపారులదే ఇష్టారాజ్య మైంది. వివిధ సాకులు చూపి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తుండడంతో గత్యంతరం లేక రైతులు తమ ధన్యాన్ని కల్లాల్లోనే తెగనమ్ముకుంటున్నారు. వరి చేలు కోసి 15 రోజులు అయినా ఇంత వరకూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. మరోపక్క అరకొరకగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా వాటి వద్ద ఇంకా పూర్తి స్థాయిలో గన్నీ బ్యాగ్‌లు, తేమ కొలిచే యంత్రాలు వంటి వాటిని ఏర్పాటు చేయకపోవడంతో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగడం లేదు. దీంతో వడ్లను కల్లాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, రోడ్లపై ఆరబోసుకున్న రైతులు వాటికి కావలి కాస్తున్నారు.

# శ్రీగురుధామ్‌లో కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి,జ్వాలా తోరణం



పౌర్ణమిరాత్రి జ్వాలా తోరణం నుండి వెలుపలకు వస్తున్న భక్తులు

**జగ్గయ్యపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలోని శ్రీగురుధామ్‌లో సోమవారం రాత్రి విశేషమైన కార్యక్రమాలు సంప్రదాయసిద్ధంగా వైభవంగా జరిగాయి. ప్రముఖ తాత్వికులు, శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతుల ఆధ్వర్యంలో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు ఏర్పాటుచేసిన జ్వాలా తోరణ ప్రవేశ కార్యక్రమం పండు వెన్నెల్లో అద్వితీయంగా జరిగింది. కార్తీక దీపోత్సవం, క్షీరామృతపాన కార్యక్రమాలను భక్తులు నిర్వర్తించి సద్గురు మూర్తిని దర్శించుకున్నారు. వెంకటరమణ భక్తులకు కార్తీక పౌర్ణమి సందేశం అందిస్తూ అనుగ్రహభాషణ చేశారు. మరణాంతరం జ్వాలా ద్వారంలో నడిచివెళ్ళాల్సి వస్తుందని, అదే ప్రాయశ్చితం కార్తీక పౌర్ణమినాడు జ్వాలా తోరణ ద్వారం గుండా నడిస్తే నరకలోక యాతనల నుండి విముక్తి లభిస్తుందనే సనాతన ధర్మ శాస్త్ర విశ్వాసంతో ఈకార్యక్రమాన్ని భక్తిప్రపత్తులతో జరుపుకుంటామని వివరించారు. మన ఆనందాన్ని ప్రపంచానికి, ఇతరులకు అందించటమే జ్యోతి ప్రజ్వలనలోని అంతర్యమని పేర్కొన్నారు. మంచి ఆలోచనే శివార్చన, దీపారాధన, జాగరణ అవుతుందన్నారు. ప్రతి మనసులో అంతరాత్మ ప్రబోదించే మంచి ఆలోచనే శివార్చనగా దీపారాధనగా, జాగరణగా అంతరంగంలోని పవిత్రతకు సంకేతంగా నిలవాలన్నారు. మనలోని జ్యోతికి ప్రతీకగా దీపాలు వెలిగిస్తామని, అదే అంతర్‌జ్యోతితో ఇతరులకు సహాయపడటం జ్యోతిని ఆరాధించటమేనన్నారు. కాగా సద్గురు సన్నిధానంలో పల్లకీ సేవ, కైలాసగిరిపై కార్తీక జ్యోతి ప్రజ్వన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వందలాదిమంది భక్తులు జ్వాలాతోరణం, కార్తీక పౌర్ణమి వేడుకల్లో పాల్గొని ఉసిరి చెట్టు కింద దీపారాధన, దైవార్చన నిర్వహించారు.

# నేడు 11గంటలు శ్రీవారి ఆలయం మూత

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం నేటి ఉదయం మరోసారి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయం మూతవేస్తున్నారు. అన్ని రకాల దర్శనాలు టిటిడి రద్దుచేసింది. ఏకంగా 11గంటల పాటు ఆలయ తలుపులు మూసివేస్తారు. చంద్రగ్రహణం మంగళవారం మధ్యాహ్నం 2.39గంటల నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా నేటి ఉదయం 8.40గంటల నుంచి రాత్రి 7.20గంటల వరకు ఆలయ తలుపులు మూసి ఉంచుతారు. బ్రేక్ దర్శనం, శ్రీవాణి, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, అన్ని రకాల ప్రత్యేక దర్శనాలురద్దుచేశారు. కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.

8-11Pg10exLG:Layout 1 11/8/22 12:15 AM Page 1



# నెదర్లాండ్స్‌కు పాక్ రిటర్న్‌గిఫ్ట్!



**అడిలైడ్:** టి20 ప్రపంచకప్ సంచలనాలకు వేదిక అవుతోంది. అనుక్షణం ఉత్కంఠతో సాగుతోంది. సూపర్12 చివరిరోజుకూడా అదేజరిగింది. సెమీఫైనల్‌రేసుకు పక్కా అనుకున్న దక్షిణాఫ్రికా ఊహించని రీతిలో ఇంటిముఖం పట్టింది. ఇంటికెళ్లేందుకు బ్యాగ్‌లుసిద్ధంచేసుకున్న పాకిస్థాన్ జట్టు అనూహ్యంగా సెమీస్‌కు దూసుకువెళ్లింది. నెదర్లాండ్స్ జట్టు. ఈ చిన్నజట్టు ఉత్తమ ఆటతీరుతో సఫారీలకు షాకిచ్చింది. ఆజట్టు సెమీస్ ఆశలను సఫాచేసింది. తన తొలిమ్యాచ్‌లోభారత్‌చేతిలో అనూహ్యంగా ఓటమి పాలయిన పాకిస్థాన్ ఆ తర్వాత జింబాబ్వేపైనా అదేరీతిలో ఓటమిపాలయి సెమీస్ అవకాశాలను సంక్లిష్టంచేసుకుంది. తర్వాత గ్రూప్‌లో మిగతా మ్యాచ్‌ల ఫలితాలకోసం ఎదురుచూసింది. దక్షిణాఫ్రికాను భారత్ ఓడించాలని పాకిస్థాన్ ఫ్యాన్స్ కూడా ప్రార్థనలుచేసారు. అనంతరం భారత్‌ను బంగ్లాదేశ్ ఓడించాలని ఇదేవిధంగా కోరుకున్నారు. అయినా ఇవేమీ జరగలేదు. ఇక పాక్ ఆశలన్నీ వదిలేసుకున్న దశలో నెదర్లాండ్స్ సంచలనం నమోదుచేసింది. ఓటమి తర్వాత సఫారీలు మైదానంలో కంటతడిపెట్టుకున్నారు. దక్షిణాఫ్రికా ఓటమి పాలవడంతో అప్పటికే మెరుగైన రన్‌రేట్‌తో ఉన్న పాకిస్థాన్ అనూహ్యంగా సెమీస్‌రేసులోకి వచ్చింది. దీనికితోడు బంగ్లాదేశ్‌పై కాస్త కష్టపడటంతో మరోవిజయం నమోదుచేసి సెమీస్‌లోకి ఒకింత గర్వంగా అడుగుపెట్టింది. అయితే ఈ క్రెడిట్‌మొత్తం నెదర్లాండ్స్‌దే. డచ్ ఆటగాళ్లు ఇచ్చిన గిఫ్ట్‌కు పాక్‌ఫ్యాన్స్ థాంక్స్ చెపుతున్నారు. ఈక్రమంలో జట్టుకు పాక్ రిటర్న్ గిఫ్ట్‌కూడా ఇచ్చింది. పాక్ బంగ్లాదేశ్‌ను ఓడించడంతో నెదర్లాండ్స్‌కు తదుపరి టి20 ప్రపంచకప్‌లో పెద్దజట్లతోపాటు నేరుగా ఎంట్రీలభించింది. ఒకవేళ ఆమ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలిచి ఉంటే ఆరుపాయింట్లతో గ్రూపులో రెండోస్థానంలో నిలిచేది. అప్పుడు నెదర్లాండ్స్ నెక్ట్‌వరల్డ్‌కప్‌కోసం క్వాలిఫై మ్యాచ్‌లు ఆడాల్సి వచ్చేది. బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ విజయం సాధించి సెమీస్ బెర్త్‌ను ఖాయంచేసుకోవడంతోపాటు నెదర్లాండ్స్‌కు రిటర్న్ గిఫ్ట్‌కూడా ఇచ్చింది. సెమీస్‌లో ఇంగ్లండ్‌తో భారత్ ఈనెల పదవ తేదీ తలపడుతుంది. పాక్‌న్యూజిలాండ్‌నుతొమ్మిదవ తేదీ ఓడిస్తే చిరకాలప్రత్యర్థులమధ్య మరో ఆసక్తికరపోరుకు వేదిక సిద్ధం అవుతుంది. 2007 తరాహా మెగాఫైనల్‌పోరుజరగాలని అందులోభారత్ విజయం సాధించాలని టీమిండియా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# హమ్మయ్య ఆ అంపైర్ సెమీస్‌కు లేడు..

## రిచర్డ్ కెటిల్‌బరోపై క్రికెట్‌ఫాన్స్ మండిపాటు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్‌లకు సంబంధించిన మ్యాచ్‌ప్రతినిధులు అంపైర్లు, రిఫరీ జాబితాను ఐసిసి సోమవారం విడుదలచేసింది. సిడ్నీ వేదికగా న్యూజిలాండ్ పాకిస్థాన్‌జట్లమధ్య తొమ్మిదిన తొలిసెమీస్‌కు ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా మరయిస్ ఎరాస్మస్, రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్‌లు ఉంటారు. రిచర్డ్ కెటిల్‌బొరో, మైఖేల్ గాఫ్‌లు థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా వెల్లడి అయ్యారు. ఈ మ్యాచ్‌కు రిఫరీగా క్రిస్‌బ్రాడ్ వ్యవహరించనున్నాడు. ఇక పదోతేదీ అడిలైడ్ వేదిగా భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య జరిగే రెండో సెమీస్‌కు కుమారధర్మసేన, పాల్ రిఫిల్ ఫీల్డ్ అంపైర్లుగాను, క్రిస్ గఫానీ, రాడ్‌టక్కర్ థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా డేవిడ్‌బూన్ మ్యాచ్ రిఫరీగా ఉంటారు. ఐసిసి టోర్నీల్లో టీమిండియాకు అచ్చిరాని అంపైర్‌గా ముద్రపడిన రిచర్డ్ కెటిల్‌బరో ఇంగ్లండ్‌తోమ్యాచ్‌కు ఐసిసి జాబితాలో లేకపోవడంతో భారత్‌ఫాన్స్ సంతోషంగా ఉన్నారు. కెటిల్‌బరో అంపైర్‌గా లేనందున టీమిండియా సెమీస్ గండం దాటినట్లేనని ఇంగ్లండ్‌పై గెలుపు మనదేనని ఫైనల్‌కు ఎవరువచ్చినా టీమిండియా విజయం ఆపలేరని ధీమాతో ఉన్నారు.

తొమ్మిదేళ్లుగా టీమిండియా ఐసిసి టైటిల్ గెలవకపోవడానికి పరోక్ష కారణం అయిన కెటిల్‌బోరో లేడుకాబట్టి రోహిత్‌సేన విజయంలాంఛనమేనన్న వాదన వినిపిస్తోంది. అయితే 2013నుంచి ఐసిసి టోర్నీల్లో కెటిల్‌బరో అంపైర్‌గా వ్యవహరించిన ప్రతి నాకౌట్ మ్యాచ్‌లోను టీమిండియా ఓటమి పాలయింది. దీనితో కెటిల్‌బోరోపై భారతీయుల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.



# సూర్య క్రీజులో ఉంటే బౌలర్లకు వణుకే

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లోసెమీస్‌పోరులో రెండోమ్యాచ్‌గా జరిగే ఇంగ్లండ్ వర్సెస్ భారత్ మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌పైనే అందరి ఫోకస్ పడింది. భారత్‌జట్టులో ఎస్కేవైను ఓడించడమే లక్ష్యంగా ఇంగ్లండ్‌జట్టుకెప్టెన్ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో సెమీస్ మ్యాచ్‌లో ఇపుడు ఇతర బౌలర్లకు సూర్యకుమార్ అంటే వణుకుపుడుతున్నట్లు స్పష్టం అవుతోంది,. భారత్ అంటేనే అక్కసుతో రగిలిపోయే పాకిస్థాన్‌నుంచి కూడా సూర్యకుమార్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ అయితే ఎస్కేవైను పొగడ్తలతో ముంచెత్తాడు. విరాట్ కోహ్లీ ఆటతోకాకుండా మాస్‌ఆటతో ఎస్కేవై రెచ్చిపోతున్నాడని ఫీల్డ్‌కు తగ్గట్లు తన బ్యాటింగ్‌లోమార్పులుచేసుకుని పరుగులు సాధిస్తున్నట్లు తెలిపాడు. ఎస్కే యాదవ్ స్ట్రైకింగ్‌లో ఉంటే ఎలాంటి ఫీల్డింగ్ పెట్టాలో తెలియక ప్రత్యర్థి కెప్టెన్లు తలలు బాదుకుంటున్నారు. ఇక బౌలర్లు అయితే ఎటువంటి బంతులు వేయాలో అర్థంకాక బౌలింగ్‌ను మర్చిపోతున్నారు. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్‌లోని అసలైన మిస్టర్ 360 ఆటగాడని ప్రపంచం చూసింది. ఔట్‌సైడ్ స్టంప్‌వేసిన బంతులను ఫైన్‌లెగ్ స్క్వేర్‌లెగ్ దిశలతోపాటుకవర్స్ మీదుగా భారీ షాట్లు ఆడిపరుగులు సాధించిన ఆతడి బ్యాటింగ్‌కు సలాం కొడుతున్నారు. అందువల్లే సెమీస్‌లో సూర్యను ఔట్‌చేయడమే మా టార్గెట్ అంటూ ఇంగ్లండ్ కెప్టెన్ జోస్‌బట్లర్‌పేర్కొన్నాడంటే సూర్య బ్యాటింగ్ తీరు ఏస్థాయిలో ఉందో అవగతం అవుతుంది.




# టి20 వరల్డ్‌కప్‌లో ఐసిసి బెస్ట్ మ్యాచ్‌లు ఇవే

**మెల్‌బోర్న్:** ప్రపంచకప్‌లో పోటీ జట్లమధ్యజరిగినా కూడా కేవలం సూపర్12దశలోనే మంచి ఉత్కంఠగా సాగాయి. ఈ ఏడాది మొదటిరౌండ్‌లోనే షాకింగ్‌ఫలితాలు వచ్చాయి. ఈదశలోనే వెస్టిండీస్ మెగా టోర్నీనుంచి నిష్క్రమించింది. రెండుసార్లు కప్పుగెలిచిన జట్టు కనీసం సూపర్12 దశకు కూడా చేరుకోలేకపోయింది. ఈదశలో సూపర్ 12దశలో బెస్ట్ మ్యాచ్‌ల జాబితాను విడుదలచేసింది. మొత్తం 8 మ్యాచ్‌ల వివరాలున్నాయి. ఐసిసి ప్రకటించిన జాబితాలో నెదర్లాండ్స్, సౌతాఫ్రికా మ్యాచ్ తొలి స్థానంలోఉంది. టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా చరిత్రనుదృష్టిలో ఉంచుకుంటే ఈసారి జట్టుసెమీస్‌కు చేరకపోవడం అందరికీ పెద్దషాక్‌ఇచ్చింది. గ్రూప్దశలో చివరిమ్యాచ్‌లో సఫారీలు పసికూన నెదర్లాండ్స్ చేతిలో ఓటమిపాల్యయ్యారు. ఇక బెస్ట్‌మ్యాచ్‌ల జాబితాలో ఐసిసి తొలిర్యాంక్ ఇచ్చింది. తర్వాత భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌మధ్య జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌కు రెండోస్థానం వచ్చింది. విరాట్‌కోహ్లీ కెరీర్‌లోనే మంచి ఇన్నింగ్స్‌తో ఈమ్యాచ్‌ను గెలిపించాడు. ఐసిసి ప్రకటించిన ఎనిమిది ఉత్తమమ్యాచ్‌ల్లో తొలిరెండు స్థానాలు నెదర్లాండ్స్ సౌతాఫ్రికా,భారత్‌పాకిస్థాన్‌లు ఆక్రమించాయి.మూడోస్థానంలో ఇంగ్లం డ్‌పై ఐర్లాండ్ విజయం, పాకిస్తాన్‌తో జింబాబ్వే, బంగ్లాదేశ్ జింబాబ్వే, ఆరోస్థానంలో ఆస్ట్రేలియా ఆఫ్ఘనిస్తాన్, ఏడోస్థానంలో భారత్ దక్షిణాఫ్రికా, ఎనిమిదోస్థానంలో ఆస్ట్రేలియా న్యూజిలాండ్ మ్యాచ్‌లు నిలిచాయి.

# సెమీస్ మ్యాచ్‌కు ఇంగ్లండ్ జట్టుకు షాక్

## స్టార్ బ్యాటర్ డేవిడ్ మలాన్ ఔట్

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌చివరిఘట్టానికి చేరుకుంది. 12 జట్లతో ఆరంభమైన సూపర్12 ముగిసింది. గ్రూప్‌వన్, గ్రూప్2లలో టాప్2లో నిలి చిన మొత్తం నాలుగుజట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. గ్రూప్వన్‌నుంచి న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లు సెమీస్‌కు చేరుకోగా గ్రూప్2నుంచి భారత్ పాకిస్థాన్ జట్లు సెమీస్‌చేరాయి. నవంబరు తొమ్మిదిన తొలిసెమీస్‌లో పాకిస్థాన్‌తో న్యూజిలాండ్ పదోతేదీ జరిగే సెమీస్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లండ్ పోటాపోటీ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈమ్యాచ్‌కు ముందు ఇంగ్లండ్‌జట్టుకు భారీ షాక్‌తగిలింది. జట్టు స్టార్ బ్యాటర్ గాయంతో భారత్‌తోజరిగే మ్యాచ్‌లో ఆడే అవకాశం లేదు. సెమీస్‌కు చేరాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో శ్రీలంకతో ఇంగ్లండ్ తలపడిన సంగతి తెలిసిందే. స్టార్‌బ్యాటర్ ఈమ్యాచ్‌లోనే డేవిడ్ మలన్ గాయపడ్డాడు. గజ్జల్లో ఆతడికి గాయం కావడంతో మ్యాచ్‌మధ్యలోనే మైదానం వీడిపోయాడు. ఇంగ్లండ్ ఛేదనలో ఓపెనర్లు బోణీ చేసారు. ఓపెనర్లు పెవిలియన్‌కు చేరాక ఇంగ్లండ్ ఇన్నింగ్స్ కుప్పకూలింది. కీలకసమయంలో మలాన్ రాకపోవడంతో వోక్స్‌లోకలిసి స్టోక్స్ ఇంగ్లండ్‌ను గెలిపించాడు.

# వచ్చే టి20 ప్రపంచకప్‌కు 12 జట్లు ఖరారు!




న్యూఢిల్లీ: వచ్చే ఏడాదిజరిగే టి20 ప్రపంచకప్‌లో ఆడే 12 జట్లు ఇప్పటికే ఖరారయ్యాయి. ఈ ఏడాదిగ్రూప్‌దశలో పోరాడిన నెదర్లాండ్స్, శ్రీలంకజట్లు కూడా ఈ జాబితాలోఉన్నాయి. ఈ ప్రపంచకప్‌లో టాప్ ఎనిమిదిస్థానాల్లో నిలిచిన జట్లు వచ్చే ఏడాదిప్రపంచకప్ ఆడేందుకు నేరుగా అర్హత సాధించాయి. వీటిలో నెదర్లాండ్స్‌కూడా ఈసారిచేరింది. ప్రస్తుత టి20 కప్ దాదాపు చివరిదశకు చేరింది. మరో వారంరోజుల్లో ఈ మెగా టోర్నీ ముగుస్తుంది. ఈ క్రమంలోనే అభిమానులు వచ్చే ప్రపంచకప్‌గురించి చర్చలు ప్రారంభిస్తారు. యుఎస్ఎ, వెస్టిండీస్ వేదికలుగా 2024లో ఈ మెగా టోర్నీ జరుగుతుంది. అయితే ఈటోర్నీలో ఆడేందుకు ఇప్పటికే 12 జట్లు అర్హత సాధించాయి. సఫారీలపై విజయంతో వచ్చే ఏడాదిజరిగే ప్రనపంచకప్‌లో ఆడేందుకు నెదర్లాండ్స్ నేరుగా అర్హత సాధించింది.మొత్తం 20 జట్లు ఆడే ఈ టోర్నీలో 12 జట్లు ఖరారుకావడం గమనార్హం. ఈఏడాది ప్రపంచకప్‌లో టాప్ ఎనిమిదిగా నిలిచిన జట్లు ఈజాబితాలోకి వచ్చాయి. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లు కూడా ర్యాంకింగ్స్‌తో అర్హత సాధించాయి. టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న కారణంగా అమెరికా, వెస్టిండీస్‌కూడా ఈజాబితాలో ఉన్నాయి. ప్రపంచకప్ అర్హతసాధించిన జట్లలో భారత్, ఇంగ్లండ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నెదర్లాండ్స్, శ్రీలంక, యుఎస్ఎ, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో అమ్మకాలతో 600 పాయింట్లకుపైగా సెన్సెక్స్ నష్టపోయింది. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో తిరిగి సూచీలు పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో పాటు దేశీయంగా విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు మార్కెట్లను ముందుకు నడిపించాయి. ఉదయం సెన్సెక్స్ 61,188.13 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 234.79 పాయింట్లు పెరిగి 61,185.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.65 పాయింట్లు పెరిగి 18,202.80 పాయింట్ల వద్ద స్థిరపడింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతీ సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి, నెస్లే ఇండియా వంటి షేర్లు పుంజుకున్నాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టపోయాయి. బ్రిటానియా ఇండస్ట్రీస్ షేరు ఇంట్రాడేలో 10శాతానికిపైగా పెరిగింది. చివరికి 8.43శాతం లాభంతో రూ.4,125 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.92 వద్ద స్థిరపడింది.



# మళ్లీ పెరగనున్న సిమెంట్ ధరలు !

**న్యూఢిల్లీ, నవంబరు 7:** వ్యాపారాలను కాపాడుకోవడం కోసం కంపెనీలు ధరలను పెంచనున్నట్లు తెలుస్తోంది. గ్లోబల్ ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్ నివేదిక ప్రకారం నవంబర్‌లో సిమెంట్ ధరను బస్తాకు రూ.10 నుంచి రూ.30 వరకు పెంచాలని యోచిస్తున్నాయని వెల్లడైంది. గత నెలలో ఇప్పటికే బస్తాకు మూడు నుంచి నాలుగు రూపాయలు పెరగ్గా, మళ్లీ 10-30 రూపాయల వరకు పెంచేందుకు సిమెంట్ కంపెనీలు సిద్ధమవుతున్నాయి. సిమెంట్ ఉత్పత్తి, ముడిసరకు ధరల ఆధారంగా ప్రతి నెలా సిమెంట్ బస్తా ధర 2 నుంచి 3శాతం పెరుగుతోంది. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో ఒక శాతం, ఉత్తర, మధ్య ప్రాంతాల్లో ఒకటి నుంచి రెండు శాతం మధ్య సిమెంట్ ధరలు పెరుగుతాయని గ్లోబల్ ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్ పేర్కొంది. అందుకే నవంబర్‌లో సిమెంట్ కంపెనీలు దేశవ్యాప్తంగా సిమెంట్ ధరలను రూ.10-30 మధ్య పెంచాలని చూస్తున్నాయని వెల్లడించింది. వర్షాకాలం, పండుగల జాప్యం కారణంగా అక్టోబర్‌లో నిర్మాణ రంగం చాలా నష్టపోయిందని, అదే సమయంలో అక్టోబర్‌లో కార్మికుల కొరత ఏర్పడిందని తెలుస్తోంది. అయితే పండుగలు ముగియడంతో కంపెనీలు ధరలు పెంచే పనిలో పడ్డారు. అక్టోబర్‌లో పండుగల సీజన్ కారణంగా సిమెంట్ ధరల ద్రవ్యోల్బణం చాలా తక్కువగా ఉంది. రానున్న రోజుల్లో నిర్మాణ రంగం మరింతగా పెరగనున్నందున సిమెంట్ ధర కూడా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. సిమెంట్ ధరల పెంపుతో నిర్మాణ రంగానికి కచ్చితంగా పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని తెలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో సిమెంట్ ముడిసరుకు ధర దాదాపు 30శాతం తగ్గింది. దీంతో సిమెంట్ ఉత్పత్తి వ్యయం తగ్గుతుందని రియల్ ఎస్టేట్ రంగం చెబుతోంది. కానీ సిమెంట్ కంపెనీలు మాత్రం ధరను పెంచే యోచనలో ఉండడం పెద్ద షాక్‌కు కారణమైంది.



# ట్విట్టర్ ఉద్యోగులకు గడువు ఇవ్వాల్సిందే



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ట్విట్టర్‌లో భారీస్థాయిలో ఉద్యోగుల కోతపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఎలాన్ మస్క్ తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఖండించారు. దీనివల్ల ప్రభావితమయ్యే ఉద్యోగులకు కొంత సమయం ఇచ్చి ఉండాల్సిందని తెలిపారు. "భారత్‌లో ట్విట్టర్ తమ ఉద్యోగుల్ని తొలగించిన తీరుని మేం ఖండిస్తున్నాం. మరో ఉద్యోగంలోకి మారేందుకు వారికి తగినంత సమయం ఇచ్చి ఉండాల్సింది" అని వైష్ణవ్ తెలిపారు. ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న ఎలాన్ మస్క్ ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగుల్ని తొలగించిన విషయం విదితమే. ఖర్చుల్ని తగ్గించుకోవడం, కంపెనీ నష్టాల్ని అదుపు చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. తొలగింపులో భాగంగా భారత్‌లోని సంస్థ ఉద్యోగులను కూడా తొలగించారు. భారత్‌లో 230 మంది ట్విట్టర్‌లో పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 180 మందిని ఇంటికి పంపినట్లు సమాచారం.

# వాహన విక్రయాలు రయ్..రయ్

**న్యూఢిల్లీ, నవంబరు 7:** పండగ సీజన్ అయిన అక్టోబర్‌లో వాహన విక్రయాలు గణనీయంగా పెరిగాయి. గత యేడాదితో పోలిస్తే రిటైల్ అమ్మకాల్లో 48శాతం వృద్ధి నమోదైనట్లు వాహన డీలర్ల సమాఖ్య ఫాడా తెలిపింది. 2021 అక్టోబర్‌లో 14,18,726 వాహనాల రిజిస్ట్రేషన్‌లుగా కాగా, గత నెలలో అవి 20,94,378 యూనిట్లకు చేరాయి. కొవిడ్ విక్రయాలతో పోలిస్తే అమ్మకాలు 8శాతం పెరిగాయి. ప్రయాణ, వాణిజ్య, ద్విచక్ర ట్రాక్టర్లు, త్రిచక్ర వాహనాలు ఇలా అన్ని విభాగాల్లో వృద్ధి నమోదు కావడం గమనార్హం. ప్రయాణికుల వాహనాల రిటైల్ విక్రయాలు 41శాతం పెరిగి 3,25,645 యూనిట్లకు చేరాయి. ద్విచక్ర వాహనాల్లో 51 శాతం వృద్ధితో 15,71,165 యూనిట్లు, వాణిజ్య వాహనాల విక్రయాలు 25శాతం పెరిగి 74,443 యూనిట్లుగా నమోదయ్యాయి. త్రిచక్ర వాహన విక్రయాల్లో 66శాతం, ట్రాక్టర్ అమ్మకాలు 17శాతం పెరిగాయి.



# ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్

**న్యూఢిల్లీ, నవంబరు 7:** ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకు ఆఫ్ బరోడా (బిఒబి) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆకర్షణీయ ఫలితాలు సాధించింది. జులై-సెప్టెంబరులో నికర లాభం 59శాతం పెరిగి రూ.3,313 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం కూడా రూ.20,271 కోట్ల నుంచి రూ.23,080 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం మరింత అధికంగా 34శాతం పెరిగి రూ.10,714 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్లు 0.48 శాతంమెరుగై 3.33 శాతానికి చేరింది. స్థూల మొండి బకాయిలు 8.11శాతం నుంచి 5.31 శాతానికి, నికర ఎన్‌పిఎలు 2.83శాతం నుంచి 1.16 శాతానికి దిగివచ్చాయి. మొండి రుణాలకు ప్రొవిజన్లు రూ.2,754 కోట్ల నుంచి భారీగా తగ్గి రూ.1,628 కోట్లకు పరిమితమయ్యాయి. కనీస మూలధన నిష్పత్తి 15.25 శాతంగా నమోదైంది. అదేవిధంగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు (ఐఒబి) ఫలితాలు కూడా అనుకున్న రీతిలో ఉన్నాయి. జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 33శాతంత పెరిగి రూ.501 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.376 కోట్లు మాత్రమే సాధించింది. మొత్తం ఆదాయం రూ.5,028 కోట్ల నుంచి రూ.5,852కోట్లకు చేరింది. స్థూల మొండి బకాయిలు 10.66శాతం నుంచి 8.53 శాతానికి, నికర ఎన్‌పిఎలు 2.77 శాతం నుంచి 2.56 శాతానికి దిగివచ్చాయి. వడ్డీ ఆదాయం రూ.4,255 కోట్ల నుంచి రూ.4,718 కోట్లకు పెరిగింది.




# వాణిజ్యం

## అనిల్ కోసం ముఖేష్ తహతహ

**ముంబై, నవంబరు 7:** అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ దివాలా తీసిన విషయం విదితమే. అయితే ఈ కంపెనీ ఆస్తులను సొంతం చేసుకునే ప్రయత్నంలో ఉంది. అయితే ఆ సెటిల్‌మెంట్ ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత ముగుస్తోంది. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ముంబైలోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో తాజాగా దరఖాస్తును దాఖలు చేసింది. ఈ దరఖాస్తులో రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ కంపెనీని, దాని ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎస్క్రో ఖాతాలో 3,720 కోట్ల రూపాయలను డిపాజిట్ చేసేందుకు సిద్ధమని వెల్లడించింది. దీని ద్వారా దివాలా తీసిన రిలయన్స్ కమ్యూనికేషన్ టెలికం టవర్ అండ్ ఫైబర్ ఆస్తులను జియో చేజిక్కించుకోనుంది.



అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ టెలికం మార్కెట్లో తీవ్ర పోటీ కారణంగా కస్టమర్లను కోల్పోయింది. దీంతో బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాలను డీఫాల్ట్ అయి కంపెనీ దివాళా తీసింది. అయితే కంపెనీకి రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ కింద ఉన్న ఆస్తులను కొనుగోలు చేసేందుకు రిలయన్స్ జియో ఎంపికైంది. అయితే ఆస్తులను సొంతం చేసుకోవడంలో జాప్యం జరుగుతోంది. అయితే రిజల్యూషన్ నిధుల పంపిణీపై రుణదాతల మధ్య వివాదాలు కొనసాగుతున్నందున వాటి విలువ తగ్గుతోందని అక్టోబరు 20న ఎన్‌సిఎల్‌టికి సమర్పించిన నివేదికలో జియో తెలిపింది. ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీల మధ్య కొన్నేళ్లుగా అనేక సమస్యలు ఉన్నప్పటికీ రిలయన్స్ కమ్యూనికేషన్స్ దివాళా తీయడంతో అనిల్ అంబానీ సామ్రాజ్యం కుప్పకూలింది. దీంతో ఆర్ కామ్ ఆస్తులను కొనుగోలు చేసేందుకు ఎవరూముందుకు రాకపోవడంతో ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో ఆసక్తి చూపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.